# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ గురువారం 18-04-2024 సంపుటి: 17 సంచిక: 38 పేజీలు: 12 వెల: రూ.5 RNI No : TELTEL/2008/24799

శ్రీ శోభకృతు నామ సంవత్సరం, ఉత్తరాయనం, వసంత ఋతువు, మాఘ బహుళ షష్ఠి శుక్రవారము మొదలు ఫాల్గుణ బహుళ షష్ఠి ఆదివారము వరకు ఇంథలి తిధులు, నక్షత్రముల అంత్యములు, వర్జ్యం ఆద్యంతములను గంటలు, నిమిషములలో తెలుపును (శాలివాహన శకం 1945 , విక్రమ శకం 2080).

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## జాబిల్లిపై కాలుపెట్టే వరకు ప్రయత్నాలు

**తదుపరి పరిశోధనలు కొనసాగిస్తూనే ఉంటాం**

**ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ వెల్లడి**



అహ్మదాబాద్,ఏప్రిల్17: అందని ద్రాక్షగా ఉన్న చందమామ దక్షిణ ధ్రువంపైకి విజయవంతంగా ల్యాండర్‌ను దింపి అంతరిక్ష రంగంలో సరికొత్త చరిత్రను

మిగతా 2లో..

## కాంగ్రెస్ స్టార్ క్యాంపెయినర్‌గా రేవంత్

**కేరళలో రెండ్రోజులపాటు ప్రచారం**



హైదరాబాద్,ఏప్రిల్17: కాంగ్రెస్ పార్టీ నేషనల్ స్టార్ క్యాంపెయినర్‌గా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యవహరించనున్నారు. ఎన్నికల ప్రచారానికి రావాలని 7 రాష్ట్రాల పీసీసీల నుంచి రేవంత్‌కు ఆహ్వానం వచ్చింది. ఇందులో ఏపీ, కర్ణాటక,మహారాష్ట్ర,కేరళతో పాటు తమిళనాడు,బీహార్ ,గుజరాత్ రాష్ట్రాలు ఉన్నాయి. ఇప్పటికే

మిగతా 2లో..



# కమనీయం కడు రమనీయం సీతారాముల కళ్యాణం

**కనులారా వీక్షించి తరించిపోయిన భక్తజనం**

**12 గంటలకు సీతమ్మ మెడలో మూడు ముళ్ళు**

**సీతమ్మకు సారె అందించిన సిఎస్ శాంతి కుమారి**

**నేడు వైభవంగా శ్రీరాముడి పట్టాభిషేకం**



భద్రాచలం, ఏప్రిల్ 17, ప్రజాజ్యోతి

భద్రాచల శ్రీ సీతారామ చంద్ర మూర్తుల కళ్యాణాన్ని నయనానందకరంగ వీక్షించి తరించిపోయారు భక్తజనం. వేద పండితుల మంత్రోచ్చారాల నడుమ ఆధ్యాంతం మంగళ వాయిద్యాలతో మిథిలా ప్రాంగణం పులకించిపోయింది. శ్రీ సీతారాముల కల్యాణం వీక్షణం అశ్వమేధ యాగంతో సమానం అని వేదాలు చెబుతున్నాయి. అందుకే మండుటెండలను సైతం లెక్క చేయకుండా దేశ, విదేశాల నుంచి భక్తులు ఈ వేడుకను కనులారా తిలకించేందుకు

మిగతా 12లో..

## అయోధ్యలో అద్భుత ఘట్టం ఆవిష్కరణ

**బాలరాముడి నుదిటిపై సూర్యతిలకం**

**బాలరాముడికి దివ్య అభిషేకం నిర్వహణ**

**దేశవిదేశాల నుంచి పోటెత్తిన భక్తులు**



అయోధ్య,ఏప్రిల్17 : ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య ఆలయంలో ఈసారి శ్రీరామనవమి వేడుకలు అంబరాన్నంటాయి. శ్రీరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ జరిగిన తర్వాత తొలి నవమి ఇదే కావడంతో అంగరంగ వైభవంగా ఉత్సవాలు నిర్వహించారు. స్వామి దర్శనం కోసం దేశవిదేశాల నుంచి భక్తులు పోటెత్తారు. ఈ సందర్భంగా ఆలయంలో అద్భుత దృశ్యం ఆవిష్కృతమైంది. బాలరాముడి నుదిటిపై కన్పించిన 'సూర్య తిలకం తో భక్తజనం పరవశించిపోయింది. అధునాతన సాంకేతికత సాయంతో సూర్యకిరణాలు గర్భగుడి లోని రాముడి విగ్రహం నుదుటిపై తిలకం వలే 58 మిల్లీమీటర్ల పరిమాణంలో కొన్ని నిమిషాల పాటు

మిగతా 12లో..

# తెలంగాణలో మే 13న ఎన్నికలు

## నేడు నాలుగోదశ ఎన్నికలకు నోటిఫికేషన్

## నేటి నుంచే నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం

**ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనూ నోటిఫికేషన్**

**18నుంచి 25వరకు నామినేషన్ల స్వీకరణ**

**26న నామినేషన్ల పరిశీలన.. 29న ఉపసంహరణ**

**మే 13న నాలుగోదశలో పోలింగ్ నిర్వహణ**




న్యూఢిల్లీ/ హైదరాబాద్,ఏప్రిల్17: దేశ వ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికలకు సమయం ఆసన్నమైంది. మొత్తం 7 దశలలో దేశంలోని అన్ని లోక్‌సభ స్థానాలకు కేంద్ర ఎన్నికల సంఘం పోలింగ్ నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తోంది. మార్చి 16న సీఈసీ రాజీవ్ కుమార్ సార్వత్రిక ఎన్నికలు 2024 షెడ్యూల్ విడుదల చేయగా.. దేశ వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. ప్రజాస్వామ్యబద్ధంగా, శాంతియుతంగా ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని విధాలుగా ఈసీ ఏర్పాట్లు చేస్తోంది. ఏప్రిల్ 19న తొలి దశ పోలింగ్ జరగనుంది. లోక్‌సభ ఎన్నికలకుగానూ ఇదివరకే మూడు దశల ఎన్నికల నోటిఫికేషన్లు ఇసి విడుదల చేసింది. 18న నాలుగో దశ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలకు ఇసి ఏర్పాట్లు చేస్తోంది. నాల్గవ దశలో 10 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో 96 లోక్ సభ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఆంధ్రప్రదేశ్ (25 స్థానాలు), తెలంగాణ (17), బిహార్ (5), ఝార్ఖండ్ (4), మధ్యప్రదేశ్ (8), మహారాష్ట్ర (11), ఒడిశా (4), ఉత్తర్ ప్రదేశ్ (13), పశ్చిమ బెంగాల్ (8), జమ్మూకాశ్మీర్ (1). గురువారం ఆంధప్రదేశ్, తెలంగాణలో ఎన్నికలకు ఎన్నికల నోటిఫికేషన్ జారీ కానుంది. అదే రోజు నుంచి అంటే 18 నుంచే

మిగతా 12లో..

## ఈశాన్య రాష్ట్రాలను నిర్లక్ష్యం చేసిన కాంగ్రెస్

**వారు అధికారంలో ఉంటే ఫోన్‌బిల్లులు 5వేలు ఉండేది**

**అగర్తల ప్రచారంలో ప్రధాని మోడీ**



అగర్తల,ఏప్రిల్17: లోక్‌సభ తొలి దశ ఎన్నికల ప్రచార గడువు ముగుస్తున్న వేళ కాంగ్రెస్‌పై ప్రధాని మోదీ ఫైర్ అయ్యారు. త్రిపురలో బుధవారం జరిగిన ఎన్నికల ప్రచార సభలో ప్రధాని మాట్లాదారు'ఈశాన్య రాష్ట్రాల్లో కాంగ్రెస్ లూట్ ఈస్ట్ పాలసీ అమలు చేసింది. మేం వచ్చి దానిని యాక్ట్ ఈస్ట్ పాలసీగా మార్చాం. కాంగ్రెస్ అధికారంలో ఉంటే త్రిపురలో సెల్‌ఫోన్ బిల్లు నెలకు ఒక్కొక్కరికి రూ.5వేల దాకా వచ్చేది. గతంలో ఇక్కడ మొబైల్ టవర్లు పనిచేసేవి కావు. ప్రస్తుతం మేమిక్కడ 5జీ కనెక్టివిటీ కోసం పనులు చేపట్టాం అని వివరించారు. మా ప్రభుత్వ చర్యల వల్ల ఇక్కడ మొబైల్ బిల్లు నెలకు రూ.500కు

# ఎన్నికలు స్వేచ్ఛగా జరిగితే బిజెపి ఔట్

**180 సీట్లకు మించి సాధిచడం కష్టమే**

**ఇవిఎంల ట్యాంపరింగ్ లేకుండా చేయగలరా?**

**400 సీట్లు వస్తాయని ధీమాగా ఎలా చెప్పగలరు**

**యూపి ఎన్నికల ప్రచారంలో ప్రియాంక**

లక్నో,ఏప్రిల్17: ఎన్నికలు సజావుగా జరిగితే..ఈవిఎంల ట్యాంపరింగ్ జరక్కపోతే బిజెపికి 180కి మించి సీట్లు రావని కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ అన్నారు. లోక్‌సభ ఎన్నికల వేళ ఈవీఎంల ట్యాంపరింగ్ అంశాన్ని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా ప్రస్తావించారు. ఈవీఎంల ట్యాంపరింగ్ లేకుండా దేశంగా స్వేచ్ఛగా, సజావుగా ఎన్నికలు జరిగితే బీజేపీకి 180కి మించి సీట్లు రావని అన్నారు. ఉత్తరప్రదేశ్‌లోని షహరాన్‌పూర్‌లో బుధవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచారంలో ప్రియాంక మాట్లాడుతూ, ఏ ఆధారంతో 400కు పైగా సీట్లు గెలుస్తామని బీజేపీ చెబుతోందని ప్రశ్నించారు. వాళ్లేమైనా జ్యోతిష్యులా? ఏ ఆధారంతో 400కు పైగా సీట్లు గెలుస్తామని అంటున్నారు?

మిగతా 2లో..



## సిఎం రేవంత్‌పై అనుచిత వ్యాఖ్యలు

**కేసీఆర్‌కు ఈసీ నోటీసులు జారీ**



హైదరాబాద్,ఏప్రిల్17: సిఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కారణంగా బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఎన్నికల కమిషన్ నోటీసులు జారీ చేసింది. ఎన్నికల కోడ్ ఉల్లంఘించారని ఈ మేరకు నోటీసులు ఇచ్చింది. సిరిసిల్లలో సీఎం రేవంత్ రెడ్డి పై చేసిన వ్యాఖ్యలలపై నోటిసులు జారీ చేసింది. కాంగ్రెస్ నేతలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నోటీసులు ఇచ్చింది.

మిగతా 2లో..

## తొలిదశ సార్వత్రిక సమరానికి సిద్ధం

**సాయంత్రం 5గంటలకు ముగిసిన ప్రచారం**

**వివిద రాష్ట్రాల్లో మొత్తం 102 స్థానాలకు పోలింగ్**

న్యూఢిల్లీ,ఏప్రిల్17: తొలిదశ సార్వత్రిక ఎన్నికల సమరానికి సర్వం సిద్ధమైంది. దేశవ్యాప్తంగా 543 లోక్‌సభ స్థానాలకు ఏడు విడతల్లో పోలింగ్ జరగనుండగా.. తొలి దశ పోలింగ్‌కు సంబంధించి ప్రచారానికి బుధవారం సాయంత్రం తెర పడింది. రాజకీయ పార్టీల ప్రచారంతో మార్మోగిన మైకులు.. బుధవారం సాయంత్రం ఐదు గంటలకు మూగబోయాయి. మొత్తం 21 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల్లో కలిపి 102 లోక్‌సభ స్థానాలకు ఏప్రిల్ 19న మొదటి విడత పోలింగ్ జరగనుంది. తమిళనాడులో

మిగతా 12లో..

# అవినీతికి ఛాంపియన్ ప్రధాని మోడీ

**ఎలక్టోరల్ బాండ్లే ఇందుకు నిదర్శనం**

**ఘాటు విమర్శలు చేసిన రాహుల్‌గాంధీ**




న్యూఢిల్లీ,ఏప్రిల్17:ప్రధాని నరేంద్ర మోదీ అవినీతికి ఛాంపియన్ అని కాంగ్రెస్ ముఖ్య నేత రాహుల్ గాంధీ ఘాటు వ్యాఖ్యలు చేశారు. రద్దు చేసిన ఎలక్టోరల్ బాండ్ల పథకంపై ప్రధాని మోదీ ఇటీవల చేసిన వ్యాఖ్యలపై స్పందించిన రాహుల్ గాంధీ,ఇది ప్రపంచంలోనే అతిపెద్ద దోపిడీ పథకం అని ఆరోపించారు. సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్‌తో కలిసి రాహుల్ విలేకరుల సమావేశం నిర్వహించారు.

మిగతా 2లో..

# దుబాయ్‌ని కుదిపిన భారీ వర్షం



దుబాయ్,ఏప్రిల్17: 75 ఏళ్ల చరిత్రలో కనీవిని ఎరుగని విధంగా కురిసిన అకాల వర్షాలు.. దుబాయ్‌ను అతలాకుతలం చేశాయి. ఈ వరద బీభత్సానికి ఓ ప్రవాస భారతీయుడు మృతి చెందాడు. రాజన్నసిరిసిల్లా ఇల్లంతకుంట మండలానికి చెందిన భాస్కర్ అనే ఓ ప్రవాసీయుడు.. జలప్రళయానికి భయపడి కారులోనే గుండె ఆగి చనిపోయాడు. నీటి ప్రవాహంలో కారు కొట్టుకోపోవడం వల్ల మరణించాడా లేక.. నీళ్లను చూసి గుండేపోటుతో మరణించాడా అనేది ఇంకా తెలియాల్సి ఉందని దుబాయిలోని తెలంగాణ కాంగ్రెస్ ఎన్నారై విభాగం అధ్యక్షుడు యస్వీరెడ్డి తెలిపారు. మరోవైపు వరదల కారణంగా జలప్రళయానికి అతలాకుతలమైన దుబాయ్ నగర పౌర జీవనం ఇప్పుడిప్పుడే కోలుకొంటోంది. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు బుధవారం కూడా

మిగతా 12లో..

## ఎన్నికల్లో పోటీకి దూరంగా ఆజాద్

**పోటీనుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటన**

శ్రీనగర్,ఏప్రిల్17: డెమోక్రాటిక్ ప్రోగ్రసివ్ ఆజాద్ పార్టీ అధ్యక్షుడు గులాం నబీ ఆజాద్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయరాదని నిర్ణయించారు. జమ్మూకశ్మీర్‌లోని అనంతనాగ్-రాజౌరి లోక్‌సభ సీటుకు తన అభ్యర్థిత్వాన్ని ఆయన ఉపసంహరించుకున్నారు. దీంతో అనంతనాగ్-రాజౌరి సీటు నుంచి డీపీఏపీ

మిగతా 2లో..



# సంపాదకీయం

## మతి భ్రమించిన మాటలు !

కెసిఆర్‌తో పాటు ఆయన అనుయాయులు, అనుచరులు కూడా శాపనార్థాలకు అలవాటు పడ్డారు. గత పదేళ్లుగా రాజ్యం అనుభవించిన వారు ఇప్పుడు తట్టుకోలేక పోతున్నారు. అధికారం పోయిందన్న బాధలో ఏదేదో మాట్లాడుతున్నారు. అందుకే తెలంగాణ అంతా ఆగం అయిపోయిందన్న రీతిలో గగ్గోలు పెడుతు న్నారు. ఎపిలో జగన్ కూడా నేను లేకుంటే ఇక అంతే సంగతులని చెబుతున్నారు. అంటే వీరు మేము లేకుంటే రాష్ట్రాలు అతలాకుతలం అవుతాయని, అభివృద్ధి ఆగిపోతుందని భావిస్తున్నారు. తెలంగాణ లో పదేళ్లుగా సాగు,తాగునీటికి ఢోకా లేకుండా చేశామని కెసిఆర్ అంటున్నారు. మరి ఈ మూడు నెలల్లోనే ఆ నీరంతా ఎక్కడికి పోయిందో కెసిఆర్ చెప్పాలి. కాళేశ్వరం అవినీతిపైనా, ఆఆర్థిక దుస్థితిపైనా నోరు విప్పడం లేదు. రైతుబంధు పేరుతో జరిగిన అక్రమాలపై నోరు మెదపని కెసిఆర్ రేవంత్‌పై దుమ్మెత్తి పోస్తున్నారు. లిల్లీపుట్ ప్రభుత్వం అంటూ విమర్శలు చేస్తున్నారు. తన అక్రమాలను కప్పిపుచ్చుకోవడానికి చేస్తున్న ఎత్తుగడలో భాగంగా విమర్శలకు పదను పెట్టారని భావించాలి. ఎందుకంటే ప్రాజెక్టులు కట్టి ఉంటే నీళ్లు ఏమయ్యాయి. మిషన్ భగీరథ సక్రమంగా ఉంటే ఎందుకు ఈ మూడు నెలల్లోనే పథకం నీరుగారి పోయింది. అంటే పథకం పేరుతో చేసిన ప్రచారం అంతా ఉత్తిదే అని అర్థం చేసుకోవాలి. ఇంతకాలం అబద్దాలు ప్రచారం చేసి ప్రజలను నమ్మించారని అనుకోవాలి. కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్ అంశాలపై రెండు మూడు రోజులలో టీవీలలో కూర్చుని మొత్తం చెబుతానని కెసిఆర్ మీడియాతో చెప్పారు. కానీ ప్రకటనలు చేసి..రోజులుగా గడిచిపోతున్నా..ఆయన టీవీల ముందుకు రాలేకపోయారు. లిక్కర్ కేసులో చివరికి కుమార్తె అరెస్టు గరించి కూడా ఒక్క మాట మాట్లాడటం లేదు. కవితను ఈడీ జైలుకు పంపి నెల రోజుల అయింది. ఈ లోపు సీబీఐ కూడా అరెస్టు చూపించింది. అయినా ఎన్నికల బహిరంగసభల్లో కేసీఆర్ రేవంత్ రెడ్డిని వ్యక్తిగతంగా టార్గెట్ చేసుకుంటున్నారు తప్ప నిజాలు వెల్లడించడం లేదు. రాజకీయ వ్యాఖ్యలతో ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నంలో రేవంత్ బీజేపీలో చేరబోతున్నారని ఓ రాయి విసిరారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోకి వచ్చాక అనేక విషయాలపై ఆరోపణలు వచ్చాయి. అన్నింటికి మించి ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం దద్దరిల్లుతోంది. ఇలా కేసీఆర్ ఇంకా అనేక కీలక విషయాలపై స్పందించడం లేదు. కూతురు కవిత అరెస్టుపై ఇంతవరకు స్పందించలేదు. తన కూతురు అరెస్టు అక్రమమని కాని సక్రమమని కాని కేసీయార్ ఇంతవరకు మాట్లాడకపోవటమే ఆశ్చర్యానికి గురిచేస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత కూతురును ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో ఈడీ, సీబీఐలు అరెస్టులు చేసినా సైలెంట్ గా ఉన్నారు. తెలంగాణ రాజకీయాలను కుదిపేస్తున్న టెలిఫోన్ ట్యాపింగ్ అంశంపై విచారిస్తున్న స్పెషల్ టాస్క్ ఫోర్స్ పోలీసులు ఇప్పటికే సుమారు పదిమంది పోలీసు అధికారులను అరెస్టుచేశారు. వీరంతా బీఆర్ఎస్ అధికారంలో ఉన్నపుడు ప్రత్యర్థుల ఫోన్లను ఎలా ట్యాపింగ్ చేసింది పూసగుచ్చినట్లు చెప్పినట్లు మీడియా లో ప్రచారం జరుగుతోంది. అరెస్టయిన పోలీసు అధికారులు చెప్పిన సమాచారం ప్రకారం ప్రభుత్వంలోని పెద్దతలకాయ ఆదేశాల ప్రకారమే ట్యాపింగ్ జరిగిందని వాంగ్మూలాలు ఇచ్చారని అంటున్నారు. ఇదే విషయమై మంత్రులు, అధికార కాంగ్రెస్ నేతలు, కేంద్రమంత్రి, బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి తదితరు లంతా ట్యాపింగ్ కు బాధ్యులుగా కేసీయార్, కేటీయార్, హరీష్ రావులపైనే ఆరోపణలు చేస్తున్నారు. టెలిఫోన్ ట్యాపింగ్ కు బాధ్యత వహించాల్సింది కేసీయారే అని అందరికీ తెలుసు. పైగా తమ హయాంలో ట్యాపింగ్ జరిగిందని స్వయంగా కేటీయారే అంగీకరించారు. కొడుకు ట్యాపింగ్ జరిగిందని అంగీకరించిన తర్వాత ట్యాపింగ్ జరగలేదని కేసీయార్ అనేందుకు లేకుండా పోయింది. ట్యాపింగ్ తో తనకు సంబంధం లేదని తప్పించుకునేందుకూ లేదు. ఇవన్నీ పక్కన పెట్టి కొత్తగా పల్లవి అందుకున్నారు. ఇప్పుడు కేటీఆర్ తో పాటు కేసీఆర్ కూడా.. రేవంత్ రెడ్డి బీజేపీలోకి వెళ్తారని అంటున్నారు. ఇలాంటి వ్యాఖ్యలు చేయడం వల్ల రేవంత్ రెడ్డి మీద ప్రజల్లో అపనమ్మకం కలిగించడమా లేక తమకు ఎన్నికల్లో లబ్ది చేకూరుతుందని అనుకుంటున్నారా అన్నది అర్థం కావడం లేదు. రాష్ట్రాన్ని కుదిపివేస్తున్న కీలక అంశాలపై స్పందిం చకుండా రేవంత్ రెడ్డి బీజేపీలోకి వెళ్తారంటే.. బీఆర్ఎస్‌కు ప్రజలు ఓట్లు వేస్తారా అన్న ప్రశ్న కూడా సహజంగానే వస్తుంది. కేవలం రాజకీయ ప్రకటనలతో మభ్య పెట్టడం మానుకోవాలి. ఇప్పటికే ఎన్నికల నాటకంలో బిఆర్ఎస్ నేతలు భంగపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టడంతోపాటు ప్రజల అభిమానాన్ని చూరగొన్నట్లు ప్రకటించుకుంటున్నారు. ఇక అంతా బాగు చేశానని ప్రకటించిన సింగరేణి నిధులు కరిగిపోగా.. అప్పుల కోసం వేట మొదలుపెట్టింది. అప్పుల కోసం ఆర్థిక సంస్థల చుట్టూ తిరుగు తోంది. ప్రతి ఏటా భారీ లాభాలను ఆర్జిస్తున్నట్టు ప్రకటనలు చేస్తూనే అప్పుల కోసం అన్వేషించడం మేడిపండు చందంగా కనిపిస్తోంది. ఇచ్చిన హామీలను పక్కన పెట్టడం, ప్రజలను మభ్య పెట్టడం గత పదేళ్లలో కెసిఆర్ బాగా అలవాటు చేసుకున్నారు. ఉన్నది లేనట్లుగా ప్రచారంల చేయడంలో వీరు దిట్టలని తేలిపోయింది. నిజాం షుగర్స్ 9 ఏళ్లయినా తెరుచుకోలేదు. ఆజంజాహీ ముచ్చటేలేదు. ఆసియాలోనే అతి పెద్దదిగా గుర్తింపు పొందిన నిజాం షుగర్ ఫ్యాక్టరీ మూతపడి కార్మికులు రోడ్డుపాలయ్యారు. తాము అధికారంలోకి వస్తే వంద రోజుల్లోనే మూతపడిన ఈ ఫ్యాక్టరీని తెరిపిస్తామని 2014 ఎన్నికల సందర్భంగా కేసీఆర్ ప్రకటించారు. ఉమ్మడి వరంగల్‌లోని ఏపీ రేయాన్స్ ఫ్యాక్టరీ పరిస్థితి కూడా ఇంతే. తెలంగాణలో మూతపడిన పరిశ్రమల ఊసెత్తని కేసీఆర్ పదేళ్లుగా ప్రజలను మోసం చేశారు. నిజంగానే కెసిఆర్‌కు చిత్తశుద్ది ఉంటే తెలంగాణలో మూతపడ్డ పరిశ్రమలను తెరిపించే వారు.ఎన్నికల ముందు చేసే ప్రయత్నాలు ఎప్పటికైనా బెడిసి కొడతాయి. రాజకీయాలు చేయడం వేరు..ప్రజలకు సేవచేయడం వేరు..ప్రజలను నమ్మించి ఓట్లు కొనుగోలు చేయడం వేరు. ఈ ప్రక్రియలో ఎవరు ఎటువైపు అన్నది ప్రజలు గమనిస్తూనే ఉంటారు. అందువల్ల చిత్తశుద్ధితో చేసే ప్రయత్నాలను మాత్రమే ప్రజలు స్వాగతిస్తారు. ఎందుకంటే ఇప్పుడు కెసిఆర్, బిఆర్ఎస్ నేతలు రేవంత్ ప్రభుత్వం విషయంలో చేస్తున్న ఆరోపణలకు మూల్యం చెల్లించుకోక తప్పదు.

## రాజకీయాల్లో అంతా నటిస్తున్నారు

### అందుకే నటులు రాజకీయాల్లోకి వస్తున్నారు

### జగన్ నాయకత్వం అంటే ఇష్టమన్న నటుడు విశాల్

హైదరాబాద్,ఏప్రిల్17 : తెలుగు రాష్ట్రాల్లోనే కాదు.. ప్రస్తుతం దేశమంతా రాజకీయ వేడి బాగా నడుస్తుంది. దాంతో ఎవరు ఎప్పుడు ఎలాంటి కామెంట్స్ చేసినా వెంటనే వైరల్ అవుతున్నాయి. తాజాగా విశాల్ కూడా తాజా రాజకీయాలపై తనదైన శైలిలో స్పందించాడు. రత్నం సినిమా ప్రమోషన్స్ లో భాగంగా హైదరాబాద్ వచ్చిన విశాల్.. తెలుగు రాష్ట్రాల్లో ఉన్న రాజకీయ పరిస్థితులపై స్పందించడమే కాకుండా.. ఏపీలో ఎవరు ముఖ్యమంత్రి కాబోతున్నారో కూడా క్లారిటీగా చెప్పేశాడు. పైగా తన రాజకీయ భవిష్యత్తుపై కూడా క్లారిటీ ఇచ్చాడు ఈ హీరో. తాను ఆల్రెడీ రాజకీయాల్లోకి వచ్చాను అని.. వాళ్లే నామినేషన్ రిజెక్ట్ చేశారు. 2026 ఎన్నికల్లో పోటీ చేస్తాను.. వాళ్ళు ఏం చేయలేదు కాబట్టే విశాల్ వచ్చాడు.. వాళ్ళు చెప్పింది చేస్తే విశాల్ మళ్లీ సినిమా యాక్టర్ గానే ఉండిపోతాడు అంటూ గట్టిగానే కౌంటర్ వేశాడు ఈ హీరో. జనాలకు మంచి చేయాలి అనుకున్నప్పుడు ఎందుకు ఇన్ని రాజకీయ పార్టీలు.. అందరూ కలిసి మంచి చేయొచ్చు కదా అని కొత్త వాదనకు తెర తీశాడు విశాల్. అన్ని పార్టీలు అందరూ కలిసి పనిచేస్తే ఒక్క సంవత్సరంలోనే మంచి చేయొచ్చు.. 5 సంవత్సరాలు ఎందుకు అనేది ఈయన వాదన.రాజకీయ నాయకులు నటులుగా మారుతున్నారు.. అందుకే నటులు రాజకీయాల్లోకి వస్తున్నారు అంటూ సెన్సేషనల్ కామెంట్స్ చేశాడు విశాల్. ఇక సినిమాలు రాజకీయాలు బ్యాలెన్స్ చేయలేము.. ఎక్కడో ఏసి రూమ్ లో కూర్చొని చేసే పని కాదు ఇది.. రాజకీయాలకు రావాలంటే కొన్ని విషయాలు పూర్తిగా మర్చిపోవాలి అని చెప్పుకొచ్చాడు ఈయన. ఇన్ డైరెక్ట్‌గా పవన్ కళ్యాణ్‌ను ఈయన టార్గెట్ చేశాడు అంటూ ఫ్యాన్స్ అప్పుడే ట్రోలింగ్ కూడా మొదలుపెట్టారు. ఈ సమాజంలో డబ్బులు పెట్టి కొనాల్సినవి ఉచితంగా ఇస్తున్నారని.. ఉచితంగా రావాల్సిన విద్యను, మెడికల్, నీళ్ల అమ్మేస్తున్నారు అంటూ ఆవేదన వ్యక్తం చేశాడు విశాల్. అందరికీ ఫ్రీ ఎడ్యుకేషన్ ఇవ్వాలి.. అప్పుడే సమాజం బాగుపడుతుంది అంటూ చెప్పాడు ఈ నటుడు. ఈ పరిస్థితులు మార్చే రాజకీయ నాయకుడికి తాను జీవితాంతం ఓటు వేస్తాను అంటూ చెప్పుకొచ్చాడు. ముఖ్యంగా కొత్త ఓటర్లు కచ్చితంగా ఓటు వేయాలి.. 5 సంవత్సరాలకు ఒకసారి వచ్చే ఈ అవకాశాన్ని వాళ్ళు వదులుకోకూడదు అని చెప్పాడు విశాల్.ఏపీ రాజకీయాలపై స్పందిస్తూ.. తాను ఏ పార్టీ సపోర్టర్ కాదు..

కానీ ఐ లైక్ జగన్.. ఈసారి కూడా ఆయనే మళ్లీ సీఎంగా వస్తారు అంటూ ఆశాభావం వ్యక్తం చేశాడు. దాంతో పాటు ఈ మధ్య జగన్ పై జరిగిన దాడి గురించి కూడా స్పందించాడు విశాల్. ఒక రాజకీయ నాయకుడిగా ప్రజలకు మంచి చేయాలని బయటకు వచ్చినప్పుడు ఇలాంటివన్నీ జరుగుతూ ఉంటాయి.. ఈ అటాక్స్ మొదటిసారి కాదు.. గతంలోనూ జరిగాయి.. ఇక మీద జాగ్రత్తగా ఉండాలి ఇదంతా పార్ట్ ఆఫ్ పొలిటికల్ లీడర్స్ లైఫ్ అని చెప్పుకొచ్చాడు ఈయన. మొత్తానికి జగన్ సీఎం అవుతాడు అంటూ విశాల్ చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

## అవినీతికి ఛాంపియన్ ప్రధాని మోడీ

మొదటిపేజీ తరువాయి..

ప్రధాని మోదీ ఇచ్చిన ఇంటర్వ్యూ స్క్రిప్ట్ అని విమర్శించారు. పారదర్శకత కోసం ఎన్నికల బాండ్లను తీసుకొచ్చామని ప్రధాని మోదీ చెప్పారు. అదే నిజమైతే ఆ వ్యవస్థను సుప్రీంకోర్టు ఎందుకు రద్దు చేసిందని ప్రశ్నించారు. 'ఇది ప్రపంచంలోనే అతిపెద్ద దోపిడీ పథకం. దేశంలోని వ్యాపారవేత్తలందరూ దీన్ని అర్థం చేసుకున్నారు. ప్రధానమంత్రి ఎంత స్పష్టత ఇవ్వాలనుకున్నా దాని వల్ల ఎటువంటి ఉపయోగం లేదు. ఎందుకంటే ప్రధాని అవినీతికి నాయకుడని దేశం మొత్తానికి తెలుసు' అని రాహుల్ గాంధీ రాహుల్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఎలక్టోరల్ బాండ్ల పథకాన్ని ఈ ఏడాది ప్రారంభంలో సుప్రీంకోర్టు రద్దు చేసింది. ఈ పథకంపై స్పందించిన మోదీ ప్రతిపక్షాలు అసత్యాలను ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు.
రాజకీయాల్లో నల్లధనాన్ని అరికట్టడమే లక్ష్యంగా ఈ పథకాన్ని రూపొందించినట్లు ప్రధాని తెలిపారు. దర్యాప్తు సంస్థల ద్వారా ఎలక్టోరల్ బాండ్లను కొనుగోలు చేసిన 16 కంపెనీలు ఇచ్చిన మొత్తం విరాళాలలో కేవలం 37 శాతం మాత్రమే బీజేపీకి, మిగతా 63 శాతం ప్రతిపక్ష పార్టీలకు చేరాయని మోదీ వివరించారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లు రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తున్నాయని రాహుల్ గాంధీ ఆరోపించారు. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్య వ్యవస్థను నాశనం చేసేందుకు ఒకవైపు ఆర్ఎస్ఎస్, బీజేపీ ప్రయత్నిస్తున్నాయి. మరోవైపు ఇండియా కూటమి, కాంగ్రెస్ పార్టీలు రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు



ప్రయత్నిస్తున్నాయని రాహుల్ చెప్పారు. ఈ ఎన్నికలలో నిరుద్యోగం అతిపెద్ద సమస్య కాగా రెండో సమస్యగా ద్రవ్యోల్బణం ఉందన్నారు. కానీ ఈ సమస్యలపై ప్రధాని గానీ, బీజేపీ గానీ మాట్లాడడం లేదని విమర్శించారు.

## ఎన్నికలు స్వేచ్ఛగా జరిగితే బిజెపి ఔట్

మొదటిపేజీ తరువాయి..

వాళ్లు ఇంతకుముందు ఏదైనా చేసి ఉండాలి. లేదంటే 400 సీట్లు వస్తాయని ఎలా ఢంకా బజాయిస్తున్నారని ప్రశ్నించారు. ఈరోజు దేశంలో ఈవీఎంల ట్యాంపరింగ్ లేకుండా ఎన్నికలు జరిగితే బిజెపికి 180కు మించి సీట్లు రావని నేను ధీమాగా చెప్పగలను. నిజానికి 180 కంటే తక్కువ సీట్లే వాళ్లకు వస్తాయని ప్రియాంక గాంధీ అన్నారు. ప్రజలు మార్పుకోరుకుంటున్నారని, ఈతరహా రాజకీయాలను ఆశించడం లేదని ప్రియాంక గాంధీ అన్నారు. పదేళ్లుగా సామాన్య ప్రజానీకం, మహిళల జీవితాల్లో ఎలాంటి అభివృద్ధి లేదని, ఉద్యోగాలు లేవని, ధరలు కిందకు దిగడం లేదని అన్నారు. ఇది పండుగల సీజన్ అయినప్పటికీ, ఈరోజు రామనవమి చేసుకుంటున్నప్పటికీ ప్రజలకు దగ్గర ఏది కొనాలన్నా డబ్బులు లేవన్నారు. ప్రధాని నిరుద్యోగం గురించి మాట్లాడరు. ద్రవ్యోల్బణం ఊసెత్తరు. ఆయన చుట్టూ ఉన్నవాళ్లు కూడా ఆయనకు ఈ విషయం చెప్పరు. ప్రజల నుంచి ఆయన దూరంగా జరిగారని ప్రియాంక వ్యాఖ్యానించారు. షహరాన్‌పూర్ ప్రజల నుంచి తమకు వస్తున్న అనూహ్య స్పందన దిగ్భ్రాంతిని కలిగిస్తోందని, ప్రజలకు అన్యాయం చేసిన బీజేపీకి ఉద్వాసన తప్పదని అన్నారు. షహరాన్‌పూర్ లోక్‌సభ నియోజకవర్గానికి ఈనెల 19న ఎన్నిక జరుగనుండగా, కాంగ్రెస్ అభ్యర్థిగా ఇమ్రాన్ మసూద్ ఇక్కడ పోటీ చేస్తున్నారు. బీజేపీ సిట్టింగ్ ఎంపీ రాఘవ్ లఖన్‌పూర్ తిరిగి ఆ పార్టీ టిక్కెట్‌పై బరిలో ఉన్నారు. ఇకపోతే కంగనా రనౌత్ వ్యాఖ్యలపై మాట్లాడేందుకు ప్రియాంక గాంధీ నిరాకరించారు. ఎవరో ఏదో మాట్లాడితే దానికి తాను స్పందించాల్సిన అవసరం లేదన్నారు. తమ గురించి కంగన మాట్లాడినందుకు ధన్యవాదాలు అని ప్రకటించారు. కంగన రనౌత్ వ్యాఖ్యలపై సమాధానం చెప్పాలని మీడియా ప్రతినిధులు అడగగా ప్రియాంక గాంధీ అసహనం వ్యక్తం చేశారు. అర్థం పర్థం లేని కామెంట్ల గురించి నేను మాట్లాడాలా అని ఒకింత ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి ఆరోపణలను కొన్నేళ్ల నుంచి ఎదుర్కొంటున్నామని ప్రియాంక వివరించారు. తన తండ్రి రాజీవ్ గాంధీ బతికి ఉన్న సమయంలో తన తల్లి సోనియా గాంధీ ఇలాంటి సమస్యలను ఎదుర్కొన్నారని గుర్తుచేశారు.

కంగన రనౌత్ హిమాచల్ ప్రదేశ్ మండి లోక్ సభ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నారు. ఇటీవల జరిగిన ఓ ఇంటర్వ్యూలో గాంధీ కుటుంబం గురించి కంగన రనౌత్ స్పందించారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ రాజకీయాలకు సరిపోరని స్పష్టం చేశారు. తన స్వార్థం కోసం ఓ గొప్ప




తల్లిని రాహుల్ గాంధీ ఇబ్బందికి గురిచేశాడు. సోనియా గాంధీకి ఇష్టం లేకున్నా సరే రాజకీయాల్లో కొనసాగుతున్నారు. రాజకీయాల్లో కంటిన్యూ అయ్యేందుకు సోనియా గాంధీని వేధిస్తున్నారు అని' కంగన రనౌత్ సంచలన ఆరోపణలు చేశారు.

## వైసీపీ అవినీతి, రాక్షస పాలనను తరిమికొట్టాలి

### అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యం కావాలి

### రామరాజ్యం స్థాపిద్దామని ప్రజలకు టిడిపి జనసేన పిలుపు

### ఓట్లు చీలకుండా ఉండేందుకే పొత్తులు పెట్టుకున్నాం

### పెడన సభలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ వెల్లడి

పెడన,ఏప్రిల్17 వైసీపీ అవినీతి, రాక్షస పాలనను తరిమికొట్టాలని ఓటర్లకు టిడిపి, జనసేన నేతలు పిలుపునిచ్చారు. ఏపీ అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యం కావాలని, రాష్ట్రంలో త్వరలో రామరాజ్యం స్థాపిద్దామని పిలుపునిచ్చారు. ఏపీ అసెంబ్లీ ఎన్నికలు-2024లో విజయమే



లక్ష్యంగా దూసుకెళ్తున్న టీడీపీ, జనసేన పార్టీల అధినేతలు నారా చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్ మరోసారి వైసీపీ ప్రభుత్వాన్ని ఎండగట్టారు. పెడనలో జరిగిన రోడ్ షో అనంతరం బహిరంగ సభలో ఇద్దరూ మాట్లాడారు. ఈ ఎన్నికలు చాలా కీలకమైనవని జనసేనాని పవన్ వ్యాఖ్యానించారు. ఓట్లు చీలకుండా ఉండేందుకే పొత్తులకు వెళ్లామని ఆయన పునరుద్ఘాటించారు. అందరూ కలిసి పనిచేయాలని, ప్రజల్లోకి వెళ్లాలని జనసేన, టీడీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. వైసీపీకి ఓటమి భయం పట్టుకుందని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అన్నారు.

టీడీపీ నేతలపై కుట్రలకు పాల్పడుతున్నారని, సీఎంపై గులకరాయి ఘటనలో వైసీపీ నీచమైన డ్రామాలతో అభాసుపాలైందని ధ్వజమెత్తారు. ఈ కేసులో బోండా ఉమను ఇరికించేందుకు కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. తప్పు చేసిన అధికారులను వదిలిపెట్టే ప్రసక్తే లేదని చంద్రబాబు హెచ్చరించారు. ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతున్నా కొద్దీ అధికార పార్టీ కుట్రలను మరింత పెంచుతోందని విమర్శించారు. హత్యాయత్నం అంటూ టీడీపీపై బురద వేయాలని చూశారని, వైసీపీ కుతంత్రాలను పసిగట్టి ప్రజలు ఛీకొట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీళ్లే నిందితులు అంటూ వ్డడెర కాలనీకి చెందిన యువకులు, మైనర్లను పోలీసులు తీసుకుపోయారని అన్నారు. దీంతో బాధిత వడ్డెర కుటుంబాలు తీవ్ర ఆందోళనలో ఉన్నాయన్నారు. అసలు రాయి విసిరింది ఎవరు.. కారణాలేంటో చెప్పకుండా.. మళ్లీ కుట్రలకు నీచపు ప్రయత్నాలు చేస్తున్నారని వైసీపీపై చంద్రబాబు మండిపడ్డారు.
అధికార దుర్వినియోగంపై ఈసీ దృష్టి పెట్టాలని, టీడీపీపై నింద వేయడానికి పోలీసులతో తప్పులు చేయిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో టీడీపీ అభ్యర్థులు, ముఖ్యనేతలను కేసుల్లో ఇరికించేందుకు కుట్రలు పన్నుతున్నారన్నారు. నిందితులతో టీడీపీకి సంబంధాలున్నట్లు చిత్రీకరించేందుకు కుట్ర చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికార పార్టీ ప్రలోభాలు, ఒత్తిళ్లకు లోనై తప్పుడు కేసులు పెట్టినా, తప్పు చేసినా జూన్ 4 తర్వాత ఏర్పడే కూటమి ప్రభుత్వంలో కఠినంగా శిక్షిస్తామని చంద్రబాబు హెచ్చరించారు. మద్యం నిషేధిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్.. సారా వ్యాపారిగా మారారని జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఆరోపించారు. కల్తీ మద్యం ద్వారా రూ.40వేల కోట్లు సంపాదించి.. ఆ డబ్బుతో ఓట్లు కొనేందుకు ప్రయత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. భీమవరం నుంచి మారానని జగన్ చాలా బాధపడుతున్నారు. వైకాపా అభ్యర్థులను ఎందుకు మార్చారో జగన్ చెప్పాలి. విద్యుత్ ఛార్జీలు ఐదేళ్లలో పదిసార్లు పెంచారు. పెడనలో ఏ పని జరగాలన్నా ఇక్కడి ఎమ్మెల్యేకు డబ్బులు ఇవ్వాలి. మట్టి మాఫియాపై ఫిర్యాదు చేశాడని ఓ వ్యక్తిని చెట్టుకు కట్టేసి కొట్టారు. పట్టాదార్ పాస్‌బుక్ కావాలంటే రూ.10వేలు అడిగే ఎమ్మెల్యేలు ఉన్నంత కాలం యువతకు ఉపాధి అవకాశాలు రావు. మత్స్యకారుల పొట్టకొట్టే 217 జీవోను వైకాపా ప్రభుత్వం తెచ్చింది. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధిని కూడా దారి మళ్లించారు. మున్సిపల్ కార్మికులను ఇబ్బంది పెడుతున్నారు. ఉపాధి హామీలో ఎక్కువ అక్రమాలు జరిగింది ఏపీలోనే అని కేంద్ర మంత్రి చెప్పారు. కృష్ణా నదిలో ఇసుక మాఫియా ఇష్టారాజ్యంగా తవ్వకాలు జరపడం వల్ల ఈ జిల్లాలో 71 మంది చనిపోయారు. ఓటమి కళ్లకు కనిపిస్తుండటంతో.. జగన్‌లో రోజు రోజుకు ఫ్రస్టేషన్ పెరుగుతోంది. అందుకే భీమవరంలో నాపై విమర్శలు చేశారు. కూటమి అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ నిర్వహిస్తాం. ప్రకృతి వనరులను దోచేసిన వైకాపా నేతలకు శిక్ష పడేలా చేస్తాం అని పవన్ కల్యాణ్ ప్రకటించారు.

## కాంగ్రెస్ స్టార్ క్యాంపెయినర్‌గా రేవంత్

మొదటిపేజీ తరువాయి..

సీఎం రేవంత్ రెడ్డి ప్రచార షెడ్యూల్ ఖరారైంది. కేరళలో రెండు రోజులు రేవంత్ ప్రచారం చేయనున్నారు. రాహుల్ గాంధీ పోటీ చేస్తున్న వయనాడ్ తో పాటు కేసీ వేణుగోపాల్ పోటీ చేస్తున్న అలప్పుజ సెగ్మెంట్లలో క్యాంపెయిన్ చేయనున్నారు. మరో వైపు ఏప్రిల్ 19 నుంచి వచ్చేనెల 11 వరకు రాష్ట్రంలో సీఎం రేవంత్ సుడిగాలి పర్యటన చేయనున్నారు రేవంత్. 50 సభలు, 15 రోడ్ షోలలో పాల్గొనున్నారు.

## జాబిల్లిపై కాలుపెట్టే వరకు ప్రయత్నాలు

మొదటిపేజీ తరువాయి..

లిఖించింది భారత్. ఈ ప్రయోగం గురించి తాజాగా దేశ అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ మరోసారి స్పందించారు. భవిష్యత్తుల్లోనూ మరిన్ని జాబిల్లి యాత్రలు చేపడతామని చెప్పారు. అహ్మదాబాద్‌లో ఆస్ట్రోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా నిర్వహించిన



కార్యక్రమంలో ఇస్రో ఛైర్మన్ పాల్గొన్నారు. ఈసందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. 'చంద్రయాన్-3 విజయవంతమైంది. దాన్నుంచి డేటాను సేకరించి శాస్త్రీయ అధ్యయనం చేస్తున్నాం. ఇక, జాబిల్లిపై భారతీయుడు అడుగుపెట్టేంతవరకు చంద్రయాన్ సిరీస్‌లను కొనసాగించాలని అనుకుంటున్నాం. అంతకంటే ముందు ఇంకా చాలా సాంకేతికతలపై పట్టు సాధించాలి. అక్కడికి వెళ్లి తిరిగి రావడంపై పరిశోధనలు చేయాలి. తదుపరి మిషన్‌లో దీన్ని ప్రయత్నిస్తాం అని వెల్లడించారు.
భారత్ త్వరలో చేపట్టబోయే గగన్‌యాన్ గురించి సోమనాథ్ మాట్లాడారు. 'దీనికంటే ముందు ఈ ఏడాది ఓ మానవరహిత మిషన్‌ను చేపట్టనున్నాం. ఏప్రిల్ 24న ఎయిర్‌డ్రాప్ వ్యవస్థను పరీక్షించనున్నాం. ఆ తర్వాత వచ్చే ఏడాది మరో రెండు మానవరహిత యాత్రలను చేపట్టబోతున్నాం. అన్నీ అనుకూలిస్తే 2025 చివరికి గగన్‌యాన్ ప్రయోగం చేపడతాం అని పేర్కొన్నారు. గగన్‌యాన్ మిషన్ కోసం ఇప్పటికే నలుగురు వ్యోమగాములను ఎంపిక చేసిన సంగతి తెలిసిందే. ఇటీవల ఈ ప్రాజెక్టులో ఇస్రో కీలక ముందడుగు వేసింది. మనుషులను సురక్షితంగా తీసుకెళ్లడానికి అనువైన అఇ20 క్రయోజనిక్ ఇంజిన్‌ను సిద్ధం చేసింది. ఈ ప్రయోగంతో వ్యోమగాములను 400 కిలోమీటర్ల ఎత్తులో భూకక్ష్యలోకి పంపుతారు. ఇందుకోసం ఎల్‌వీఎం-మార్క్3 రాకెట్‌ను ఉపయోగించనున్నారు. దాదాపు 3 రోజుల తర్వాత భూమికి తిరిగొస్తారు. తిరుగు ప్రయాణంలో వ్యోమనౌక సముద్ర జలాల్లో ల్యాండ్ అవుతుంది.

## ఎన్నికల్లో పోటీకి దూరంగా ఆజాద్

మొదటిపేజీ తరువాయి..

అభ్యర్థిగా మొహమ్మద్ సలీమ్ పరే పోటీలో ఉంటారు. ఈ విషయాన్ని డీపీఏపీ కశ్మీర్ ప్రావిన్షియల్ ప్రెసిడెంట్ మహమ్మద్ అమీన్ భట్ ధ్రువీకరించారు. లోక్‌సభ ఎన్నికల్లో ఆజాద్ పోటీ చేయడం లేదని, ఆజాద్‌తో జరిగిన సమావేశంలో అడ్వకేట్ సలీమ్ పరేను అనంతనాగ్-రాజౌరి సీటులో డీపీఏపీ అభ్యర్థిగా నిలబెట్టాలని నిర్ణయించడం జరిగిందని అమీన్ భట్ తెలిపారు. కాగా, అనంతనాగ్-రాజౌరి పార్లమెంటరీ నియోజకవర్గం నుంచి పీడీపీ అధ్యక్షురాలు మెహబూబా ముఫ్తీ, నేషనల్ కాన్ఫరెన్స్ సీనియర్ నేత మియాన్ అల్తాఫ్ పోటీలో ఉన్నారు. జమ్మూకశ్మీర్‌లో ఐదు దశల్లో ఎన్నికలు జరుగనుండగా, జూన్ 4న ఫలితాలు వెలువడతాయి. ఒకే పార్లమెంటరీ నియోజకవర్గం ఉన్న లడఖ్‌లో మే 20న పోలింగ్ జరుగనుంది.



## సిఎం రేవంత్‌పై అనుచిత వ్యాఖ్యలు

మొదటిపేజీ తరువాయి..

గురువారం 18వ తేదీ లోగా వివరణ ఇవ్వాలని ఆదేశించింది. గురువారం ఉదయం 11 గంటలలోగా కేసీఆర్ వివరణ ఇవ్వాల్సి ఉంది. ఈ మేరకు బుధవారం ఈసీ నోటీసులు ఇచ్చింది. సిరిసిల్ల సభలో సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ కేసీఆర్‌పై కాంగ్రెస్ నేత నిరంజన్ రెడ్డి ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయగా కేసీఆర్‌కు ఈసీ నోటీసులు జారీ చేసింది. గతసారి కూడా అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రతిపక్ష పార్టీలపై కేసీఆర్ అనుచిత వ్యాఖ్యలు చేశారని అప్పట్లో ఈసీకి ఫిర్యాదు చేశారు. దీంతో ఎలక్షన్ కమిషన్ సీరియస్ అయింది. కేసీఆర్, కేటీఆర్ కు కూడా నోటీసులు జారీ చేసింది. తాజాగా పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో అనుచిత వ్యాఖ్యలతో అన్ని రాజకీయ పార్టీలు ముందుకు వెళుతుండడంతో ఈసీ సీరియస్‌గా ఉంది.

**CHANGE OF NAME**

I, **D.JANARDAN S/O BAPUR RAO (Old name)** born on 11-06-1982 at Jainath hereby changing my name and henceforth in future I would be known as **DESHETTI JANARDHAN S/O BAPU RAO (New Name)** R/o HNo. 8-58/6 Jainad, Adilabad-504309, Telangana.

**DECLARANT.**
**DESHETTI JANARDHAN**
**S/O BAPU RAO**

**Place: Jainad**
**Date : 18-04-2024**

## అంగరంగ వైభవంగా రాములోరి కల్యాణోత్సవం

**శ్రీరామ నామస్మరణతో మార్మోగిన అలయం**

**ప్రత్యేక పూజలు నిర్వహించిన జీఎం**

రామకృష్ణాపూర్, ఏప్రిల్ 17, (ప్రజాజ్యోతి): రామకృష్ణాపూర్ పట్టణంలోని హరిహర క్షేత్రం శ్రీ కోదండ రామాలయంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కల్యాణోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని బుధవారం ఆలయ అర్చకులు గట్టు నరహరి శర్మ, ఆలయ ప్రధాన అర్చకులు ఫనిభట్ల అంబా ప్రసాద్, చక్రవర్తి,ప్రభాకర్ శర్మ, శరత్ శర్మ నేతృత్వంలో





అత్యంత వైభవోపేతంగా కన్నుల పండుగగా నిర్వహించారు. సీతారాముల ఉత్సవమూర్తుల శిరసుపై జీలకర్ర బెల్లం ఉంచి అనంతరం మంగళసూత్రాలతో సూత్రధారణ, తలంబ్రాల కార్యక్రమం నిర్వహించి వేద పండితులు సీతారాముల కల్యాణం జరిపించారు. మందమర్రి జీయం మనోహర్ దంపతులు కల్యాణోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా కమిటీ వారి ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని చెన్నూర్ శాసన సభ్యులు వివేక్ వెంకటస్వామి కుటుంబ సమేతంగా సీతారామచంద్ర స్వాములను దర్శించుకుని మొక్కులు చెల్లించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి రాష్ట్ర ప్రజలను చల్లగా చూడాలని వేడుకున్నారు.

### ఆలయాల్లో ఎమ్మెల్యే దంపతుల పూజలు

మందమర్రి , ఏప్రిల్ 17(ప్రజాజ్యోతి) : శ్రీరామ నవమి సందర్భంగా అమ్మ గార్డెన్స్ వద్ద ఉన్న శ్రీరామ మంజునాథ ఆలయం, పులిమడుగు గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయాలను చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి దంపతులు బుధవారం దర్శించుకుని



ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రజలకు శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ సీతారాముల ఆశీస్సులతో ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని ఆకాంక్షించారు. భక్తి భావంతోనే మానసిక ప్రశాంతత కలుగుతుందని అన్నారు. అనంతరం వారికి అర్చకులు తీర్థ ప్రసాదాలు అందించి, ఆశీర్వదించారు.

### పుట్టినరోజు సందర్భంగా పేదలకు అన్నదానం

మందమర్రి , ఏప్రిల్ 17(ప్రజాజ్యోతి) : మంచిర్యాల పట్టణానికి చెందిన మహేష్ బుధవారం తన పుట్టిన రోజు సందర్భంగా ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ సహకారంతో మంచిర్యాల రైల్వే స్టేషన్



దగ్గర నిరుపేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. నిరుపేదల మధ్య తన పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని మహేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షులు సుద్దాల ప్రభు దేవ్, పట్టణ అధ్యక్షుడు నదిపట రాజు, ఎండీ జావిద్ పాషా, సుజీత్, చిలుములు రాజు, తదితరులు పాల్గొన్నారు.

### అగ్ని ప్రమాదాలపై ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి

**- రాజేందర్, అగ్నిమాపక శాఖ సిఐ చెన్నూరు**

ప్రజాజ్యోతి ఏప్రిల్ 17(చెన్నూరు) వేసవి కాల నేపథ్యంలో అధికంగా అగ్ని ప్రమాదాలు సంభవిస్తాయని,



అందువలన ప్రతీ ఒక్కరూ అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అగ్నిమాపక శాఖ సిఐ రాజేందర్ అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో భాగంగా ప్రజలకు సూచించారు. ఆసుపత్రులు, షాపింగ్ మాల్సుల్లో భాద్యతగా ముందుగానే అగ్ని ప్రమాదాల పట్ల పలు జాగ్రత్తలు తీసుకోవాలని, ఇళ్లల్లో అగ్ని ప్రమాదాలకు దారి తీసే గ్యాస్, ఎలక్ట్రిక్ వస్తువుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ఎక్కడైనా అగ్ని ప్రమాదం జరిగితే నీటిని ఉపయోగించకుండా పొడి ఇసుకను మాత్రమే ఉపయోగించాలని, అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే 101కు సమాచారం అందించాలని సిఐ రాజేందర్ సూచించారు.

## శ్రీరామనవమి సందర్భంగా నిర్మల్ జిల్లా లోని పలు ఆలయాలని దర్శించిన డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు.

నిర్మల్ ఏప్రిల్ 17 ( ప్రజా జ్యోతి ) డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు బుధవారం నిర్మల్ జిల్లా కేంద్రం లో శ్రీరామ నవమి సందర్భంగా బ్రహ్మపురి ,నర్సాపూర్ మండలం ,నిర్మల్ శాంతినగర్ లోని ప్రసిద్ధి గాంచిన శ్రీరాముల వారిని దర్శించుకున్నారు.శ్రీరాముల వారి ఆశీస్సులతో నిర్మల్ జిల్లా



ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు.ఈ సందర్భంగా శ్రీహరి రావు ని ఆలయ పూజారులు ఆశీర్వదించారు. ఆలయ కమిటీ శాలువ తో సత్కరించారు. శ్రీహరి రావు మాట్లాడుతూ జిల్లా ప్రజలకు శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపారు.శ్రీరాముల వారు పితృ వాక్కు పరి పాలకుడు, ప్రజా వాక్కు పాలకుడని రాజులు, రాచరిక వ్యవస్థ ఉన్న కాలంలోనూ సత్యం, న్యాయం, ధర్మంతో ప్రజల మాటకు విలువనిస్తూ,ప్రజాస్వామ్య పాలన చేసిన మహనీయ వ్యక్తి అని అన్నారు.ఆయన పాలన అప్పటికి,ఇప్పటికి,ఎప్పటికి,ఆదర్శ ప్రాయమే అని అన్నారు.మనం ఉన్న ఈ ప్రజాస్వామ్య పరిపాలనా కాలంలో ప్రజలకు మరింత జవాబుదారితనంతో పాలన అందించాలి అని అన్నారు.ఆ సీతారాముల అనుగ్రహంతో తెలంగాణ రాష్ట్రం సర్వ సుభిక్షంగా ఉండాలని,ప్రజలంతా సుఖ



సంతోషాలతో,ఆయు ఆరోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమం లో శ్రీహరి రావు తో నిర్మల్ మునిసిపల్ చైర్మన్ గంద్రత్ ఈశ్వర్ ,మాజీ మునిసిపల్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి,కౌన్సిలర్లు,నర్సాపూర్ మండల పార్టీ అధ్యక్షులు గడ్డం ఇంద్రకరణ్ రెడ్డి ,లక్ష్మణ్చాంద మండల మాజీ ఉపాధ్యక్షులు నరేష్ రెడ్డి,పూదరి అరవింద్,బురాజ్,కొంతం గణేష్, ఆకుల రామకృష్ణ ,చిరంజీవి,కాంగ్రెస్ నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డిపై నోరుపారే సుకుంటే ఖబడ్దార్

**కేటీఆర్ అనుచిత వ్యాఖ్యలపై ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు ఫైర్**

**మాజీమంత్రికి అధికారం కోల్పో యి మతిభ్రమించిందని చీవా ట్లు**

ఆదిలాబాద్ బ్యూరో ఏప్రిల్ 17, (ప్రజా జ్యోతి) మాజీ మంత్రి కేటీఆర్ ఆదిలా బాద్ వేదికగా మాట్లాడిన మా టలను, సీఎం రేవంత్‌రెడ్డిపై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని ఖా నాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు అన్నారు. అబండాలు మోపడం ఎంతవ రకు సమంజసమని ప్రశ్నించా రు. బీఆర్ఎస్ ప్రభుత్వం అస లు ఈ ప్రాంత అభివృద్ధికి ఏం చేసిందంటూ ప్రశ్నించారు. ఇప్పటికీ అనేక ఆదివాసీ గిరిజ న గ్రామాలు, మారుమూల పల్లెల్లో తాగునీటికి కష్టాలు తప్పడంలేదన్నారు. మిషన్



జిల్లాకేంద్రంలోని కంది శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాల యంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ తీరుపై తీవ్రంగా ధ్వజ మెత్తారు. సీఎం రేవంత్‌రెడ్డి పార్లమెంట్ ఎన్నికల తర్వాత పదే పదే బీజేపీలో చేరుతారని బీఆర్ఎస్ నేతలు ప్రచారం చేయడం మానుకోవాలని హెచ్చ రించారు. నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలంటూ హితవు పలికారు. అధికారం కోల్పోయాక జీర్ణించుకోలేకనే అసహనంతో ఇటువంటి వ్యా ఖ్యలు చేస్తున్నారంటూ ఆరో పించారు. బీఆర్ ఎస్, బీజేపీల వైఖరిని తప్పుబడుతూ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. గత ప్రభుత్వం వైఫల్యాలను ఎండ గట్టారు. వెనుకబాటుకు గురైన ఈ ప్రాంత అభివృద్ధికి ఏం చేశా రంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై అనవసరంగా లేనిపోని ఆరోపణలు చేయడం మానుకోవాలన్నారు. ముఖ్య మంత్రిని, కాంగ్రెస్ పార్టీని పని గట్టుకుని బాద్‌నాం చేయాలని చూస్తే ఊరుకోబోమని, తమ తడాఖా చూపిస్తామని అన్నా రు. తెలంగాణ ద్రోహులను పార్టీలో చేర్చుకుని మంత్రి పదవులు కట్టబెట్టి నిజమైన తెలంగాణ ఉద్యమకారులను విస్మరించిం ది బీఆర్ఎస్ కాదా అంటూ నిల దీశారు. వాస్తవంగా బీజేపీతో దోస్తానా చేసిందే బీఆర్ఎస్ అంటూ ఆయన వ్యాఖ్యనించా రు. కేంద్రంలో బీజేపీ నల్లచట్టా లు తీసుకొచ్చినప్పుడు మద్దతు తెలిపి మౌనం వహించింది మీరు కాదా అంటూ ఆగ్రహించారు. రాజ్యాంగాన్ని మారుస్తా మంటే మౌనం వహించారన్నా రు. అధికారం కోల్పోయిన తర్వాత భరించలేకనే రైతుల ను రెచ్చగొడుతున్నారని ఆరో పించారు. రెండు లక్షల రుణ మాఫీ ఏమైందంటూ బీఆర్ఎస్ నాయకులు ప్రశ్నించడం సిగ్గుచే టన్నారు. ఇచ్చిన హామీలకు తాము కట్టుబడి ఉన్నామని, ఒక్కొక్కటిగా ఆరు గ్యారంటీల ను అమలు చేస్తున్నామని స్ప ష్టం చేశారు. ఖజానా మొత్తం ఖాళీ చేసి ఇప్పుడు హామీలను నెరవేర్చడంలేదని ఉల్టా చోర్ కొత్వాల్‌కు డాటే అన్న చందం గా బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్‌పై భగీరథ పేరు మీద కోట్ల రూపా యలు కమీషన్లు తీసుకుని ఇంటింటికీ నల్లా నీటిని అందిం చామని గొప్పలు చెప్పుకోవడం బీఆర్ఎస్‌కే చెల్లిందనిఘాటుగా విమర్శించారు. నిజంగా నీటి సమస్యకు పరిష్కారం చూపి ఉంటే పల్లెల్లో తిరుగుదామని, అదే నిజమైతే తాను ఎమ్మెల్యే పదవీకి రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు. చేసిన తప్పి దాలను కప్పిపుచ్చు కోవడానికే కాంగ్రెస్‌పై లేనిపోని ఆరోపణలు చేసి వచ్చే ఎన్నికల్లో మళ్లీ లబ్ది పొందడానికి యత్నిస్తున్నారని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ ఈ ప్రాంతానికి చేసేందేమీలేదని, వారికి ఓట్లు వేసి మళ్లీ మళ్లీ మోసపోవద్దని తెలిపారు. పేద బిడ్డలను చట్టసభలకు పంపిస్తే ప్రజల గొంతుకగా తమ వాణి వినిపిస్తామని, రాబోయే ఎన్ని కల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆ త్రం సుగుణను గెలిపించుకోవా ల్సిన బాధ్యత మనందరిపై ఉందని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మెన్ అడ్డి భోజారెడ్డి, తలమడుగు జడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి, డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ భూపెల్లి శ్రీధర్, జిల్లా మహిళా అధ్యక్షురాలు మంచి కట్ల ఆశమ్మ, మాజీ జడ్పీటీసీ కొండ గంగాధర్, బొల్లారం బాబన్న, మాజీ మున్సిపల్ చైర్మన్ దిగంబర్ రావు పటేల్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుడిపెల్లి నగేష్, మాజీ మార్కె ట్ కమిటీ చైర్మన్ వామన్ వాం ఖడే, ఆదిలాబాద్ పార్లమెంట్ కోఆర్డినేటర్ షెడ్మకి ఆనంద్ రావు, కౌన్సిలర్ జాఫర్ అహ్మద్, కాంగ్రెస్ సీనియర్ నాయకు లు గిమ్మ సంతోష్, భరత్ వా గ్మారే, శ్రీలేఖ ఆదివాసీ, నాగర్క ర్ శంకర్, కళ్లెం భూమారెడ్డి, బండి దేవిదాస్ చారి, దుర్గం శేఖర్, గంటుబాయి, రాజ్ మ హమ్మద్, జంగు పటేల్, ఖ య్యుమ్, ఇర్ఫాన్ ఖాన్, బూర్ల శంకరయ్య, సంజీవ్ రెడ్డి, మహి ళా నాయకులురాలు లత, ల క్ష్మి, ఉయిక ఇందిర, జుబేద, జ బీనా, సోనియా, మంథని, అ లీం, సలీం, జగదీశ్వర్‌రెడ్డి భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొ న్నారు.

## నేత్రపర్వంగా సీతారాముల కళ్యాణం

నేరడిగొండ ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి) మండలంలోని ఆయా గ్రామాలలో కుమారి,తేజాపూర్, పార్లమెంట్ అభ్యర్థి గేడం నగేష్, హాజరై కల్యాణ కార్యక్రమంలో పాల్గొని రాముల వారి దర్శనం పొందారని పేర్కొన్నారు, ఈ





వాంకిడి,నేరడిగొండ, తరణం, శబరి మాత ఆశ్రమంలో రాములోరి కల్యాణం వైభవంగా జరిగాయని శబరీ మాత భక్తులు, ఆంజనేయ స్వామి మాల ధారణ భక్తులు,ఆలయ అర్చకులు బృందం ఆధ్వర్యంలో ఉదయం 10గంటల నుంచి కల్యాణ వేడుకలు ప్రారంభమయ్యాయి.

ముందుగా హెూమం, తర్వాత ఎదుర్కోళ్లు నిర్వహించారు. మధ్యాహ్నం 2గంటల వరకు వేడుకలు జరిగాయని. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, బిజెపి కళ్యాణంలో అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యి కల్యాణమూర్తులను దర్శించుకుని తమ మొక్కులను చెల్లించుకున్నారు, అనంతరం తీర్థ ప్రసాద వితరణ, మహాన్నదానంతో కార్యక్రమాలు ముగిశాయని శబరిమాత భక్తుల ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండలం ఎంపీపీ రాథోడ్ సజన్,వీడిసి చైర్మన్ ఐలేటి రవీందర్ రెడ్డి, మహేందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ ఉప సర్పంచ్,అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మానవ హక్కుల కమిషన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా గుగ్లావత్ సురేష్ నాయక్ నియామకం

నిర్మల్ ఏప్రిల్ 17 ( ప్రజా జ్యోతి ) మానవ హక్కుల కమిషన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించబడ్డ గుగ్లావత్ సురేష్ నాయక్ నియామక పత్రాన్ని రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ ఉపాధ్యక్షులు అయిన మంగలపెల్లి హుస్సేన్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు ఈ సందర్భంగా గుగ్లావత్ సురేష్ నాయక్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో హక్కులు పొందే అధికారం మన భారత రాజ్యాంగం కల్పించిదని ప్రతి ఒక్కరు తమ తమ హక్కుల గురించి అవగాహన కలిగి ఉండాలని ఈ విధంగా దేశ సార్వభౌమాధికారాన్ని పెంపొందించాలని తెలుపుతూ తనకు ఈ బాధ్యతలు అప్పచేసిన జాతీయ మానవ హక్కుల కమిషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కి కృతజ్ఞతలు తెలిపారు.



## లంబాడ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో శ్రీరామ్నవమి భోగ్ బండారు పూజ

నిర్మల్ ఏప్రిల్ 17 ( ప్రజా జ్యోతి ) బుధవారం రోజు నిర్మల్ జిల్లా కేంద్రంలో శ్రీ జగజ్జనని జగదాంబ దేవి సంత్



సేవాలాల్ మహారాజ్ అలయం లో శ్రీ రామ్ నవమి సందర్భంగా బంజారా సోదరులు అందరూ కలిసి ఘనంగా రామ్ నవమి యొక్క భోగ్ బండార్ పూజ చేయడం జరిగింది ఈ ప్రోగ్రాం లో పాల్గొన్న నిర్మల్ జిల్లా జెఎసి జిల్లా అధ్యక్షుడు జాదవ్ అశోక్ నాయక్ . లంబాడ హక్కుల పోరాట సమితి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆర్ ఆర్ నాయక్.

## ప్రభుత్వ పథకాలే సుగుణక్కను గెలిపిస్తాయి.

**కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా చైర్మన్ బాణావత్ గోవింద నాయక్**



నిర్మల్ ఏప్రిల్ 17( ప్రజా జ్యోతి రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదల సంక్షేమం కోసం ఆయన చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలే రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో అదిలాబాద్ పార్లమెంటు అభ్యర్థి ఆత్రం సుగుణక్క గెలిపిస్తాయని నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా చైర్మన్ బాణావత్ గోవింద నాయక్ మాట్లాడుతూ ఇప్పటికే దేశవ్యాప్తంగా బిజెపి బిఆర్ఎస్ దోపిడి పాలనలో విసిగిపోయారని తెలిపారు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఇచ్చిన మాట ప్రకారం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఆరోగ్యశ్రీ మహిళలకు మహిళలక్ష పథకం రైతు భరోసా ప్రతి కుటుంబానికి 200 ఉచిత విద్యుత్ హామీలను నెరవేర్చిందని అన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థులను గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు.

## నిర్మల్ కళాకారులకు సన్మానం

నిర్మల్ ఏప్రిల్ 17 ( ప్రజా జ్యోతి ) తెలంగాణ మూవీ అండ్ టీవీ ఆర్టిస్ట్ కళాకారుల సంఘం ఆధ్వర్యంలో ఇటీవల నిర్మల్ లో ప్రదర్శించబడ్డ మూవీ మా ఊరి రాజారెడ్డి ఈ చిత్రంలో నటించిన




మరియు నిర్మాతలు ఎర్ర రవీందర్ , అయిత వెంకటరమణ లను సంఘం ఆధ్వర్యంలో టీఎన్జీవోస్ భవన్ లో ఘనంగా సన్మానించడం జరిగింది సంఘ అధ్యక్షులు చిన్నయ్య మాట్లాడుతూ స్థానిక కళాకారులతో మన నిర్మల్ చుట్టుపక్కల ప్రాంతాల లొకేషన్స్ లో తీయబడ్డ సినిమా మా ఊరి రాజ రెడ్డి మొదటి ప్రయత్నంలోనే అద్భుతంగా తీశారు ఎందరో కళాకారులు మన నిర్మల్ జిల్లాలో ఉన్నారు. ఇప్పుడు ఇప్పుడే వారి కలలకు గుర్తింపు రావడం జరుగుతుంది ఎర్ర రవీందర్ మరియు వెంకటరమణ ఇంకా మరెన్నో సినిమాలు తీయాలని వారిని కోరనైనది ఇట్టి కార్యక్రమంలో అంజన్న, ఎస్ రాజన్న ,రామ్ రమేష్, చిన్నాన్న, జున్ను అనిల్ కుమార్, టీఎన్జీవో అధ్యక్షుడు వెలుమల ప్రభాకర్ , రమణ, నరేందర్, సాయికుమార్ , లు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి వివిధ మోర్చాల నూతన అధ్యక్షుల నియమాకం

నేరడిగొండ ఏప్రిల్ 17( ప్రజా జ్యోతి): బిజెపి జిల్లా అధ్యక్షుడు ఆదేశానుసారం మండలంలోని వివిధ మోర్చాల అధ్యక్షులను నూతనంగా నియమించడం జరిగిందని బిజెపి మండల కన్వీనర్ సాబ్లె సంతోష్ సింగ్ పేర్కొన్నారు, పార్టీలో దీర్ఘకాలంగా పనిచేస్తున్న కార్యకర్తలను



దృష్టిలో ఉంచుకొని మండల ప్రధాన కార్యదర్శులుగా బంటు ప్రవీణ్, ఆకుల రాజశేఖర్, ధర్మపురి రాఘవులు,లను మండల కార్యదర్శిగా బొంతుకుల శ్రీను, దళిత మోర్చ అధ్యక్షునిగ లింగంపల్లి సురేష్, ఓబిసి మోర్చ మండల అధ్యక్షునిగ రాంగుడ్ల సురేష్, లకు నియామక పత్రాలను శ్రీరామనవమిని పురష్కరించుకొని బుధవారం బీజేపీ మండల అధ్యక్షుడు పార్టీ కార్యాలయంలో అందజేశారు. అనంతరం బాధ్యులతో ఆయన మాట్లాడుతు పార్టీలో అన్ని సామాజిక వర్గాలకు సమ ప్రాధాన్యత కల్పించామని, ప్రధాన పదవులను ఎస్సీ, ఎస్టీ,బీసీలకు కేటాయించామని పేర్కొన్నారు. అందరూ కలిసి కట్టుగా పార్టీని గ్రామా స్థాయి నుండి బలోపేతం చేయడానికి పాటుపడాలని అన్నారు, బాధ్యతలు స్వీకరించిన వివిధ మోర్చాల అధ్యక్షులు మాట్లాడుతూ మమ్మల్ని నమ్మి ఇంతటి పదవులను కట్టబెట్టినందుకు పార్టీకి విధేయులుగా ఉంటూ అహర్నిశలు బిజెపి అభివృద్ధి కోసం పాటుపడతామని, జిల్లా మండల బాధ్యులు ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా మా బాధ్యతలు నిర్వహిస్తామని జిల్లా అధ్యక్షుడు పతంగే బ్రహ్మానందం, మండల అధ్యక్షుడు సాబ్లె సంతోష్ సింగ్, లకి కృతజ్ఞతలు తెలిపారు.

## అనన్య రెడ్డిని సన్మానించిన మాజీ ఎమ్మెల్యే ఆల

దేవరకద్ర, ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి) దేవరకద్ర నియోజకవర్గం అడ్డాకుల మండలం పొన్నకల్ గ్రామానికి చెందిన దోనూరు సురేష్ రెడ్డి కూతురు దోనూరు అనన్య రెడ్డికి ఆల్ ఇండియా యూ.పీ.ఎస్ సి సివిల్స్



ఫలితాలలో మూడవ ర్యాంకు సాధించిన సందర్భంగా బుధవారం హైదరాబాద్ లోని నరేష్ రెడ్డి నివాసంలో అనన్య రెడ్డిని దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి సన్మానించి, అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు . ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా కో ఆప్షన్ సభ్యులు మహమూద్, బిఆర్ఎస్ పార్టీ దేవరకద్ర నియోజకవర్గం ప్రచార కమిటీ అధ్యక్షుడు జాజాల రాజేశ్వర్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ కృష్ణయ్య, నాయకులు విజయ కుమార్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## సీతారాముల కళ్యాణ మహోత్సవ కార్యక్రమాలలో పాల్గొన్న వంశీ చంద్ రెడ్డి

మహబూబ్ నగర్ ఏప్రిల్ 17 ( ప్రజా జ్యోతి బ్యూరో )
మహబూబ్ నగర్ పట్టణ కేంద్రంలోని బాలాజీ నగర్, కుమ్మరివాడి, వీరన్న పేట్, రైల్వే స్టేషన్ కాలనీలలోని శ్రీ ఆంజనేయస్వామి, శ్రీశ్రీశ్రీవీరాంజనేయ స్వామి, శ్రీ, సీతారాంజనేయ స్వామి, హనుమాన్ దేవాలయాలలో వైభవంగా జరిగిన సీతారాముల కళ్యాణ మహోత్సవ కార్యక్రమాలలో మహబూబ్ నగర్ ఎంపి అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## నేడు నామినేషన్ దాఖలు చేయనున్న డీకే అరుణ

మహబూబ్ నగర్ ఏప్రిల్ 11 ( ప్రజా జ్యోతి బ్యూరో )
భారతీయ జనతా పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ మహబూబ్ నగర్ పార్లమెంటు అభ్యర్థి గా గురు వారం 11:15 గంటలకు నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఉదయం ఎనిమిది గంటలకు కాటన్ మిల్ వద్ద ఉన్న వెంకటేశ్వర స్వామి టెంపుల్ లో పూజలు నిర్వహించి న అనంతరం బైక్ ర్యాలీ ద్వారా కలెక్టరేట్ చేరుకొని 11:15 నిమిషాలకు తన నామినేషన్ పత్రాలను సమర్పించనున్నారు అనంతరం అన్నపూర్ణ గార్డెన్ నుంచి క్లాక్ టవర్ వరకు బిజెపి పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహిస్తారు.



## మల్కాజిగిరిలో 'కాంగ్రెస్' విజయానికి కృషి చేయాలి: పట్నం సునీత మహేందర్ రెడ్డి పిలుపు

మల్కాజిగిరి, ఏప్రిల్ 17, (ప్రజాజ్యోతి):
మల్కాజిగిరి పార్లమెంటు నియోజక వర్గం ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని మల్కాజి గిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం ఆనంద్ బాగ్ లో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన మల్కాజి గిరి పార్లమెంట్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ఆమె ప్రారంభించారు. అనంతరం ఆమె, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, మాజీ



ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు లతో కలిసి విలేకరులతో మాట్లాడా రు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడాలంటే , రానున్న పార్లమెంట్ ఎన్ని కలలో తెలంగాణలో అత్యధిక ఎంపీ సీట్లు గెలు చుకోవాల్సిన అవసరం ఉ ందన్నారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాలను దశల వారీగా అమలు చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావడానికి ప్రతి ఒక్కరూ 'చేతి' గుర్తుకు ఓటు వేసి మల్కాజిగిరి కాంగ్రెస్ అభ్యర్థిని పట్నం సునీతా మహేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిం చాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నేత హరివర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్,ఉప్పల్ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి, కార్పొరేటర్లు ప్రేమ్ కుమా ర్, జితేంద్ర నాథ్, నాయ కులు బి బ్లాక్ అధ్యక్షుడు వెంక టేష్ యాదవ్,సతీష్ కుమార్,గుండా నిరంజన్, బి కే శ్రీనివాస్,డివిజన్ అధ్యక్షులు సంపత్ గౌడ్, వైనాల ప్రవీణ్,ఉమేష్ సింగ్, వినోద్ యాదవ్, పంజా శ్రీనివాస్ యాదవ్, పిట్ల శ్రీనివాస్, సంతోష్ రాందాస్, సత్యమూర్తి, బాబు, సత్యనారాయణ, సనాది శంకర్, కన్నె మల నాగరాజు,పిట్ల నాగరా జు, ఫారూక్,ఫరీద్ తదిత రులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా సీతారాములోరి కళ్యాణ మహోత్సవం

### -పట్టువస్త్రాలు ముత్యాల తలంబ్రాలు సమర్పించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి దంపతులు

### సీతారాముల కు ముత్యాల తలంబ్రాలు పోస్తున్న ఎమ్మెల్యే శ్రీహరి దంపతులు

### -సీతారాములను దర్శించుకుంటున్న కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చల్ల వంశీచంద్ రెడ్డి దంపతులు

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి):
శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా మక్తల్





పట్టణంలోని శ్రీ పడమటి ఆంజనేయస్వామి దేవాలయంలో వద్ద రామ్ లీలా మైదానంలో వేలాదిమంది భక్తుల మధ్య శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఆలయ ధర్మకర్త ప్రాణేషాచారి అర్చక దంపతులు శ్రీ సీతారాములోరి కళ్యాణం జరిపించగా విద్వాన్ రాఘవేంద్ర ఆచార్య,యోగేష్ వేద మంత్రోచ్చారణల మధ్య కళ్యాణ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

శ్రీ సీతారాముల కల్యాణోత్సవం సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి లలిత దంపతులు ,బికెఆర్ ఫౌండేషన్ చైర్మన్ గవినోళ్ళ బాలకృష్ణ రెడ్డి మంజుల దంపతులు, దామోదర జువెల్లర్స్ యజమాని తాళంపల్లి రమేష్ దంపతులు శ్రీ పడమటి ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బాజాబజంత్రీల మధ్య రామ్ లీలా మైదానానికి ఊరేగింపుగా పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలు తీసుకువచ్చి అర్చకులకు అందజేశారు. అదేవిధంగా కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి దంపతులు కూడా కళ్యాణ మహోత్సవానికి స్వామివారికి పట్టువస్త్రాలు ముత్యాల తలంబ్రాలు సమర్పించారు.

రామ్ లీలా మైదానం లో జరిగిన కళ్యాణ మహోత్సవం వేడుకలకు వేలాది మంది భక్తులు తరలి వచ్చి తిలకించారు .వేద పండితులు వేద మంత్రోచ్చారణల మధ్య రాముల వారి కల్యాణ వైభోగం కన్నుల పండువగా సాగింది. సందర్భోచితంగా విద్వాన్ రాఘవేంద్ర ఆచార్య రామాయణ ఇతిహాసాలను ఘట్టాలను భక్తులకు వివరించారు .రాములవారి 14 ఏళ్ళ అణ్యవాసం ఆ తరువాత పట్టాభిషేకం రాజ్య పాలన వంటి అంశాలను వివరించారు. రాముడు జన్మించిన అయోధ్య నగరంలో 500 ఏళ్ల తర్వాత రామ మందిరం నిర్మాణం పూర్తి చేసుకొని బాల రాముడు విగ్రహ ప్రతిష్టాపన వేడుకలను ఈ ఏడాది అత్యంత వైభవంగా ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా అయోధ్యలోని బాలరాముడి నుదిటి పై సూర్య కిరణాలు పడటం శుభసూచికమని అన్నారు. సుమారు నాలుగు నిమిషాల పాటు సూర్యుడి కిరణాలు బాల రాముడి నుదుటిపై భక్తులకు కనువిందు చేయడం ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందూ బంధువులకే కాకుండా ప్రపంచ మానవాళికి శుభదాయకమైన అంశమని రాఘవేంద్ర ఆచార్య పేర్కొన్నారు. రామరాజ్యమే రాబోబోతుందన్నారు .రామ రాజ్యంలో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఉంటారని ఆకాంక్షించారు. ధర్మాన్ని కాపాడండి అది మిమ్మల్ని కాపాడుతుందని ఆయన సూచించారు .ప్రతి రోజు ఎంతో శక్తివంతమైన శ్రీరామ జయ రామ జయ జయ రామ అనే 13 అక్షరాల మహా మంత్రాన్ని జపించాలని రాఘవేంద్ర ఆచార్య సూచించారు. ఆంజనేయ స్వామి దేవాలయాన్ని విధిగా సందర్శించుకోవాలని సూచించారు. దేశంలో ఎక్కడా లేని జాంబవంతుల వారిచే ప్రష్టించచబడిన శ్రీ (పశ్చిమముఖ) శ్రీ పడమటి ఆంజనేయ స్వామి దేవాలయం మక్తల్ పట్టణంలో ఉండడం అందరి అదృష్టమని అన్నారు. శ్రీరామనవమి సందర్భంగా అందరు సుభిక్షంగా ఉండాలని అందుకు శ్రీరామచంద్ర ప్రభువుల ఆశీర్వాదం ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో లో స్థానిక మాజీ ఎంపీపీ భాజపా రాష్ట్ర నాయకులు కొండయ్య ,మాజీ ఎంపీపీ చంద్రకాంత్ గౌడ్ ,మాజీ జడ్పీటీసీ జి.లక్ష్మారెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి. నరసింహ గౌడ్ , కాంగ్రెస్ నాయకులు కావలి శ్రీహరి,పారేవుల విష్ణువర్ధన్ రెడ్డి ,బోయ రవికుమార్, జి. గణేష్ కుమార్, వల్లంపల్లి లక్ష్మణ్, వాకిటి శ్యామ్ ,కావలి ఆంజనేయులు, కున్సి నాగేందర్, బోయ వెంకటేష్, బిజెపి నాయకులు బాల్చేడ్ మల్లికార్జున్, బి. రాజశేఖర్ రెడ్డి ,బిఆర్ఎస్ నాయకులు మహిపాల్ రెడ్డి ,ఆలయ మేనేజర్ శ్యాంసుందర్ చారి,అర్చకులు అరవింద చారి,సిబ్బంది కుమ్మరి శ్రీనివాస్,విహెచ్పీ నాయకులు వి.భీమ్ రెడ్డి, సత్యనారాయణ గౌడ్ ,రమేష్ తదితరులు పాల్గొన్నారు. శ్రీరామనవమి సీతారాముల కల్యాణం సందర్భంగా స్థానిక ఎస్సై వై.భాగ్యలక్ష్మీ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు. కళ్యాణోత్సవం అనంతరం సంగంబండకు చెందిన బికెఆర్ ఫౌండేషన్ చైర్మన్ గవినోళ్ళ బాలకృష్ణారెడ్డి మంజుల దంపతుల భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.

# నల్లమల్లలో అంగరంగ వైభవంగా సీతారాముల వారి కళ్యాణ మహోత్సవం

### వేదమంత్రాల మధ్య సీతారాముల కళ్యాణం: తిలకించిన ప్రజానీకం

అచ్చంపేట ఏప్రిల్ 17 ప్రజా జ్యోతి
సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని కూడా నిర్వహించడం జరిగింది అచ్చంపేట పట్టణంలో భ్రమరం ఆలయంలో ప్రధాన అర్చకులు వీరయ్య శాస్త్రి రాముల వారి కళ్యాణం వైభవంగా నిర్వహించారు ఐదు గ్రామ యువకులు గ్రామంలో మొదటి సారిగా కళ్యాణ మహోత్సవాని నిర్వహించారు ప్రజలు





అచ్చంపేట , అచ్చంపేట నియోజకవర్గం లోని నల్లమల్ల ప్రాంతంలో ఎనిమిది మండలాల్లో బుధవారం సీతారాముల కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది . ఆయా మండల కేంద్రంలో ఆంజనేయ అయ్యప్ప భ్రమరాంబ ఆలయం అదేవిధంగా వివిధ దేవాలయాల్లో రాములోరి సీతారాముల కళ్యాణం వైభవంగా నిర్వహించడం జరిగింది భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని తిలకించారు రామనూరి కళ్యాణోత్సవాల వద్ద వివిధ కమిటీల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించారు సాయంత్రం ఏడు గంటల నుంచి పల్లకి సేవ కార్యక్రమాన్ని సిరిమామహేశ్వర ఆలయంలో ఇదం ప్రసిద్ధిగాంచిన ఆలయాలలో సీతారాముల కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు సీతారాముల కళ్యాణం లో అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ జెడ్పిటిసి అనురాధ తదితర ముఖ్యమైన వక్తలు కల్యాణోత్సవంలో సీతారాములకు ఒడి బియ్యం పోయడం జరిగింది పాల్గొని పోశారు రంగాపూర్. దర్గాతాండ గ్రామాలలోని రామాలయం స్థలంలో యువకులు శ్రీను. రాజు. అనిల్. రమేష్. నాగేష్. తిరుపతయ్య. శంకర్. పందు ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఉమామహేశ్వర దేవస్థాన



వందల సంవత్సరాల తర్వాత అయోధ్యలో రాముడు కొలువు తీరిన చరిత్ర తెలుసుకున్న అత్యధిక సంఖ్యలో హాజరై రాముల వారి కళ్యాణాని తిలకించారు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ లు లోక్య నాయక్. లచ్చు నాయక్. ఇదమయ్య. భీముడు. తులసిరాం. నిఖిల్ దామోదర్. దశరథం. సురేష్. కృష్ణ. తదితరులు పాల్గొన్నారు సీతా రాముల వారి పల్లకి సేవా కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో అత్యంత వైభవంగా భక్తిశ్రద్దల మధ్య నిర్వహించడం జరిగింది కోలాటాలు భజన భక్తులు భజంత్రీలు మధ్య సేవా కార్యక్రమం నిర్వహించడం చాలా ఆనందంగా ప్రజలు తిలకించారు

## అందరిపై శ్రీరాముడి ఆశీస్సులు మెండుగా ఉండాలి

మహబూబ్ నగర్ ఏప్రిల్ 17 ( ప్రజా జ్యోతి బ్యూరో )
శ్రీరాముడి ఆశీస్సులు తెలంగాణ రాష్ట్ర ప్రజల పైన మహబూబ్ నగర్ ప్రజలపై మెండుగా ఉండాలి అని నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆకాంక్షించారు. బుధ వారం శ్రీరామ నవమిని పురస్కరించుకొని జరిగిన వేడుకల్లో భాగంగా మహబూబ్ నగర్ పట్టణంలోని పలు కాలనీలలో శ్రీ సీతారామ కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. జగదాంబకాలనీ శ్రీ రామచంద్ర రామాలయం, శ్రీనివాస కాలనీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయం, ఏనుగొండ పబ్బతి ఆంజనేయ స్వామి దేవాలయం, అప్పన్నపల్లి గణేశ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో



అయోధ్య నగర్ ఆంజనేయ స్వామి దేవాలయం లో, రాంమందిర్ చౌరస్తా లోని శ్రీ చంద్ర గురుస్వామి ఆలయంలో, రామకోటి స్థూపాలయం ఆలయంలో, వీరన్న పేటలోని పండుగ సాయన్న ఆలయంలో, కుమ్మరి వాడి ఆంజనేయ స్వామి ఆలయం, టిడి గుట్ట హనుమాన్ ఆలయంలో మరియు భూలక్ష్మి కాలనీ సభ్యులు నిర్వహించిన శ్రీ సీతారామ కళ్యాణోత్సవంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రోజు ఎంతో శుభదినం అని రాముడి చరిత్ర మన జీవితానికి అన్వయించుకొని జీవించాలన్నారు. శ్రీరాముడు ఒక రాజుగా, ఒక సోదరుడిగా, ఒక కుమారుడిగా, భర్తగా తన కర్తవ్యాన్ని ఏనాడు విస్మరించలేదని, శాంతి, సహనం ప్రేమ ఆయన చూపిన మార్గం అని, శ్రీరాముడు చూపిన మార్గంలో మనం నడవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థి మన్నె జీవన్ రెడ్డి, సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, ఎన్ పి వెంకటేష్, లక్ష్మణ్ యాదవ్, బుద్దారం సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్దలతో.. ఘనంగా శ్రీ రామనవమి వేడుకలు

మల్కాజిగిరి, ఏప్రిల్ 17, (ప్రజాజ్యోతి):
శ్రీరామ నవమి వేడుకలు బుధ వారం మల్కాజిగిరి లో అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపు కున్నారు. ఆనంద్ బాగ్ చౌరస్తాలోని వెంకటే శ్వర స్వామి దేవాలయం దగ్గర శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా



నిర్వహించారు. సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని వీక్షించేం దుకు భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చా రు. ఈ సందర్భంగా ఆల యంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమా నికి మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు,మల్కాజిగిరి పార్లమెంట్ నియోజ క వర్గం కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి హజరైనారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, నాయ కులు సతీష్ కుమార్, సంతోష్ రాందాస్, జీడి సంపత్ గౌడ్, కన్నా, కమిటీ సభ్యు లు ,భక్తులు పాల్గొన్నారు.

సఫిల్ గూడలో...




సఫిల్ గూడలోని జైన్ బాలాజీ నిలయం గ్రేటెడ్ కమ్యూనిటీలో బుధవారం సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. గ్రేటెడ్ కమ్యూనిటీకి చెందిన వందలాది మంది సభ్యులు పాల్గొని శ్రీ సీతా రాముల కళ్యాణం తిలకిం చారు. సాయంత్రం రాము లు వారి పల్లకి సేవ, సంస్కృతి సాంప్రదాయం ఉట్టిపడేలా కోలాటం, సాంస్కృతిక కార్యక్రమా లు నిర్వహించారు. చిన్నా రులు సీతారాముల వేషా ధారణలు ఆహుతులను అందరిని ఆకట్టుకున్నా రు.

## పరిపాలనలో 'శ్రీరాముడు' ఆదర్శం : మైనంపల్లి హన్మంతరావు, మాజీ ఎమ్మెల్యే

మౌలాలి, ఏప్రిల్ 17, (ప్రజాజ్యోతి): పరిపాల నలో నేటి, భావి



తరాలకు ఆదర్శప్రాయుడు 'శ్రీరామ చంద్ర మూర్తి' అని మల్కా జిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. బుధవారం ఆయన, మల్కాజిగిరి పార్లమెంట్ నియోజక వర్గం కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేంద ర్ రెడ్డి తో కలిసి మౌలాలి డివి జన్ పరిధిలోని పలు ప్రాం తాల్లో నిర్వహించిన శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్నారు. గణేష్ నగర్ లోని పెరుమాండ్ల వీరాం జనేయ స్వామి దేవాల యం,హనుమాన్ నగర్ లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహిం చిన శ్రీరామనవమి



వేడు కల్లో పాలుపంచుకున్నా రు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలో పాల్గొని స్వామి వారి తీర్ధ ప్రసాదా లు స్వీకరించారు. భక్తుల కు శ్రీ రామనవమి శు భా కాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మైనంపల్లి హన్మంతరావు మాట్లాడు తూ...శ్రీ సీతారాముల ఆశీస్సులు ప్రజలపై ఎల్ల ప్పుడూ ఉండాలని ఆకాం క్షించారు. పట్నం సునీత మహేందర్ రెడ్డి మాట్లాడు తూ..లోక కల్యాణం కోసం ఎన్నో కష్టాలకు ఓర్చిన శ్రీ సీతా రాముల పవిత్ర బంధం అజరామరమైన దన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండా లని శ్రీ సీతారామ చంద్ర మూర్తులను వేడుకున్నా నని తెలిపారు. ఈ వేడు కల్లో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మౌలా లి ఆర్యవైశ్య సంఘం అధ్య క్షుడు వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, మౌలాలి డివి జన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్,మజర్, ఫారుక్,వెంకటేష్, మంద భాస్కర్, సలీమ్, ఎల్లం తదితరులు పాల్గొ న్నారు

## శ్రీ రామ నవమి వేడుకలు



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 17(ప్రజాజ్యోతి ):** మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం కోరుకొండ పల్లె గ్రామ అభయాంజనేయ స్వామి ఆలయంలో ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు జరిగాయి, సీతా రాముల కళ్యాణం అంగరంగా వైభవంగా గ్రామస్తులు నిర్వహించారు ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షులు శ్రీ పైండ్ల శ్రీనివాసు యర్నం శ్రీరాములు పూజారులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎండ తీవ్రతతో వ్యక్తి మృతి



**కేసముద్రం ,ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి):** కేసముద్రం మండలంలోని కల్వల గ్రామానికి చెందిన కుదురుపాక అబ్బయ్య( 70) రోజు వారి పనిలో భాగంగా మంగళవారం తన వ్యవసాయ క్షేత్రంలో వరి గడ్డి కొస్తున్నాడు.ఎండ తీవ్రత కారణంగా స్పృహ కోల్పోయాడు.అతను ఇంటికి రాలేదని కుటుంబ సభ్యులు వెళ్లి చూడగా ఎండ తీవ్రంగా ఉండడం వలన తన శరీరంపై పొక్కులు పొక్కి పగిలాయి. అనంతరం కుటుంబ సభ్యులు 108 కి సమాచారం అందించడంతో వారు సంఘటన స్థలానికి చేరుకున్నారు .108 సిబ్బంది అతన్ని పరీక్షించి మృతి చెందినట్లు తెలిపారు.

## శనిగపురంలో రాములోరి కళ్యాణము



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 17(ప్రజాజ్యోతి ):** మహబూబాబాద్ జిల్లలోని శనిగపురంలో రాములవారి గుడిలో 10వ కళ్యాణం అంగరంగ వైభవం జరుపుకోవడం జరిగింది సీత రామాకల్యాణము డప్పు మేళలుతో భక్తులతో జరిగింది సీత రామ లక్ష్మణ్ ఆంజనేయ మూల విరాట్ లకు సప్త నదుల నుండి తెచ్చిన జలలతో అభిషేకం చేయడం జరిగింది అయోధ్య లో ఏవిదము కళ్యాణము జరుగునో అదేవిదంగా జరుపటం జరిగింది భద్రాచలం నుండి తాళంబ్రాలు తీసుకొని వొచ్చి కళ్యాణము చేయడం జరిగింది ఈకార్యక్రమంలో ఆలయ చైర్మన్ రాంశెట్టి వీరేందర్ కోశాధికారి చిట్టీమల్ల శ్రీను



ప్రధాన కార్యదర్శి పద్మం ఉపేంద్రమ్మ ఉపాధ్యక్షలు పద్మం చిన్న బిక్షపతి బానోత్ రమేష్ వేల్పుల విష్ణువర్ధన్ దూడ్డేల కొమురమ్మ చిట్టీమల్ల ఆకాష్ చిట్టీమల్ల యాకేష్ ఆలయ పూజారి శ్రీనివాస చారి గుగులోత్ లక్ష్మన్ మరిపాల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు

## దుర్గమ్మ గుడికి భారీ విరాళం

**కేసముద్రం, ఏప్రిల్ 17(ప్రజా జ్యోతి):** కేసముద్రం మండలం బేరువాడ గ్రామంలో బంజారా కులస్థుల ఆధ్వర్యంలో నిర్మిస్తున్న దుర్గమ్మ గుడికి 2 లక్షల 116/-రూపాయల భారీ విరాళంను కేసముద్రం మాజీ జడ్పీటీసీ బండారు పద్మ-వెంకన్న దుర్గమ్మ గుడి వద్ద నిర్వహించిన పాస్పు, కుంకుమ పూజలకు హాజరై దుర్గమ్మ తల్లి కమిటీ సభ్యులకు నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు ,కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హామీలపై ప్రశ్నించే నైతిక హక్కు బీఆర్ఎస్ కు లేదు

*కాంగ్రస్ పార్టీ జిల్లా నాయకులు పోల్నేని లింగారావు



**మొగుళ్లపల్లి, ఏప్రిల్ 17(ప్రజాజ్యోతి):** అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ ఇచ్చిన హామీలపై ప్రశ్నించే నైతిక హక్కు బీఆర్ఎస్ కు లేదని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పోల్నేని లింగారావు అన్నారు. బుధవారం అ యన విలేకరులతో మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీఆర్ ఎస్ కనుమరుగవడం ఖాయమని వ్యాఖ్యానించారు. భయపడితే రాజకీయం చేయలేమని, గత ప్రభుత్వ పాలనలో ఎన్నో నిర్భాంధా లను ఎదుర్కొన్నామన్నారు. లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధి కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించుకునేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.

# అక్రమంగా ఇసుక తరలింపు..

★ అడుగంటుతున్న భూగర్భ జలాలు ★పట్టించుకోని సంబంధిత అధికారులు



**మరిపెడ,ఏప్రిల్17(ప్రజా జ్యోతి):** మరిపెడ మండలం భూక్యతండ గ్రామపంచాయతీ పరిధిలోని తేజవత్ తండా సమీపంలోని ఆకేరు వాగు డంపింగ్ నుంచి కొందరు వ్యక్తులు నిత్యం పదుల సంఖ్యలో అక్రమంగా ఇసుక తరలిస్తున్నారు. చుట్టూర గ్రామాలైన వీరారం విస్సంపల్లి, ఉల్లేపల్లి, మరిపెడ బంగ్లా, ఎల్లంపేట తదితర గ్రామాలతో పాటు గిరిజన తండాలకు అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారు. ఒక్కో ట్రిప్పుకు రూ. 5000 వేల చొప్పున తీసుకుంటూ రెండు ట్రాక్టర్ల ద్వారా నిత్యం ఇసుకను తరలిస్తున్నారు. ఇందుకు కొందరు అధికారుల అండతోనే ఈ దందా కొనసాగిస్తున్నట్లు తెలుస్తుంది. గత రెండు నెలలుగా ఈ అక్రమ ఇసుక దందా మూడు పువ్వులు ఆరుకాయలు కొనసాగిస్తూ లక్షల రూపాయలు దండుకున్నట్లు తెలుస్తుంది. ఇసుక తరలించే ట్రాక్టర్లకు రిజిస్ట్రేషన్ నెంబర్ కూడా లేకపోవడంతో వీరి దందాకు అడ్డు అదుపు లేకుండా కొనసాగుతుంది. ఇద్దరు వ్యక్తులు రెండు నెలల నుంచి ఈ దందాకు తెరలేపినట్లుగా పలువురు చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమంగా ఇసుక తరలిస్తున్న వీరి ట్రాక్టర్లు సీజ్ చేయడంతో పాటు వీరిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆకేరు వాగు పరివాహక రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# కాంగ్రెస్ ఎన్నికల సమన్వయ కమిటీలు

**నియోజకవర్గ స్థాయి సమన్వయ కమిటీ సభ్యుడు గా గార్ల మండలం నుండి గార్ల పిఏసిఎస్ ఛైర్మెన్ వడ్లమూడి దుర్గాప్రసాద్**



**గార్ల,ఏప్రిల్ 17(ప్రజా జ్యోతి):** మహబూబాబాద్ పార్లమెంటరీ జిల్లా,అసెంబ్లీ నియోజకవర్గాలకు పార్టీ సమన్వయ కమిటీలను నియమించినట్లు ఇల్లందు నియోజక వర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య పేర్కొన్నారు. ఈ కమిటీలు మే 13న లోకసభ ఎన్నికలు ముగిసేంత వరకు పనిచేస్తాయ న్నారు. గార్ల మండలం నుండి మహబూబాబాద్ పార్లమెంటరీ ఇల్లందు అసెంబ్లీ కి అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు గా నియమించింది.పార్లమెంట్ ఎన్నికలు రానున్న తరుణంలో కమిటీల నియామకం చేపట్టింది.కాంగ్రెస్ పార్టీ లో ఉన్నట్టు వంటి ప్రముఖ నాయకులను నియమించింది.తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మరియు జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు తక్షణమే అమల్లోకి వచ్చేలా ఇల్లందు అసెంబ్లీ నియోజకవర్గ మహబూబాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గ సమన్వయ కమిటీలుగా మీరు నియమించింది. ప్రెస్ నోటు ను విడుదల చేసింది.నియోజకవర్గ స్థాయి సమన్వయ సభ్యుడు గా గార్ల మండలం నుండి గార్ల పిఏసిఎస్ ఛైర్మెన్ వడ్లమూడి దుర్గాప్రసాద్‌ను నియమించటం జరిగింది.గార్ల మండల సమన్వయ కమిటీ సభ్యులు గా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుండా వెంకట్ రెడ్డిని నియమించారు.గోపాలపురం గ్రామ పంచాయతీ నుండి గార్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధనియాకుల రామారావు ను మండల సమన్వయ కమిటీ సభ్యులు గా, మర్రిగూడెం నుండి జాటోత్ ఝాన్సీ లక్ష్మీబాయినీ సమన్వయ కమిటీ సభ్యులు, బాలాజీ తండా గ్రామ పంచాయతీ నుండి బట్టు నాగరాజు సమన్వయ కమిటీ సభ్యులు, పెద్ద కిష్ట పురం గ్రామపంచాయితీ నుండి సమన్వయ కమిటీ సభ్యుడు గా బాపనపల్లి సుందర్ నీ సమన్వయ కమిటీలను నియమించినట్లు పేర్కొన్నారు.

# బడుగుల బలహీనుల పరిరక్షణే ధ్యేయం

- పాలనలో బీజేపీ, బీఆర్ఎస్ రెండు విఫలం
- స్వార్థ ప్రయోజనాలకే ఎక్కువ ప్రాధాన్యత
- రానున్న ఎన్నికల్లో తమను గెలిపించాలి
- సీపీఐ(ఎంల్), న్యూడెమోక్రసీ మహబూబాబాద్ అభ్యర్థి మేకల మురళి కృష్ణ



**మరిపెడ,ఏప్రిల్17 (ప్రజా జ్యోతి):** బడుగు బలహీన వర్గాలను పరిరక్షిస్తూ సమసమాజ స్థాపన ఏర్పాటు అయ్యే వరకు తాము ప్రజల పక్షాన పోరాడుతామని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఓటు బ్యాంకు రాజకీయాలకు తలొగ్గ కుండా ప్రజల పక్షాన పోరాటం చేస్తున్న తమకు అవకాశమివ్వాలని సీపీఐ(ఎంల్), న్యూడెమోక్రసీ మహబూబాబాద్ అభ్యర్థి మేకల మురళి కృష్ణ కోరారు. బుధవారం ఆయన మరిపెడ మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మోడీ 10 ఏళ్ల పాలనలో దేశవ్యాప్తంగా హిందుత్వ ఫాసిస్టు శక్తులు పెరిగిపోయాయని, దళితులపైన, ఆదివాసీలపైన, మహిళలపైన, మైనారిటీలపైన దారులు, హింస పెరిగాయన్నారు. ముస్లిం, క్రిస్టియన్ తదితర మైనారిటీ మతాలకు వ్యతిరేకంగా హిందూ మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ దేశ సమైక్యతకు, లౌకిక, ప్రజాస్వామిక విధానాలకు తూట్లు పొడుస్తున్నారు. వామపక్ష తీవ్రవాదం, అర్బన్ నక్సలైట్లు వంటి ముద్రలతో మేధావులపై లౌకిక, ప్రజాస్వామిక వాదులపై, ఆలోచనా పరులపై పాశవిక నిర్బంధాన్ని అమలు చేస్తున్నారన్నారు. రాజ్యాంగ వరంగా ఏర్పడిన సంస్థలను తన చెప్పు చేతల్లో పెట్టుకుని మోడీ ప్రభుత్వం చట్ట సభలను నామమాత్రం చేస్తున్నదని, ప్రతిపక్ష రాజకీయ పార్టీల నాయకులను, ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రులను అరెస్ట్ చేయటం అప్రజాస్వామికమన్నారు. అదే విధంగా రాష్ట్రంలో గత పాలకుల నిరంకుశత్వంతో ప్రజలు విసిగి పోయారని, అక్కెరకు రాని పథకాలు పెట్టి ప్రజలను ఆర్థికంగా మరింత వెనక్కి నెట్టివేశారన్నారు. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసి తెలంగాణ ప్రజల భవిష్యత్ ను ప్రశ్నార్థకం చేశారన్నారు. ప్రాజెక్టులు, రీడిజైన్ల పేరుతు లక్షల కోట్ల అవినీతికి పాల్పడ్డారన్నారు. ప్రజల పక్షానా తామెప్పటికి పోరాడతామని, మానుకోట పార్లమెంట్ సెగ్మెంట్ పరిధి సుమారు 40 రకాల ఖనిజ నిక్షేపాలు ఉన్నాయని వాటిని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకే మోదీ బయ్యారం కర్మాగారాన్ని ప్రారంభించటం లేదన్నారు. అటవీ చట్టాలు, పీసా చట్టాలు సవరించి వాటిని కార్పోరేట్ కంపెనీలకు అనువుగా మార్చే కుట్ర జరుగుతుందని, ప్రజలు గుర్తించి ఓటుతో తమ చైతన్యాన్ని వ్యక్త పర్చాలన్నారు. సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో ప్రజలపై జరుగుతున్న అన్ని రకాల దోపిడీ, అణిచివేతలకు నిర్బందానికి వ్యతిరేకంగా పోరాడిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి హలావత్ వెంకన్న, జడ సత్యనారాయణ, తొర్రుర్ డివిజన్ కార్యదర్శి పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా సీతారాముల కళ్యాణం



మార్మోగిన శ్రీరామనామ స్మరణ

**సంగెం, ఏప్రిల్ 17,(ప్రజా జ్యోతి):** పర్వదినం పురస్కరించుకొని శ్రీరామనవమి వేడుకలను అత్యంత భక్తి శ్రద్ధలతో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం మహోత్సవం సంగెం మండలం గవిచర్ల గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో మధ్యాహ్నం 12 గంటలకు అభిజిత్ లగ్న శుభ ముహూర్తాన మంగళ వాయిద్యాలు వేదమంత్రాలు నడుమ సీతారాముల కల్యాణాన్ని కనుల పండుగగా సీతారాముల కళ్యాణం జరిగింది. సీతారాముల కల్యాణాన్ని అర్చకులు భాస్కర్ శర్మ, విద్యాసాగర్ వైభవంగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ లింగాల సరిత భాస్కర్ రెడ్డి దంపతులు, జడ్పిటిసి గూడ సుదర్శన్ రెడ్డి దంపతులు, హ నుమండ్ల నరసింహస్వామి దంపతులు స్వామివారికి నూత న పట్టు వస్త్రాలతో అభరణాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. పూల మాలలతో ప్రత్యేకంగా అర్చకులు అలంకరించారు. అనంతరం కళ్యాణ మహోత్సవంలో పాల్గొ న్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జస్టిస్ లిం గాల నరసింహారెడ్డి పాల్గొని కళ్యాణాన్ని వీక్షించారు. కళ్యా ణానికి ముందుగా ఉత్సవ విగ్రహాలను ముస్తాబు చేసి పెళ్ళి కొడుకు రామయ్యను పెళ్లికూతురు సీతమ్మవారిని కళ్యాణ వేదిక పైకి తీసుకొచ్చి కల్యాణ తంతు నిర్వహించారు. ఈ కళ్యాణాన్ని కనులారా వీక్షించేందుకు ఆలయం ప్రాంగణంలో భక్తుల కోసం చలవ పందిళ్లు ఏర్పాటు చేశారు. వారి అలంకరణని చూడడానికి రెండు కనులు చాలవు అన్నట్టుగా ఉందని భక్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేలాదిగా భక్తులు పాల్గొన్నారు. అనంతరం అన్నదానం కార్యక్రమం చేపట్టారు. అనంతరం విగ్రహామూర్తులను గ్రామంలోని అన్ని వీధులలో ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా తరలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గూడ సంపత్ రెడ్డి, మాజీ సర్పంచ్ దొనికేల రమ శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ యాకయ్య, దేవస్థానం కమిటీ సభ్యులు కొంతం యాదగిరి, గూడ వెంకటేశ్వర్లు,వజ్జ కేశవుల రాజు, బండలోజు వేదా రాణి, ముప్పు దేవేందర్, బక్కం రాజు, భక్తులు తదితరులు పాల్గొన్నారు

# పేద విలేఖరికి పెద్ద కష్టం...

★దాతల సహాయం కోసం ఎదురు చూపు...



**కేసముద్రం, ఏప్రిల్ 17(ప్రజా జ్యోతి):**

మండలం లోని కేసముద్రం విలేజ్ గ్రామానికి చెందిన గాజుల రవి ఓ పత్రికలో విలేఖరిగా కొనసాగుతున్నారు.ఈ క్రమంలో ఆయన భార్యకు ఫూడ్ పాయిజన్ సంబంధించిన సమస్య వచ్చింది. దీంతో ఆమెకు శస్త్రచికిత్స చేయించారు.మహబూబాబాద్ ప్రైవేటు హాస్పిటల్లో చికిత్స చేసిన తదనంతరం పరిస్థితి విషమించిందని మెరుగైన వైద్యం కోసం ఖమ్మం లేదా వరంగల్ తీసుకెళ్లాలని సూచించారు.వెంటనే వైద్యుల సూచనల మేరకు అదేరోజు రాత్రి ఖమ్మం సౌభాగ్య హాస్పిటల్ లో అడ్మిట్ చేయించారు.అయిన కూడా అక్కడి వైద్యానికి ఆమె రెస్పాండ్ కాలే పరిస్థితి చేజారి పోతుంది వెంటనే హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రికి తరళించండీ అని అక్కడి వైద్యులు తెలిపారు.వెంటనే హుటాహుటిన రవి హైదరాబాద్ నిమ్స్ కు చేరారు.రవి కుటుంబం చాలా నిరుపెద కుటుంబం గతంలో అతను గుండె సంబంధిత వ్యాధితో బాధపడి చావు దగ్గరకు వెళ్ళి వచ్చాడు. ఆ సందర్భంలో సుమారు గా మూడు నుంచి నాలుగు లక్షల మేర వైద్యానికి ఖర్చు అయింది.ప్రస్తుతం తన భార్య పరిస్థితి కూడా ఇలానే ఉంది.

కావున దాతలు ముం దుకు వచ్చి ఆ పేద కుంటుంబానికి ఎంతోకొంత ఆర్థిక సహాయం అందించి అండగా నిలబడాలని విజ్ఞప్తి చేస్తు న్నారు.

**గాజుల రవి.....9052411124** ఈ నెంబర్ గాజు ల రవిది ఈ నెంబర్,ఫోన్ పే ద్వారా తమ సహకారాన్ని అందించాలని కోరుతున్నారు

## చల్లా ధర్మారెడ్డి దంపతుల చేతుల మీదుగా శ్రీరాముని కళ్యాణం



**శాయంపేట ఏప్రిల్ 17 ప్రజా జ్యోతి:** పరకాల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి జ్యోతి చేతుల మీదుగా మండలంలోని ప్రగతి సింగారం గ్రామంలో శ్రీరామ నవమి పురస్కరించుకొని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయ ఆవరణలో ఘనంగా నిర్వహించారు.ఈ కళ్యాణ మహోత్సవంలో చల్లా ధర్మారెడ్డి జ్యోతి దంపతులు పాల్గొని స్వామి వారికి అమ్మవారికి పట్టువస్త్రాలు,తలంబ్రాలు సమర్పించారు.అనంతరం కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికీ శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపారు.ఆ స్వామి వారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు.స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు.వచ్చే బ్రహ్మోత్సవాలు కూడా గ్రామస్తుల సహకారంతో వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు.ఈ కళ్యాణ మహోత్సవం ఇంత వైభవంగా నిర్వహించడానికి సహకరించిన కృషిచేసిన గ్రామస్థులకు,నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా దేవాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం



**వెంకటాపురం ఏప్రిల్ 17 (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపురం మండలం బుధవారం శ్రీరామనవమి సందర్భంగా మండల వ్యాప్తంగా గ్రామ గ్రామాన శ్రీరామ భక్తులు మందిరాలను విద్యుత్ దీపాలతో బహు సుందరంగా అలంకరించి తాటాకు చలువ పందిళ్ళు వేసి సీతమ్మ,రామయ్య విగ్రహాలను పట్టు వస్త్రాలతో అలంకరించి అయోధ్య,భద్రాచలంలో ఏ విధంగా అయితే వేద పండితు మంత్రోచ్ఛరణల మధ్య మేళా తాళాలు మంగళ వాయిద్యాలతో నిర్వహిస్తారో అదేవిధంగా శాస్త్రోక్తంగా శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని ముత్యాల తలంబ్రాలతో కళ్యాణ ఘట్టాన్ని ఘనంగా నిర్వహించారు.సీతారాముల నామస్మరణతో కళ్యాణ మండపాలు మారుమ్రోగాయి స్వామివారి కల్యాణానికి వచ్చిన భక్తులు సీతారాముల కళ్యాణాన్ని కనులారా తిలకించి తీర్థ ప్రసాదాలను స్వీకరించి మురిసిపోయారు.కళ్యాణానికి వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు తీవ్రమైన ఎండలను దృష్టిలో ఉంచుకొని మంచినీటి సదుపాయం,భోజన వసతి కల్పించారు.జగదభి రామని కళ్యాణ వేడుకను వీక్షించడానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీరామనవమి కళ్యాణం



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 17(ప్రజాజ్యోతి ):** మహబూబాబాద్ పట్టణంలోని రామచంద్రపురంలో గల శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో నిర్వహించిన శ్రీ సీతారామచంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి కౌన్సిలార్సులు దండేబోయిన వెంకన్న , పోతురాజు రాజు డౌలగర్ శంకర్ కార్పురపు గోపి తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా శ్రీ సీతారాముల కళ్యాణం..

**మరిపెడ,ఏప్రిల్17 (ప్రజా జ్యోతి):** రామ చరిత ఎంత విన్న ఎంతో రమణీయంగా ఉంటుందని, సీతారామచంద్రుల కల్యాణ క్రతువు గ్రామస్తులందరి సమక్షంలో అంగరంగ వైభవోపేతంగా జరగటం సంతోషంగా ఉందని ప్రముఖ వ్యాపార వేత్త తవిసి వీరభద్రం అన్నారు. శ్రీరామ నవమిని పురస్కరించుకుని మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని ఉల్లేపల్లి గ్రామంలో సీతారామాలయంలో కల్యాణ క్రతువు కృష్ణ మూర్తి ఆధ్వర్యంలో బుధవారం కన్నుల పండువగా జరిగింది. ఈ కల్యాణ క్రతువులో మాజీ సర్పంచ్ దంపతులు చిర్రబోయిన ప్రభాకర్ సునీత, తవిసి వీరభద్రం సుజాత దంపతులు కల్యాణ తంతు జరిపించారు.

**1000మందికి మహాన్నదానం..:** శ్రీరామ నవమి సందర్భంగా సీతారాముల కల్యాణ క్రతువు అనంతరం ప్రముఖ వ్యాపారవేత్త తవిసి వీరభద్రం సుజాత దంపతుల ఆధ్వర్యంలో సుమారు 1000మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాలకు భక్తులు, చుట్టుపక్కల తండాలు, గ్రామాల నుంచి వందలాదిగా ప్రజలు తరలి వచ్చారు. ఆయా కార్యక్రమాల్లో ప్రముఖ న్యాయవాది పింగలి నాగేశ్వర్ రావు మంజుల దంపతులు, ఉపసర్పంచ్ గుండా సునీత వీరన్న, గ్రామ పెద్దలు మద్దోజు వెంకన్న, చలమల్ల శ్రీనివాస్ రెడ్డి, పెద్దబోయిన శ్రీను, అలువాల వెంకన్న, మోర వెంకన్నలు, రాచమల్ల సత్యనారాయణ, బొడ్డు వెంకన్న, మోర రమేష్, చిర్రబోయిన విజయ్, సోమ సత్యం, లక్ష్మినారాయణ, భద్రయ్య, గోవర్ధన్, వంకాయలపాటి తిరుమలరావు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కనుల పండువగా సీతారాముల కల్యాణోత్సవం

**రెండవ భద్రాద్రిగా ప్రఖ్యాతి గాంచిన తమ్మరకు పోటెత్తిన భక్తజనం**

కోదాడ టౌన్ ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి)
రెండవ భద్రాద్రిగా ప్రఖ్యాతి గాంచిన తమ్మరలో శ్రీరామనవమి సందర్భంగా బుధవారం సీతారాముల



కళ్యాణోత్సవం కనుల పండువగ నిర్వహించారు. ఎదుర్కోలు ఉత్సవాన్ని వైభవంగా జరిపి ఆలయ ప్రాంగణంలో ఆకర్షణీయంగా తీర్చిదిద్దిన కల్యాణ మండపంలో ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా తీసుకువచ్చిహాఆలయ అర్చకులు వేద పండితులు స్వామివార్ల కళ్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ సంప్రదాయం ప్రకారం కత్రం వంశీయులు స్వామివార్లకు తలంబ్రాలు, పట్టు వస్త్రాలను సమర్పించారు.కాగా కోదాడ పట్టణ ప్రముఖులు స్వామివారి కల్యాణోత్సవం లో పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు బత్తినేని. వేణుగోపాలరావు ప్రముఖులనుహాశాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు కళ్యాణ మహోత్సవాన్ని తిలకించి దేవాలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

## సీతారాముల వారికి నూతన పట్టు వస్త్రాలంకరణ అందజేసిన శానంపూడి సైదిరెడ్డి

- **బిజెపి పార్టీ అత్యధిక మెజార్టీతో గెలవాలని ప్రత్యేక పూజలు**
- **ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపిన శానంపూడి సైదిరెడ్డి**

దేవరకొండ ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి )
బిజెపి నల్గొండ జిల్లా పార్లమెంటు అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి అయోధ్య రామ మందిర నిర్మాణం శ్రీ బాల రాముని ప్రతిష్ట తర్వాత మొదటి శ్రీరామనవమి సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో దేవరకొండ పట్టణ పురోహితులు శ్రీ ఆంజనేయులు శర్మ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నటువంటి సీతారాముల కళ్యాణం మహోత్సవానికి నూతన పట్టు



వస్త్రాలు భారతీయ జనతా పార్టీ దేవరకొండ పట్టణ శాఖ ఆధ్వర్యంలో సమర్పించడం జరిగింది. ఇట్టి నూతన పట్టు వస్త్రాలు నల్గొండ జిల్లా పార్లమెంటు అభ్యర్థి సానంపూడి సైదిరెడ్డి బహుకరించడం జరిగింది. రాముల వారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆరోగ్యంగా సుఖశాంతులతో ఉండాలని వర్షాలు అధికంగా పడి రైతులు ఆనందంగా పాడి పంటలతో వర్ధిల్లాలని ఆ దేవుని ప్రార్థించాను అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి సురేష్ జిల్లా కార్యదర్శి వస్కుల సుధాకర్ ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నేతాల వెంకటేష్ పట్టణ ప్రధాన కార్యదర్శి జల్దా భాస్కర్ పట్టణ ఉపాధ్యక్షులు ఇడం గంజి హరి కార్యదర్శులు గీతా రాణి అప్పం అజయ్ యువ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు పొలగోని గణేష్ భక్తుల గోపి తదితర బిజెపి కార్యకర్తలుపాల్గొనడం జరిగింది.

## ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాజ్యపాలన చేసిన శ్రీరాముడు ఆదర్శ పరిపాలకుడు

**-అన్యోన్య దాంపత్యానికి పుణ్యదంపతులైన సీతారాములు ఆదర్శనీయులు**

దేవరకొండ ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి )
ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాజ్యపాలన చేసిన శ్రీరాముడు ఆదర్శ పరిపాలకుడు అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.బుధవారం శ్రీ రామ నవమి సందర్భంగా దేవరకొండ మండలం ఇద్దంపల్లి గ్రామంలో సీతారామచంద్రుల కళ్యాణ మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... అన్యోన్య దాంపత్యానికి పుణ్యదంపతులైన సీతారాములు ఆదర్శనీయులు అని అన్నారు. ఆ సీతారాముల కరుణకటాక్షాలు రాష్ట్ర ప్రజలపై ఉండాలని, పాడిపంటలతో రాష్ట్రం సుభిక్షంగా వెలుగొందేలా, ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించేలా భద్రాద్రి సీతారామచంద్రులను దీవించాలని ఆయన ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో మాల్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,ధర్మ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,నూతనగంటి రఘు,ఉదయ్ , తదితరులు పాల్గొన్నారు.



# దైవచింతనతో మానసిక ప్రశాంతత

**గ్రామంలో తోరణ(ఆర్చ్ )నిర్మాణం అభినందనీయం**

తుంగతుర్తి ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి)
దైవచింతన తో మానసిక ప్రశాంతత లభిస్తుందని, గ్రామీణ ప్రాంతాల్లో ఆలయ నిర్మాణం వల్ల ప్రజల్లో భక్తి భావాలు పెంపొందుతాయని, ఆర్యవైశ్య సంఘం సీనియర్ నాయకులు ఓరుగంటి సత్యనారాయణ అన్నారు. మండల పరిధిలోని వెంపటి గ్రామంలో శ్రీ గణేష శ్రీ సీతారామ (పట్టాభిషేక )సతీ సమేత శ్రీ ఉమామహేశ్వర సమేత దేవాలయ తోరణ(ఆర్చ్) నిర్మాణం వెంపటి గ్రామ వాస్తవ్యుడైన తల్లాడ వెంకట నరసయ్య-లక్ష్మమ్మ ల జ్ఞాపకార్థం వారి కుమారుడు తల్లాడ నారాయణ-ధనలక్ష్మి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో 6 లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన తోరణాన్ని బుధవారం ఆర్యవైశ్య సంఘం సభ్యులు గ్రామస్తుల సమక్షంలో తల్లాడ నారాయణ చేతుల మీదుగా శాస్త్రోక్తంగ ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... గ్రామంలో తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సేవ కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. అనంతరం తల్లాడ నారాయణ మాట్లాడుతూ... సృష్టికి మూలం అమ్మానాన్నలు... అలాంటి తల్లిదండ్రుల పేరు మీద నేను పుట్టి పెరిగిన నా గ్రామానికి నాకు ఉన్నంతలో దైవచింతనతో, దేవుడి కృపతో తోరణాన్ని నిర్మించడం నా అదృష్టంగా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు ఓరుగంటి శ్రీనివాస్, సీనియర్ నాయకులు తాటికొండ సీతయ్య, బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకురాలు దాయం ఝాన్సీ రాజిరెడ్డి, అబ్బ గాని



సత్యనారాయణ, మూల సుధాకర్ రెడ్డి, సగ్గం నరసయ్య,తునికి సాయిలు, ఈగ దయాకర్,ఈగ నాగన్న, తల్లాడ సురేష్, శ్రీను, శేఖర్, రమేష్, సంజీవరెడ్డి, కటికిరెడ్డి వెంకన్న, కొండ వెంకన్న, రాజయ్య, తో పాటు ఆర్యవైశ్య సంఘం సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన ఘనంగా రాములోరి కళ్యాణ వేడుకలు

**తుంగతుర్తిలో పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించిన రాం రెడ్డి దామోదర్ రెడ్డి**

తుంగతుర్తి ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి)
మండల వ్యాప్తంగా శ్రీరామ నవమి వేడుకలను బుధవారం భక్తులు ఎంతో వైభవోపేతంగా నిర్వహించారు. ముఖ్యంగా శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకుని రామాలయాల్లో వేద మంత్రోచ్ఛరణల మధ్య కన్నులపండువగా రాములోరి కల్యాణం జరిపారు. ఒక్కరోజు ముందుగానే ఆల యాలను విద్యుత్‌కాంతులతో ముస్తాబు చేసిన ఆలయ కమిటీ సభ్యులు సీతారాముల కల్యాణానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ ఏర్పాట్లలో భాగంగా సీతాసమేతుడైన శ్రీరామచంద్రున్ని ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా ఆలయాలకు తీసుకొచ్చారు. రాములూరి కళ్యాణన్ని తిలకించడానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మాజీ మంత్రి ఏఐసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు రాం రెడ్డి దామోదర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు సర్వోత్తమ్ రెడ్డి హాజరై స్వామివారి తలంబ్రాలు పట్టు వస్త్రాలు సమర్పించగా ఆలయ అర్చకులు కాటూరి రామాచార్యులు, శేషు శర్మ ఆధ్వర్యంలో భాజా భజంత్రీలు, వేదమంత్రాలు, ముత్యాల తలంబ్రాలతో సీతారాముల కల్యాణాన్ని ఎంతో కమనీయంగా నిర్వహించారు. ఇటు మండల కేంద్రంతోపాటు, గ్రామాల్లో భక్తులు పెద్దఎత్తున రాములోరి కల్యాణాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు సీతారాముల వారికి పట్టువస్త్రాలు సమర్పించారు.



ఈ వేడుకలను తిలకించేందుకు భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు. అనంతరం నిర్వహించి న అన్నదానంలో భక్తులు పెద్దఎత్తున పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. దీంతో పట్టణం, గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం చోటు చేసుకుంది. ఈ సందర్భంగా దామోదర్ రెడ్డి మాట్లాడుతూ.. సమస్యలు, సంక్షోభాలు ఎదురైనప్పుడు వాటికి భయపడి పారిపోకుండా ఎలా విజయాలు సాధించవోచ్చో శ్రీరాముడు లోకానికి చాటి చెప్పారన్నారు. జగత్తుకు కళ్యాణ సంస్కృతిని నేర్పిన జంట శ్రీరాముల జంట అని అన్నారు. శ్రీరాముని దయవల్ల ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్దన్, ఓరుగంటి సత్యనారాయణ, సంకినేని గోవర్ధన్ రావు, మాధవరావు,పెద్ద బోయిన అజయ్, రాంబాబు యాదవ్, కొండరాజు, గంగరాజు నరేష్,రంజిత్, సైదులు, సరస్వతి, జయ, నరసయ్య , మహిళా భక్తులు పాల్గొనగా గ్రామాల్లో ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆర్గానిక్ బెల్లం ఉపయోగించి పానకం పంపిణీ

కోదాడ టౌన్ ఏప్రిల్ 17( ప్రజా జ్యోతి)
కోదాడ మండల పరిధిలోని రేడ్లకుంట గ్రామంలో శ్రీరామాంజనేయ యూత్ ఆధ్వర్యంలో ఆర్గానిక్ బెల్లం ఉపయోగించి పానకం భక్తులకు పంపిణీ చేశారు. గ్రామంలో శ్రీరామనవమి పండుగ సందర్భంగా శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం



ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్గానిక్ బెల్లం ఉపయోగించి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. పానకాన్ని పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గంగవరపు లక్ష్మణరావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పానకాన్ని ప్రతి సంవత్సరం భక్తులకు స్వతహాగా బాటిల్స్ తో పానకం భక్తులకు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. సుమారు 30 వేల వరకు నగదుతో ఖర్చు చేసి పానకాన్ని తయారు చేసినట్లు యూత్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సాంఘిక సంక్షేమ గురుకులాల్లో నిర్లక్ష్యం వహిస్తున్న ఆర్ సి ఓ రజిని ని విధుల నుండి తొలగించాలి ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ డిమాండ్

భువనగిరి,ఏప్రిల్ 17 (ప్రజాజ్యోతి)
యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఉన్న సాంఘిక సంక్షేమ గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ వల్ల 20 మంది విద్యార్థులకు,వాంతులు విరోచనాలు,రావడం జరిగింది. అందులో కొంతమంది విద్యార్థులకు సీరియస్ గా ఉ న్న,పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తీసుకోవాలని పాఠశాల ముందు ఎస్ ఎఫ్ ఐ విద్యార్థి,సంఘం ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు చింతల శివ,రాజు,మాట్లాడుతూ గత వారం రోజుల క్రితం కలుషిత ఆహారం తిన్న విద్యార్థులు అస్వస్థత కు గురి అయ్యారు. ఇప్పటివరకు వారిని పట్టించు కున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేసారు. ఒక వేల పాఠశాల యాజమాన్యం పట్టించుకుంటే,ఈరోజు విద్యార్థి చికిత్స పొందుతూ మరణిం చకుండా ఉండే వాడని ఘాటుగా,విమర్శించారు. ఇప్పటికైనా,సంక్షేమ పాఠశాల జిల్లా,యంత్రాంగం,మరియు జిల్లా,కలెక్టర్ స్పందించి చనిపో యిన విద్యార్థి కుటుంబానికి ఎక్స్



గ్రేషియా చెల్లించి వారిలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు.అదే విధంగా విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించాలని అన్నారు. అలాగే బాధ్యులపై చర్యలు తీసుకొని ఆర్సీ ఎం ను విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేసారు.ఇటువంటి సంఘటన లు పునరావృతం అవుతే ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు తప్పవని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా,సహాయ కార్యదర్శి ఈర్ల రాహుల్,జిల్లా కమిటీ సభ్యులు పుట్టల,ఉదయ్ ,తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## స్పారోజ్ యూత్ ఆధ్వర్యంలో లో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు.

కోదాడ టౌన్ ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి)
కోదాడ పట్టణంలోని 12వ వార్డు శ్రీనివాస నగర్ లో శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణం కనుల పండువగ నిర్వహించారు. సుందరంగా తీర్చిదిద్దిన వేదికపై ఉత్సవ మూర్తుల విగ్రహాలను ఊరేగింపుగా తీసుకువచ్చి వేద పండితులు స్వామి వార్ల కళ్యాణాన్ని వైభవంగా



నిర్వహించారు.హాకమిటీ సభ్యులు స్వామివారి కల్యాణాన్ని చూసేందుకు తరలివచ్చిన భక్తులకు ప్రసాదాలను, పానకాన్ని పంపిణీ చేశారు. అనంతరం భక్తుల కొరకు ఏర్పాటు చేసిన అన్నదానాన్ని పిసిసి డెలిగేట్ చింతకుంట్ల. లక్ష్మీనారాయణ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ గుండుపనేని. నాగేశ్వరరావు,వంగవీటి. రామారావు,కాటంరెడ్డి. ప్రసాద్ రెడ్డి,అంబడీ కర్ర. వెంకటేష్,అక్షయ, తేజ,కత్తి. రాజేష్,శివ కోటి సాయి,నరేష్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## మళ్లీ బిజెపి వస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తుంది

**కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ గెలుపుకు కృషి చేయాలి**



తుంగతుర్తి ఏప్రిల్ 17 ( ప్రజా జ్యోతి)
దేశ ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హెూం మంత్రి అమిత్ షా, ఆర్ఎస్ఎస్ కలిసి ఈ దేశ ప్రజాస్వామ్యంపై కుట్రలు చేస్తున్నాయని, కేంద్రంలో మరోసారి బిజెపి అధికారంలోకి వస్తే భారత రాజ్యాంగాన్ని మార్చే ప్రమాదం ఉందని కాంగ్రెస్ పార్టీ తుంగతుర్తి మండల ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి 400 స్థానాలు గెలుస్తుందని చెప్పడం హాస్యాస్పదమని ఎద్దేవ చేశారు. బిజెపి ప్రభుత్వం ఎన్ని కుయుక్తులు చేసినా 190 నుండి 200 స్థానాల కంటే ఎక్కువ గెలిచే అవకాశం లేదని సర్వేలు చెబుతున్నప్పటికీ వీళ్లు చంకలు గుద్దుకోవడం వారి రాజకీయ కుట్రలకు నిదర్శనమని అన్నారు. ఈ దేశంలో గతి 10 సంవత్సరాల్లో మోడీ చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలన్నారు. మతం పేరుతో రాజకీయాలు చేసే బిజెపిని ఎన్నికల్లో ఓడించి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను జలగల్ల పీల్చి పిప్పుచేసి రాష్ట్రాన్ని అప్పలపాలు చేసిందని వచ్చే ఎన్నికల్లో ఈ రెండు పార్టీల అభ్యర్థులను ఓడించి భువనగిరి పార్లమెంటు నుండి క్రమశిక్షణ కలిగినటువంటి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యువజన కాంగ్రెస్ నుండి అంచలంచెలుగా ఏదైనా చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## స్వర్ణ భారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో చెరకు రసం పంపిణీ

కోదాడ టౌన్ ఏప్రిల్ 17( ప్రజా జ్యోతి)
కోదాడ పట్టణంలోని స్థానిక రంగా థియేటర్ చౌరస్తాలో స్వర్ణ భారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన హైటెక్ చలివేంద్రం వద్ద బుధవారం శ్రీరామనవమి సందర్భంగా మండుటెండలో పాదచారులకు దాతల సహకారంతో చల్లటి చెరుకు రసం ను ట్రస్ట్ గౌరవ సలహాదారులు పైడిమర్రి. సత్తిబాబు, అధ్యక్షులు గాదంశెట్టి. శ్రీనివాసరావు, దాతలు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీతారామచంద్రస్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని తాము చేపట్టే సామాజిక సేవకుహాదాతలు ముందుకు వచ్చి చేయూతనందించడం అభినందనీయం అన్నారు.200 లీటర్ల చెరుకు రసం ను వెయ్యి మందికి పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చెరకు రసం దాత వెంకటేశ్వర నేచురల్స్ బెంద్రా.వెంకటేశ్వర్లు,ట్రస్ట్ కోశాధికారి ఇరుకుల్లా. చెన్నకేశవరావు, సాంబశివరావు, పైడిమర్రి. రామారావు, వెంపాటి.పద్మ, మధు, హైమావతి, నాగేశ్వరరావు, నరేందర్, గుడు గుంట్ల. సాయి, వంగవీటి. రంగారావు,తదితరులు పాల్గొన్నారు.



## నేడు పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలివేత

కోదాడ టౌన్ ఏప్రిల్ 17( ప్రజా జ్యోతి)
కోదాడ మండల పరిధిలోని 33/11కేవి దొరకుంట సబ్ స్టేషన్ కు వచ్చే నల్లబండ గూడెం లైన్ల కు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలు నరికివేత మరమత్తుల కారణంగా చిమిర్యాల , దొరకుంట గ్రామాల్లో గురువారం ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ రూరల్ ఏఈ ఆర్ శ్రీనివాసరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయా గ్రామాల వినియోగదారులు విద్యుత్ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

## దేవరకొండ లో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు..

**ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే బాలు నాయక్....**

దేవరకొండ, ఏప్రిల్ 17(ప్రజా జ్యోతి)
దేవరకొండ పట్టణ కేంద్రంలోని పలు బస్తీలో నిర్వహించిన శ్రీ రామనవమి సందర్భంగా శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని, వేద పండితుల ఆశీర్వాదం తీసుకోని, ప్రత్యేక పూజలో దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ పాల్గొన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజలందరూ ఆ సీతారాముల వారి ఆశీస్సులతో సుభిక్షంగా ఉండాలని పాడిపంటలతో రైతులు ఆనందంగా వర్ధిల్లాలని అందుకే ప్రత్యేక పూజలు నిర్వహించాలని తెలిపారు పలు బస్తీ ఆలయ కమిటీ వారు ఎమ్మెల్యే ని శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా స్వామి వారి దివ్వెనలు దేవరకొండ ప్రజలపై ఉండాలని ఎమ్మెల్యే కోరారు.
ఈ కార్యక్రమంలో ఆల్లంపల్లి నర్సింహా, డా.దూదిపాల వేణుధర్ రెడ్డి, జాల నరసింహ రెడ్డి, సిరాజ్ ఖాన్, ముక్కమల్ల వెంకటయ్య, జాన్ యాదవ్, సిరాందాసు కృష్ణయ్య, దేవేందర్ నాయక్, పున్న వెంకటేశ్వర్లు, కిన్నెర హరికృష్ణ, పొన్నెబోయిన సైదులు, చిత్రం ప్రదీప్, గాజుల మురళీ, తదితరులు పాల్గొన్నారు.



## పూర్ణచందర్‌రావు ప్రెస్‌మీట్‌లో చేసినవి తప్పుడు ఆరోపణలు
# ఖండించిన చింరాజ్పల్లి మాజీ సర్పంచ్ తోట గణేష్



ప్రజాజ్యోతి, నందిపేట్. నందిపేట్ మండలం చింరాజ్ పల్లి గ్రామ శివారులోని తమ భూమిని సోదల రాజు కబ్జా చేశాడని చిమ్రజ్ పల్లి గ్రామానికి చెందిన పూర్ణచందర్ రావు చేసిన ఆరోపణ పూర్తిగా అవాస్తవం అని చింరాజ్ పల్లి గ్రామ మాజీ సర్పంచ్ తోట గణేశ్ బుధవారం ఖండించారు. తాను ఇప్పటి వరకు ఎలాంటి గొడవకు గాని అతని జోలికి గాని వెళ్లలేదని ఆయన తెలిపారు. తనది ఎలాంటి ప్రమేయం లేకున్నా సోడా రాజుతో జత కడుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంకో సారి తన పేరు తీసి తన పరువు తిస్తే పరువు నష్టం దావా వేస్తానని హెచ్చరించారు. తమ కుటుంబీకులకు ప్రభుత్వం ఇచ్చిన భూమి తోట సురేష్ పేరున 56/1/110 గల సర్వే నంబర్ లో 2.20 ఉంది అట్టి భూమిలో మాత్రమే తాము వెళ్తున్నాము తప్ప సోడా రాజు కు తమాకు ఎలాంటి సంబందం లేదని వివరించారు. ప్రభుత్వ రికార్డ్ లు తనిఖీ చేస్తే పూర్ణ చంద్రరావు చేసిన భూ కబ్జా బాగోతలు బయటకు వస్తాయని తెలిపారు. ఇట్టి విషయం లో అధికారులు జోక్యం చేసుకోవాలని మాజీ సర్పంచ్ కోరారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కుటుంబ సభ్యులందరి పేరున పట్టాలు చేయించుకుని ఇప్పుడు గొడవలకు వస్తున్నడాని మీడియా కు తెలిపారు. గత ఇరవై సంవత్సరాల నుండి తోట గణేష్ కుటుంబ సభ్యుల పేరున గల అదంగాళ్ పహాని కాపీలను విలేకర్ల ముందు చూయించాడు.

## అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలు



రుద్రూర్, ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి) : రుద్రూర్ మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లోని రామాలయాలల్లో బుధవారం శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. రుద్రూర్ గ్రామంలోని శ్రీ రామాలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలు కన్నుల పండువగా కొనసాగాయి. హనుమాన్ స్వాములు శ్రీ సీతారాముల ఉత్సవ విగ్రహాలను రామాలయానికి తీసుకోచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీ ఆంజనేయ స్వామి వేషధారణతో గ్రామంలోని ప్రధాన వీధుల గుండా హనుమాన్ స్వాములు భజనలతో శోభయాత్ర నిర్వహించారు. అనంతరం ఆలయాల వద్ద ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి మల్లేష్, హనుమాన్ స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలు



రెంజల్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 17 : రెంజల్ మండలంలోని కందకుర్తి, నీలా క్యాంపు, రెంజల్, బాగేపల్లి, వీరన్న గుట్ట, తాడి బిలోలి, సాతాపూర్ గ్రామాలలో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవ వేడుకలను ఘనంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. బుధవారం ఉదయం నుండి ఆలయాల వద్ద పుష్ప అలంకరణలతో, దేదీప్యమానంగా విద్యుత్ దీపాలతో అలంకరణ చేసి, శ్రీరాముని జన్మదినంతో ప్రారంభం చేసుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించి సీతారాముల కల్యాణ మహోత్సవ వేడుకలను భాజా భజంత్రీలు వేద పండితుల మంత్రోచ్చారణ నడుమ కళ్యాణాన్ని కమనీయంగా జరిపించారు. అనంతరం భక్తుల సౌకర్యార్థం మేరకు అన్న ప్రసాదారణ వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. బాగేపల్లి లో బాగేపల్లి గ్రామంలో నూతనంగా ఆలయ ప్రతిష్టాపన చేసుకున్న సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని కమనీయంగా జరిపించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచులు రమేష్ కుమార్, పాముల సాయిలు, వెలమల సునీత నరసయ్య, లలిత రాఘవేందర్, గ్రామ పెద్దలు సాయిబాబా గౌడ్, గోపాల్, సాయ గౌడ్, సురేందర్ గౌడ్, గోపి, యోగేష్, అబ్బయ్య, పోశెట్టి, సాయిలు, రాములు మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా రాములోరి కళ్యాణ మహోత్సవం





సిరికొండ, ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి) మండలంలోని చిన్న వాల్గోట్, కొండూరు, తాళ్ల రామడుగు, కొండాపూర్, మైలారం, గడ్కోల్, చీమనుపల్లి ,న్యావనంది తదితర గ్రామాలలో బుధవారం శ్రీ సీతా సమేత రాముల వారి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా సీతాదేవిని ఊరేగింపుతో తీసుకుని వెళ్లి మందిరంలో రాముల వారి పక్కన కూర్చోబెట్టారు అనంతరం వేద పండితుల మధ్యన రాములవారి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా రామడుగు గ్రామంలో రామాలయం శాశ్వత చెర్మెన్ బచ్చు పురుషోత్తం గుప్త ఆధ్వర్యంలో రాములవారి కల్యాణం కనుల పండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయ స్వామి మాలధారణ భక్తులు, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, మహిళలు .గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీలో చేరికలు



కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 17 బుధవారం కామారెడ్డి నియోజకవర్గం గార్గుల్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రవితేజ గౌడ్, సింగల్ విండో వైస్ చైర్మన్ శంకర్ గౌడ్, మాజీ వార్డు సభ్యులు, విద్య కమిటీ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరటం జరిగింది. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి షబ్బీర్ అలీ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ శెట్కార్ ని భారీ మెజారిటీతో గెలిపిస్తామని వారు తెలిపారు.

## పిట్లం రామాలయంలో శ్రీరామ నవమి వేడుకలు



పిట్లం ప్రజా జ్యోతి ఏప్రిల్ 17 కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలో బుధవారం శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక రామాలయంలో శ్రీ సీతారాముల వారికి ప్రత్యేక నిర్వహించారు మహిళలు భక్తులు శ్రీరామునిజన్మదినా వేడుకల్లో పాల్గొని నిర్వహించిన సీతారాముల కల్యాణోత్సవం తిలకరించారు. భక్తులకు మహా అన్నదాన ప్రసాదాన్ని పంపిణీ చేశారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావడంతో ఆలయ ప్రాంగణం రామ నామంతో మార్మోగిపోయింది.



## గ్రంథాలయానికి నీటి సౌకర్యం



రుద్రూర్, ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి) : రుద్రూర్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన గ్రంథాలయ భవనాన్ని వినియోగంలోకి తీసుకురావడానికి బుధవారం బోర్ ను వేయించారు. నిరుద్యోగులకు, ఉద్యోగాన్వేషణలో ఉన్న వారి కోసం సుమారు రూ. 32 లక్షలతో నిర్మించిన గ్రంథాలయంలో నీటి వసతి లేకపోవడం వల్ల ఎనిమిది నెలలుగా నిరుపయోగంగా ఉంది. ఈ సమస్యను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇందూర్ చంద్రశేఖర్ ఇటీవల ఏనుగు రవీందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయన అధికారులను సంప్రదించి బోరును వేయించారు. మిగిలిన పనులు పూర్తిచేసి త్వరగా నూతన భవనం అందుబాటులోకి తీసుకురావాలని పాఠకులు, నిరుద్యోగులు కోరుతున్నారు.

## ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు

- రామాలయంకు పోటెత్తిన భక్త'జనం'
- ఘనంగా సీతారామ కల్యాణోత్సవం





నాగిరెడ్డిపేట ఏప్రిల్ 17(ప్రజా జ్యోతి) అందాల రాముడు అందరివాడు... అందుకే రామాలయం లేదా రామమందిరం లేని వాడంటూ ఉండరు. శ్రీరామనవమి సందర్భంగా మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలల్లో శ్రీరామ నవమి వేడుకలను బుధవారం భక్తులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీరామనవమి పురస్కరించుకుని మండల కేంద్రంలోని రామాలయంలో వేద మంత్రోచ్ఛరణల మధ్య కన్నుల పండుగగా రాములోరి కల్యాణం జరిపారు. ఒక్కరోజు ముందుగానే ఆలయంను విద్యుత్‌కాంతులతో ముస్తాబు చేసిన ఆలయ కమిటీ సభ్యులు సీతారాముల కల్యాణానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ ఏర్పాట్లలో భాగంగా సీతాసమేతుడైన శ్రీరామచంద్రున్ని ఉత్సవ విగ్రహాలను మండల కేంద్రంలోని ప్రధాన విధుల గుండా ఊరేగింపుగా ఆలయానికి తీసుకొచ్చారు. మధ్యాహ్నం ఒంటి గంటల ప్రాంతంలో భాజాభజంత్రీలు, వేదమంత్రాలు, ముత్యాల తలంబ్రాలతో సీతారాముల కల్యాణాన్ని ఎంతో కమనీయంగా నిర్వహించారు. ఈ వేడుకలను తిలకించేందుకు మండలంలోని ఆయా గ్రామా ల నుంచి భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు. అనంతరం నిర్వహించిన అన్నదానంలో భక్తులు పెద్దఎత్తున పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. దీంతో మండలంలో ఆధ్యాత్మిక వాతావరణం చోటు చేసుకుంది.

## సీతారాముల కల్యాణానికి పట్టు వస్త్రాలు
### తలంబ్రాలు సమర్పించిన జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు







బిచ్కుంద ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి) కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలో శ్రీ రామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని బిచ్కుంద రామాలయంలో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా, కన్నుల పండుగగా జరిగింది. ఇట్టి కళ్యాణ మహోత్సవానికి సర్కారు వారి తరపున జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పట్టు వస్త్రాలు తలంబ్రాలు సమర్పించారు. దేవాలయంలో ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శ్రీ సీతారామ కళ్యాణోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు. జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, శ్రీ సీతారామ కళ్యాణాన్ని తిలకించారు. అలాగే కళ్యాణ మహోత్సవ వేడుకను తిలకించడానికి అశేష సంఖ్యలో వేలాదిగా భక్తులు తరలిరావడంతో బిచ్కుంద రామాలయ ప్రాంగణం భక్తజనసంద్రంతో కిటకిటలాడి శ్రీరామ నామ స్మరణతో మార్మోగింది. కళ్యాణానికి హాజరైన భక్తులకు తీర్థ ప్రసాద వితరణ అనంతరం అన్న ప్రసాదాన్ని ఆలయ నిర్వాహకులు అందించారు. సీతారామ కళ్యాణం సందర్భంగా ఆలయ పురోహితులు, వేద పండితులు శ్రీ శ్రీరామనవమి, శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవ విశిష్టతను భక్తులకు తెలియజేశారు. హిందువులకు అత్యంత ముఖ్యమైన పండుగ శ్రీరామనవమనీ, శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి ఎంతో విశిష్టత ప్రాముఖ్యత ఉందన్నారు. ముఖ్యంగా శ్రీరాముడు వసంత ఋతువులో చైత్ర శుద్ధ నవమి, పునర్వసు నక్షత్రపు కర్కాటక లగ్నంలో, అభిజిత్ ముహూర్తంలో త్రేతాయుగంలో జన్మించాడనీ, 14 సంవత్సరముల అరణ్యవాసం, రావణ సంహార అనంతరం శ్రీరాముడు సీతాసమేతంగా అయోధ్యలో పట్టాభిషిక్తుడయ్యాడనీ ఈ శుభ సంఘటన కూడా చైత్ర శుద్ధ నవమి నాడే జరిగిందని, శ్రీ సీతారాముల కళ్యాణం కూడా ఈ రోజునే జరిగిందనీ, అందుకే చైత్ర శుద్ధ నవమి నాడు భారతీయులందరూ పరమ పవిత్రమైన రోజుగా భావించి, శ్రీరామ నవమి వేడుకలను, సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా, కన్నుల పండుగగా, రమణీయంగా జరుపుకోవడం సంప్రదాయంగా వస్తుందని తెలిపారు. లోక కళ్యాణం, సకల జన లోక సంరక్షణమే శ్రీరామనవమి, శ్రీ సీతారాముల పర్వదిన పరమార్థం అన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నాగిరెడ్డిపేట ఏప్రిల్ 17 (ప్రజాజ్యోతి) మండల కేంద్రంలో గురువారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని లైన్మెన్ శశికాంత్ రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలో పాడైన లైన్ల మరమ్మత్తులు మరియు తీగలకు అనుకున్న చెట్లను తొలగిస్తున్నట్లు ఉదయం ఏడు గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాలలో అంతరాయం ఏర్పడుతుందన్నారు. ఈ విషయాన్ని విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని వారు కోరారు.



## సీత రాముల కళ్యాణ మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న, కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్

కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 17. కామారెడ్డి టౌన్ లో ఎన్జీవోస్ కాలనీ మరియు కాకతీయ నగర్ లోని అడ్లూరు గ్రామంలోని పాలు పూజా కార్యక్రమంలో గల రామాలయం నందు బుధవారం శ్రీ రామ నవమి సందర్భంగా నిర్వహించిన సీత రాముల కళ్యాణ మహోత్సవం కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియా చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## దోమకొండలో రమణీయం.. కమణీయం సీతారాముల కల్యాణోత్సవం



కామారెడ్డి జిల్లా దోమకొండ , 17 ఏప్రిల్ ( ప్రజా జ్యోతి). శ్రీరామనవమి పర్వదినం వేడుకలు సందర్భంగా దోమకొండ మండల కేంద్రంలోని శివరాం మందిరం దేవస్థానం సన్నిధిలో బుధవారం రమణీయం.... కమణీయం గా శ్రీ సీతారాముల కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఈ రోజు జరిగిన కళ్యాణం భక్తులను అలరించింది . దేవి నిత్య పూజా తత్పరులు దోమకొండ సుబ్రహ్మణ్యస్వామి క్షేత్ర వ్యవస్థాపకులు వేద బ్రాహ్మణులు భావి కృష్ణమూర్తి శర్మ ఆధ్వర్యంలో వెద బ్రాహ్మణుల బృందంచే కల్యాణము అంరంగ వైభవంగా జరిపించారు. ఉదయం వేళ నుంచే మండలంలో ి పండగ వాతావరణం కనిపించింది. భక్తుల జయ జయ ధ్వనులు, రామనామ స్మరణతో. ఆలయమంతా మారుమ్రోగింది. కళ్యాణం తిలకించడానికి వేలాది మంది భక్తులు తరలి వచ్చారు. ఆలయంలో జరిపిన అభిషేకం పరమానందం కలిగించింది. ఈ సమయంలో స్వామి వైభవాన్ని కళ్ళార వీక్షించిన భక్తులు పులకించి పోయారు. వేద బ్రాహ్మణుల మంత్రోచ్ఛరణలు, మంగళ వాయిద్యాలు, భక్తుల రామనామస్మరణ లు జయ జయ ధ్వనుల మధ్య కమనీయం రమనీయంగా మధ్యాహ్నం అభిజిత్ లగ్నంలో జిలకర బెల్లం సీతారాముల వారిపై ఉంచి మాంగల్య ధారణ, తలంబ్రాలు వేడుకను కనుల పండుగ జరిగింది. కళ్యాణ అనంతరం కళ్యాణమూర్తులకు మహిళలు ఓడి బియ్యం పోసి మంగళహారతులు ఇచ్చి వారి మొక్కలను తీర్చుకున్నారు . ఎవరికి తోచనంతా వారు భక్తులు స్వామి వారికి కళ్యాణం కట్న కానుకలు చదివించారు. వేద మంత్రోచ్ఛరణలతొ ఎదుర్కోల కార్యక్రమం నిర్వహించి పట్టు వస్త్రాల అలంకరించిన సీతారాముల విగ్రహాలను సింహాసనంపై కూర్చోబెట్టి మంగళాదారుల కళ్యాణం జరిపించి ముత్యాల తలంబ్రాలు పోశారు. దీనికి ముందు మంత్ర పూజలతో కళ్యాణం వినియోగించే సకల వస్తు సామాగ్రిని ప్రోక్షణ చేశారు. ఉదయం వేళనే వేద బ్రాహ్మణుల మంత్రోచ్చారణలో మంగళ వాయిద్యాలు భక్తుల సమక్షంలో సీతారాముల వారిని ఏకాంత ఆరాధన, యజ్ఞోపవీతం , వరపూజ తదితర ప్రత్యేక పూజలు జరిపారు. సీతారామ లక్ష్మణులకు ఆభరణాల అలంకరించారు, మధుపర్కం సమర్పించారు. ముఖ్యంగా శ్రీరాముని జన్మదినం సీతారామ కళ్యాణం ఒకేరోజు జరగడం విశేషం. కొలువైన సీతారామ లక్ష్మణులను కళ్యాణం రోజు భక్తులు దర్శించుకోవడం వలన సకల శుభాలు సిద్ధిస్తాయి. ప్రతి ఏటమాదిరి ఆలయంలో సీతారామ కళ్యాణమును అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తుల కావలసిన అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు కళ్యాణ అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు నాయకులు , ఆలయ కమిటీ, ప్రతినిధులు , పోలీస్ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా సీతారాముల కల్యాణ మహోత్సవము





కామారెడ్డి జిల్లా తాడ్వాయి ఏప్రిల్ 17 ( ప్రజా జ్యోతి):- చిట్యాల గ్రామంలో శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో శ్రీరామనవమి సందర్భంగా , ఆలయ పూజారి జ్యోతిష్య పండిత మఠం శివప్రసాద్ శాస్త్రి చేతుల మీదుగా సీతారాముల కల్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది . ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సీతారాముల వారికి పట్టు వస్త్రాలతో అలంకరించి , భక్తుల సమక్షంలో సీతారాముల వారి పెళ్లి వేడుకలు ఘనంగా జరిపారు. అందులో భాగంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సీతారాముల స్వామి కళ్యాణన్ని వీక్షించి స్వామివారి ఆశీస్సులు పొంది తీర్థ ప్రసాదలు స్వీకరించి అన్న ప్రసాదాన్ని స్వీకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సాయంత్రం సీతారాములవారిని గ్రామంలోని ప్రతి వీధి గుండా శోబయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే



**జహీరాబాద్, ఏప్రిల్ 17( ప్రజా జ్యోతి న్యూస్ )** నియోజకవర్గం పరిధిలోని పట్టణంలో శ్రీరామ నవమి సందర్భంగా పట్టణంలోని ప్రముఖ, ప్రాచీన రామాలయంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలను నిర్వహించిన శాసన సభ్యులు కొనింటి మాణిక్ రావు పార్లమెంట్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ ఝరాసంగం మండల అధ్యక్షులు వెంకటేశం, మాజీ పాక్స్ మచెందర్, మాజీ సొసైటీ ఛైర్మన్ సంజీవ్ రెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్మన్ లు అల్లాడి నర్సింలు ముత్యాల చందు, మాజీ మున్సిపల్ కౌన్సిల్లర్ నామ రవికిరణ్, సీనియర్ నాయకులు ప్రభు పటేల్,యువ నాయకులు మిథున్ రాజ్, శ్రీకాంత్, విశవేశ్వర్, నరేష్ రెడ్డి, సందీప్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## హరితహరానికి రక్షణేది

* అగ్నికి ఆహుతి అవుతున్న మొక్కలు
* పట్టించుకోని అధికారులు



**జగదేవపూర్, ఏప్రిల్17(ప్రజాజ్యోతి):** వేసవి వచ్చిందంటే అడవులు పంట పొలాలకు అగ్గి రాజుకుంటుంది. దీంతో వందలాది వృక్షాలు చిన్న చిన్న మొక్కలు కాలి పోతాయి. వీటితో పాటు రోడ్డుకు ఇరువైపుల పంచాయతీ, అటవీ శాఖల ఆధ్వర్యంలో నాటిన హరితహారం మొక్కలు కూడా కాలిపోతున్నాయి. రైతుల చేలల్లో పంట తీసుకుని మిగిలిన వృక్షాలను దహనం చేయగా ఆ మంటలు రోడ్డు పక్కనే మొక్కలకు తాకి కాలిపోతున్నాయి. దీనివల్ల ప్రభుత్వ లక్ష్యం నేరవేరక పోవడంతో పాటు కోట్ల ప్రభుత్వ నిధులు వృధా అవుతున్నాయి. జగదేవపూర్ మండలంలో వివిధ గ్రామాల్లో రోడ్లకు ఇరువైపులా హరితహరం కింద అటవి శాఖ అధికారులు, పంచాయతీ అధికారులు మొక్కలను నాటారు. నిర్మల్ నగర్ నుండి పీర్లపల్లి శివారు వరకు ప్రధాన రోడ్డుకు లక్షలు వెచ్చించి మొక్కలు నాటారు. అలాగే పంచాయతీ ఆధ్వర్యంలో పంచాయతీ రోడ్ల గుండా మొక్కలు నాటారు. మొక్కల పెంపకానికి ప్రభుత్వం కోట్లు ఖర్చు చేస్తోంది. కానీ మొక్కల సంరక్షణ చర్యలు తీసుకోవడంలో సంబంధిత అధికారులు పూర్తిగా విఫలం అవుతున్నారు. వివిధ కారణాల వల్ల మొక్కలు దహనం అవుతున్న నివారణకు అధికారులు చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. అలిరాజ్ పేట నుండి జగదేవపూర్ రోడ్డుకు ఇరువైపులా నాటిన మొక్కలు ప్రస్తుతం కాలిపోయి కనిపిస్తున్నాయి. అలాగే జగదేవపూర్ నుండి గొల్లపల్లికి వేళ్లే రోడ్డు, తిగుల్ నుండి అలిరాజ్ పేటకు వెళ్లే రోడ్డులో, ఇటిక్యాల కు వెళ్లే రోడ్డుకు ఇరువైపులా ఉన్న మొక్కలు అగ్నికి ఆహుతి అయ్యాయి. అధికారులు ఆటు వైపు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని వివిధ గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## హిమగిరిల్లో సిద్దిపేట అన్న ప్రసాదం

* కేదారినాథ్ యాత్రికులకు అన్నదానం చేయడం అభినందనియం
* మాజీ మంత్రి , ఎమ్మెల్యే హరీష్ రావు



**సిద్దిపేట ప్రతినిధి ప్రజాజ్యోతి:** మానవ సేవయే...మాధవ సేవా..! అన్ని ధానాల కన్నా గొప్ప దానం అన్నదానం అని మాజీ మంత్రి , ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు.సిద్దిపేట కేదారినాథ్ సేవా సమితి ఆధ్వర్యంలో కేదారినాథ్ లో యాత్రలో ఉండే భక్తులకు అన్నదానం ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో బుధవారం ఉదయం కరపత్రాన్ని మాజీ మంత్రి , ఎమ్మెల్యే హరీష్ రావు ఆవిష్కరించారు. సందర్భంగా మాట్లాడుతూ సిద్దిపేట అంటే సేవా కార్యక్రమాలను అందిపుచ్చుకున్న ప్రాంతం అని.. దేశంలో చార్ ధామ్ యాత్రలో అమర్ నాథ్, కేదారినాథ్ యాత్రలు ప్రత్యేక మైనవి అని.అలాంటి యాత్రకు వెళ్లే భక్తులకు అక్కడ భోజనం పెట్టె అదృష్టం సిద్దిపేట ప్రజలకు, కేదారినాథ్ సేవ సమితి కి కలిగిందన్నారు.ఇటీవల నే అయోధ్య లో అన్నదానం ఏర్పాటు చేశారు, అదేవిదంగా గతం లో అమర్ నాథ్ వెళ్లే యాత్రికులకు, గత నాలుగు ఏళ్లుగా కేదారినాథ్ వెళ్లే భక్తులకు అన్నదానం ఏర్పాటు చేస్తున్నారు. ఇలాంటి సౌకర్యం అంత దూరంలో ఏర్పాటు చేయడం అభినందనియం అని.సేవ అలాంటి క్షేత్రాలలో భక్తులకు సేవ చేయడం అంటే భగవంతునికి సేవ చేయడం అని..మానవ సేవయే.మాధవ సేవ అని ఈ సందర్భంగా అన్నారు. అమర్ నాథ్ సేవ సమితి కేదారినాథ్ సేవ సమితి సభ్యులు సామాజిక సేవ. ఆధ్యాత్మిక సేవలో భాగస్వామ్యం కావడం సంతోషకరమన్నారు.

# అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం



-హాజరైన మంత్రి దామోదర్ రాజనర్సింహ

**టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి):** మండల పరిధిలోని వేల్పు గొండ గ్రామంలో శ్రీ రామాచలం గుట్టపై సీతారాముల కళ్యాణం రాజయోగి వెంకట స్వామి ఆధ్వర్యంలో బుధవారం చైత్ర శుద్ధ నవమి రోజున ఉదయం వేద బ్రాహ్మణ పండితులచే గణపతి పూజ, గోపూజ, గురుపూజ,అగ్ని ప్రతిష్ట, శ్రీరామ మూలమంత్ర వాహనము ప్రారంభించడం జరిగింది. భజన సంకీర్తన, అఖండ శ్రీరామ రామ జపం నిర్వహించారు. ఉదయం స్వామివారికి గ్రామంలో పుర వీధుల్లో నుండి రామచలం గుట్టపైకి బోనాలు గండ జ్యోతులు తీయడం జరిగింది. అనంతరం సీతారాముల విగ్రహాలను కళ్యాణ వేదికపై స్వాగతించి అంగరంగ వైభవంగా వేద బ్రాహ్మణ పండితులచే సీతారాముల కళ్యాణం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వైద్యారోగ్య శాఖ సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖ్య అతిథిగా హాజరయ్యారు మంత్రి దామోదర్ రాజనర్సింహకు ఆలయ పీఠాధిపతులు రాజయోగి వెంకటస్వామి శాలువాతో సత్కరించడం జరిగింది. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కళ్యాణోత్సవంలో పలు సాంస్కృతిక నృత్యాలు భక్తులను కనువిందు చేశాయి. సాయంత్రం సీతారాముల పల్లకి సేవను భజన సంకీర్తనలతో గ్రామంలో పురవీధుల గుండ ఊరేగింపుగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రెసిడెంట్ భాను ప్రకాష్ ఆలయ కమిటీ భక్త బృందం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అల్లాదుర్గం మండలంలో పుంజుకున్న భాజపా

* బిజెపిపార్టీలోకి భారీగా యువకులు చేరిక



**అల్లాదుర్గం ఏప్రిల్ 17 (ప్రజాజ్యోతి):** అల్లాదుర్గం బిజెపి పార్టీలో అల్లాదుర్గం మండలం ముస్లాపూర్ గ్రామానికి చెందిన 50 మంది యువకులు వివిధ పార్టీల నుండి బిజెపి జిల్లా నాయకులు బ్రహ్మం, వరప్రసాద్ ఆధ్వర్యంలో బుధవారం బిజెపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బిబీ పాటిల్ కోడలు వచన కాషాయ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి పార్టీతోనే దేశ అభివృద్ధి సాధ్యమని, ప్రజల ప్రగాఢ విశ్వాసం అని ప్రధానిమోడీ వల్లే ఇది సాధ్యమని ప్రజలు నమ్ముతున్నారన్నారు. దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తూ ప్రపంచ స్థాయి నాయకుడిగా ఎదిగిన ప్రధాని మోడీ పథకాలకు ఆకర్షితులై యువకులు నాయకులు బిజెపిలో చేరుతున్నారని బిజెపి జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి బిబీ పాటిల్ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశాడని, ఇంకా ఎన్నో చేయవలసిన ఉన్నాయని బిజెపి అభ్యర్థి నీ వచ్చే ఎన్నికల్లో అధిక మెజార్టీతో గెలిపించి ఆశీర్వదించాలని వారు కోరారు. కార్యక్రమంలో పట్నం సత్యం, శంకర్ . సందీప్. మల్లేశం, శంకరప్ప. మహేష్, నాగయ్య, నవీన్ ,అనిల్. శంకర్, లక్ష్మణ్, రమేష్. బసవరాజ్. తదితరులు పాల్గొన్నారు.సీతారామ కళ్యాణం లో పాల్గొన్న బిబీ పాటిల్ కోడలు అల్లాదుర్గం మండల పరిధిలోని గడి పెద్దాపూర్, ముస్లాపూర్ గ్రామాలలో బుధవారం జరిగిన శ్రీరామనవమి వేడుకల్లో ఎంపీ బిబిపాటేల్ కోడలు వచన శ్రీరాములూరి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు.

# మెదక్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం



**చిన్నకోడూర్, ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ను భారీమెజారిటీ తో గెలిపిస్తామని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ అన్నారు.బుధవారంమండల అధ్యక్షుడు మీసం మహేందర్ అధ్వర్యంలో ముఖ్యకార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ నీలం మధు ను భారీ మెజారిటీ తో గెలిపించే విధంగా ప్రతి కార్యకర్త సైనికుని ల పని చేయాలన్నారు .ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి పథకాన్ని కార్యకర్తలు ప్రతి ఓటర్ కు వివరించాలన్నారు.కాంగ్రెస్ పార్టీ గెలుపే ముఖ్యంగా ప్రతి ఒక్కరు అడుగు ముందుకు వేయాలి అన్నారు. మెదక్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమన్నారు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకట్ రామ్ రెడ్డి డిపాజిట్ గల్లంతవ్వడం తప్పదన్నారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అధితులలుగా సిద్దిపేట పార్లమెంట్ ఎన్నికల అబ్జార్వర్ తిరుమల్ రెడ్డి ,ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు కొండపాక విజయ్ కుమార్ ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ రవీందర్, మండల ఉప అధ్యక్షులు సందబోయిన పర్శరం, సెక్రటరీ కోరిమి రాజు, సోషల్ మీడియా కోర్డినేటర్ సామల సంతోష్ ,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఉడుత జయంత్,ఉప అధ్యక్షులు కాలువ జగన్, వర్కింగ్ ప్రెసిడెంట్ గణేష్, ప్రధాన కార్యదర్శి బర్ల స్వామి, ఎన్ ఎస్ యు ఐ మండల ప్రధాన కార్యదర్శి గుంజే రాజేందర్,ఎస్ సి సెల్ మాజీ అధ్యక్షులు నముండ్ల వినోద్, పాల్గొన్నారు.

## 25కోట్ల లిఖిత రామ నామాలతో శ్రీరామునికి అభిషేకం

*రామనామమే శాశ్వతం: రామకోటి రామరాజు



**రాయపోల్ గజ్వేల్ ఏప్రిల్ 17 ప్రజా జ్యోతి:** శ్రీరామనవమిని పురస్కరించుకుని సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వారి ఆధ్వర్యంలో 25కోట్ల లిఖిత శ్రీరామ నామాలతో సీతారాములకు ప్రత్యేక అభిషేకాలు అద్దాల మందిరం వద్ద సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు గారు నిర్వహించారు. బజనలతో సేవించుకున్నారు. రామనామ స్మరణతో ప్రాంగణం మారుమ్రోగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ రామనామ స్మరణ చేస్తే ఆనందం లభిస్తుంది. ఆ నామంలో ఉన్న మంత్రశక్తి మనలో దుఃఖాల్ని సమూలంగా నాశనం చేసి ఆనందాన్ని ఇస్తుందన్నారు. ప్రతిరోజు రామ నామాన్ని లిఖించడానికి కొంత సమయం కేటాయించుకోవాలన్నారు.

## సిపిఎం పార్టీ భువనగిరి ఎంపీ అభ్యర్థి నామినేషన్

* సిపిఎం పార్టీమండల కార్యదర్శి సత్తిరెడ్డి



**కొమురవెల్లి,ఏప్రిల్ 17, (ప్రజాజ్యోతి)** సిపిఎం పార్టీ భువనగిరి ఎంపీ అభ్యర్థి ఎండి జాంగిర్ భువనగిరిలో నామినేషన్ దాఖలు చేస్తారని ఈ కార్యక్రమానికి కార్యకర్తలు నాయకులు భారీగా తరలిరావాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 19వ తేదీ శుక్రవారం భువనగిరి లో సిపిఎం పార్టీ ఎంపీ అభ్యర్థి ఎండి జాంగిర్ నామినేషన్ పత్రాలు దాఖలు చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల వ్యాప్తంగా నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలిరావాలన్నారు. ప్రజా సమస్యలపై పోరాడే ప్రశ్నించే గొంతుక సిపిఎం పార్టీ అభ్యర్థి నీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు బద్దిపడగ కృష్ణారెడ్డి, రాంసాగర్ తాజా మాజీ సర్పంచ్,తాడూరి రవీందర్, మండల నాయకులు తేలు ఇస్తారి,నీల బిక్షపతి,తాడూరి మల్లేశం,చింతల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా సీతారాముల కళ్యాణం





**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఏప్రిల్ 17:** మండల కేంద్రమైన కౌడిపల్లిలో బుధవారం శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ అభయ రామాలయంలో రాముల వారి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది నర్సాపూర్ మాజీఎమ్మెల్యే ,కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు చిలుముల మదన్ రెడ్డి సుజాతమ్మ దంపతులు ఆధ్వర్యంలో ఆలయ పూజారి ఫణీంద్ర శర్మ పర్యవేక్షణలో గ్రామ పురోహితులు కోలాచల రాజేశ్వర శర్మ, సుమన్ శర్మ ,రాముల వారి కళ్యాణం నేత్రపర్వంగా జరిపించారు గ్రామ హనుమాన్ మందిరం నుండి స్వామివారిని ఎదుర్కోలు నిర్వహించారు అనంతరం రామాలయ ప్రాంగణంలో స్వామివారి కల్యాణం జరిపారు .ఈ కళ్యాణం తిలకించేందుకు నర్సాపూర్ ప్రాంతం నుండి వివిధ గ్రామాల ప్రజలు తరలి వచ్చి కళ్యాణంలో పాల్గొన్నారు స్వామివారికి .మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి దంపతులు పట్టు వస్త్రాలను సమర్పించారు. అనంతరం అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజు నాయక్ స్థానిక ఎంపిటిసి కాలేరు మంజుల శివంజనేయులు, గ్రామ పెద్దలు, చిలుముల పద్మ నర్సింహారెడ్డి,చిలుముల ప్రతాప్ రెడ్డి,చంద్రం కృష్ణ గౌడ్ డా,,పురుషోత్తం ,చిలుముల రాజీవ్ రెడ్డి ,చిన్నం రెడ్డి ,పి ఏ సి ఎస్ ,చైర్మన్ బాన్సువాడ గోవర్ధన్ రెడ్డి ,వైస్ ఛైర్మన్ చిలుముల చిన్నం రెడ్జి, గ్రామ ఆర్యవైశ్య సంఘం నాయకులు ,కౌడ శ్రీనివాస్ గుప్తా, ఉడుత రాజు గుప్తా, వెంకటేశం గుప్తా ,మురళి గుప్తా,నాండ్ల వెంకటేష్ గుప్తా, సంతోష్ గుప్తా, సిద్దిరాములు గుప్తా,బాలకిషన్ గుప్తా, శ్రీనివాస్ గుప్తా, శ్రీధర్ గుప్తా, డా,,సత్యం ,డా,,రవి ,కాలేరు శ్రీనివాస్ ,తిరుమలేష్, శ్రీనివాస్ యాదవ్,నీరజ బుచ్చిరెడ్డి, శ్రీనివాస్ గౌడ్ ,తిరుపతి రెడ్డి,విశ్వంభర్ స్వామి,బల్ లింగం,,మోతిలాల్ గౌడ్, కృష్ణ పటేల్ ,యువ సేన యూత్ సబ్యులు పోల నవీన్ ,సందీప్ ,రాజశేఖర్, గ్రామ యువకులు వివిధ గ్రామాల నుండి తరలివచ్చిన భక్తులు తదితరులు పాల్గొన్నారు

**అల్లాదుర్గం ఏప్రిల్ 17 (ప్రజాజ్యోతి):**

అల్లాదుర్గం మండల వ్యాప్తంగా శ్రీరామనవమి వేడుకలు బుధవారం ప్రజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. సందర్భంగా మండల పరిధిలోని ముస్లాపూర్, గడిపెద్దాపూర్ గ్రామాల్లో సీతారాముల కళ్యాణం వైభవంగా జరిపారు. ఈ కళ్యాణ మహోత్సవంలో బిబీ పాటిల్ కోడలు వచన పాల్గొన్నారు. అలాగే చిల్వర్ రామాలయంలో సీతారామ కళ్యాణం అంగరంగ వైభవంగా కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. మండల కేంద్రమైన అల్లాదుర్గంలో నీ శ్రీ వెంకటేశ్వర ఆలయంలో శ్రీరామ వేడుకలు అత్యంత ఘనంగా వేద పండితులు ప్రవీణ్ శర్మ ఆధ్వర్యంలో జరిగాయి. ఉదయం నుండి వెంకటేశ్వర ఆలయంలో రాములోరికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహోత్సవాన్ని తిలకించడానికి వందలాది భక్తులు తరలివచ్చారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి;**

శ్రీరామనవమి పర్వదినం పురస్కరించుకొని పెద్ద శంకరంపేట రామాలయంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు.. వీర బ్రాహ్మణ పండితుల మంత్రోచ్ఛానాలతో ప్రత్యేకంగా అలంకరించిన పూల పందిరిలో సీతారాముల కళ్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు.. పలువురు గ్రామ పెద్దలు స్వామివారికి పట్టు వస్త్రాలు పుస్తె మెట్టెలు ఓడి బియ్యం తదితర సామాగ్రిని సమర్పించారు.. నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి.. తదితరులు కళ్యాణ మహోత్సవానికి హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.. అధిక సంఖ్యలో మహిళలు యువకులు గ్రామస్తులు కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు.. అనంతరం భక్తులందరికీ అన్న ప్రసాదం వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు .. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేకమైన ఏర్పాట్లు చేశారు.. మురళి పంతులు ఎంపీపీ జంగం శ్రీనివాస్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు గుజ్జరి కనకరాజు.. ఎంపీపీ జంగం శ్రీనివాస్... మాజీ సర్పంచులు అలుగుల సత్యనారాయణ.. కుంట్ల రాములు.. గ్రామ పెద్దలు నాయకులు వేణుగోపాల్ గౌడ్ . మురళి పంతులు..దాదిగారి గంగాధర్ సురేందర్ రెడ్డి రాయిని మధు నారా గౌడ్ దాచ సంగమేశ్వర్.. కందుకూరి రవీందర్ అన్నారం సత్యనారాయణ .. దస్వంత్.. నర్సింలు చారి ... రాగం సిద్దు శ్రీనివాస్.. సంతోష్.. సీతారామారావు సతీష్ గౌడ్ అధిక సంఖ్యలో మహిళలు యువకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

**దౌల్తాబాద్/.రాయపోల్, ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి) :** దౌల్తాబాద్ మండలం ఇందుప్రియాల్ గ్రామంలో బుధవారం శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేద బ్రాహ్మణుల మంత్రోచ్ఛరణలు, బాజాబజంత్రీలతో రామచంద్రస్వామి కళ్యాణం ఆలయ ధర్మకర్త అన్నారెడ్డి సుభాష్‌రెడ్డి దంపతుల ఆద్వర్యంలో జరిగింది. కళ్యాణోత్సవంలో భాగంగా ఉదయం స్వామివారికి అభిషేకం, ఎదుర్కోళ్ళు నిర్వహించారు. సీతారామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాల్లో బాగంగా గురువారం పొన్నంగి సేవ, శుక్రవారం హనుమత్‌సేవ, శనివారం గరుడ సేవ జరుగుతుంది. ఆదివారం తెల్లవారు జామున స్వామివారి రథోత్సవం జరుగుతుంది. సోమవారం శేషహోమం, పూర్ణాహుతి, శ్రీ పుష్పయాగం, ఉద్వాసనబలులు, సప్తవర్ణ ఏకాంత సేవ, తదితర కార్యక్రమాలతో ఉత్సవాలు ముగుస్తాయని నిర్వాహకులు తెలిపారు. అలాగే దౌల్తాబద్, మహ్మద్‌షాపూర్ తదితర గ్రామాల్లో ఘనంగా శ్రీరామచంద్రస్వామి కళ్యాణం నిర్వహించారు.



## రామనామం సర్వ పాప సంహారనంఅంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం మహోత్సవం

యాలాల్ ఏప్రిల్ 17 ప్రజాజ్యోతి
యాలాల మండల కేంద్రంలో శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం కమల పండుగ జరిగింది. కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ జెడ్పిటిసి సిద్రాల శ్రీనివాస్ మాజీ సర్పంచ్ సిద్రాల సులోచన





దంపతులు స్వామివారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని కళ్యాణం నిర్వహించారు. అర్చక పురోహితులు సాంప్రదాయబద్ధంగా కన్నుల పండుగ కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. అశేష భక్తజన సంభ్రమాచార్యాల నడుమ సీతారాముల కల్యాణోత్సవ మహోత్సవం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ... శ్రీసీతారామ కళ్యాణోత్సవ మహోత్సవంలో పాల్గొనడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామన్నారు. ప్రతి సంవత్సరం ఈ కళ్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామివారి కృపను పొందుతున్నామన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని భగవంతుని మనస్ఫూర్తిగా కోరుకున్నామన్నారు.

## అంగరంగవైభవంగా శ్రీరామ నవమి వేడుకలు

దోమ ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి) :
మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలో బుధవారం నాడు శ్రీరామ






నవమి సందర్భంగా గ్రామంలో శ్రీ సీతారాముల ను ఉదయం ఊరంతా గ్రామ ప్రజలు భజనలతో,పాటలతో ఊరేగింపు కార్యక్రమం చేశారు. అనంతరం హనుమాన్ టెంపుల్ దగ్గర శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం అంగరంగవైభవంగా జరిగింది. ఈ కార్యక్రమం లో గ్రామంలోని గ్రామ పెద్దలు,నాయకులు,గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులై తీర్థ ప్రసాదాలు, స్వీకరించి భోజనాలు చేశారు.

## కోడంగల్ నియోజకవర్గంలో వైభవోపేతంగా సీతారాముల కళ్యాణ మహోత్సవ గట్టము లు

కొడంగల్ ఏప్రిల్ 17 ప్రజా జ్యోతి న్యూస్ ::
కొడంగల్ నియోజకవర్గంలో వాడ వాడలా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ ఘట్టాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. కొడంగల్ నియోజకవర్గ బొమ్రాస్పేట్ మండల కేంద్రంలో శ్రీ సీతారాముల కళ్యాణం





అంగరంగ వైభవంగా నిర్వహించారు కళ్యాణ మహోత్సవానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారి ని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు కొడంగల్ మండల కేంద్రంలో దాదాపు శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో కొడంగల్ కు చెందిన వ్యాపారి స్వర్గీయ ఓం ప్రకాష్ లహోటి కుమారుడు ఆనంద్ లహోటి దంపతులు శ్రీ సీతారాముల కల్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం దాదాపు పది పన్నెండు సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం కొనసాగుతోందని ఆ మర్యాద పురుషోత్తముడి , ఆ రఘువంశ తిలకోడి కళ్యాణ మహోత్సవానికి ఎంపీపీ ముద్దప్ప దేశ్ముఖ , పిఎసిఎస్ చైర్మన్ కటకం శివకుమార్ గుప్తా , మాజీ ఎంపీటీసీ భాస్కర్, మరియు విశ్రాంత ఉపాధ్యాయుడు అంబాదాస్ , మరియు పుర ప్రముఖులు , పెద్ద ఎత్తున తరలివచ్చి సీతారాముల కళ్యాణం మహోత్సవాన్ని తిలకించి తీర్థ ప్రసాదములు గైకొని అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు .

## ఉపాధి హామీ పని చేస్తుండగా అకస్మాత్తుగా చనిపోయిన లక్ష్మయ్య

–సమాచారం అందిన వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న ఇన్చార్జ్ ఎంపీడీవో అజయ్ కుమార్.

నవాబుపేట్ ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి)
నవాబుపేట్ మండల పరిధిలోని కడిచెర్ల గ్రామంలో రోజువారీగా ఉపాధి హామీ పనులు జరుగుతున్నాయి. బుధవారం ఉదయం



యధావిధిగా ఉపాధి హామీ పనులకు వెళ్లిన పసుల లక్ష్మయ్య ఉపాధి హామీ పని చేస్తుండగానే అకస్మాత్తుగా స్పృహ తప్పి పడిపోవడం వల్ల అక్కడున్న ఉపాధి హామీ కూలీలు వచ్చి చూసినప్పుడు చనిపోవడం జరిగిందని అక్కడే ఉన్న ఉపాధి హామీ కూలీలు తెలిపారు. ఈ మరణం చాలా బాధాకరమని పనిచేస్తుండగానే అనుకోకుండా ఇలా జరగడం అందరి హృదయాలను కదిలించిందని ఆయన మరణాన్ని చూసిన ఉపాధి హామీ కూలీలు గ్రామస్తులు వెంటనే పోలీసులకు మండల అభివృద్ధి అధికారి లకు సమాచారం ఇవ్వడం జరిగిందని తెలిపారు.

సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఇన్చార్జ్ ఎంపీడీవో

అజయ్ కుమార్

నవాబుపేట్ మండల్ ఇన్చార్జ్ ఎంపీడీవో అజయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం..,.. సంఘటన స్థలము నుంచి సమాచారం అందిన వెంటనే సంఘటన స్థలానికి చేరుకోవడం జరిగిందన్నారు.



కడిచెర్ల గ్రామానికి చెందిన పసుల లక్ష్మయ్య తండ్రి వెంకయ్య వయసు 55 ఇతను రోజువారీగా ఉపాధి హామీ పనికి వెళ్లే విధానములో ఈరోజు కూడా యధావిదంగా వెళ్లడం జరిగిందన్నారు. ఉదయము 8గంటల 30 నిమిషాలకు ఉపాధి హామీ పనులు చేస్తుండగానే ఆకస్మాత్తుగా అక్కడికక్కడే కుప్పకూలిపోయారని తెలిపారు. పసుల లక్ష్మయ్య మరణం గురించి డిఆర్డిఏ కి కూడా సమాచారం అందించడం జరిగిందన్నారు. సంఘటన స్థలం నుంచి లక్ష్మయ్య ను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం పూర్తయ్యే వరకు అక్కడే ఉండి మధ్యాహ్నం 3:30 వరకు ఉండి చూసుకోవడం జరిగిందన్నారు.

## ఆదర్శమూర్తుల చల్లని దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉండాలి

### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

కొత్తూరు ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి)
ఆ సీతారాముల ఆశీస్సులు షాద్ నగర్ నియోజకవర్గ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



ఆకాంక్షించారు.
శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని కొత్తూరు మండలంలోని పెంజర్ల అనంత పద్మనాభ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ బెజవాడ అనితరెడ్డి ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి,మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి,మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సీతా రాముల, లక్ష్మణ,ఆంజనేయ ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..అనంత విశ్వంలో సుమధుర పదం శ్రీరామ నామం అని ఎమ్మెల్యే అన్నారు. సీతారాముల విశిష్టతను ఆయన కొనియాడారు. సీతారాముల పవిత్రబంధం భావితరాలకు ఆదర్శమని, శ్రీ రామచంద్రుడి పాలన ప్రపంచ దేశాలకు



స్ఫూర్తిదాయకమని ఆయన కొనియాడారు. ఆ సీతారాముల ఆశీస్సులు షాద్ నగర్ నియోజకవర్గ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. సత్యమార్గాన్ని అనుసరిస్తూ తండ్రి ఆదేశాన్ని పాటించిన రాముడు ఎన్నో కష్టాలు పడ్డారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసీ కుమారస్వామి గౌడ్,నందిగామ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జంగ నరసింహ,మామిడి జనార్దన్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మామిడి సిద్ధార్థ రెడ్డి, మామిడి విక్రం రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ లు కుమ్మరి రమేష్, పాముల రమేష్,నందిగామ సుధాకర్,దేశాల జైపాల్,బ్యాగరి రాజు,మామిడి రవీంద్రనాథ్ రెడ్డి,మాజీ ఆలయ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి,దామోదర్ రెడ్డి,దేశాల భీమయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సీతారామల కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి,ఏప్రిల్ 17 (ప్రజాజ్యోతి):
శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని కొండాపూర్ డివిజన్ పరిధిలోని మాదాపూర్ విలేజ్, విఠల్ రావు నగర్ కాలనీల లో



జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో శేరిలింగంపల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మారబోయిన రాజు యాదవ్,మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేకపూజలు చేసిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ శ్రీరామ నవమి పర్వదినం న ప్రజలు అందరూ సుఖశాంతులతో గడపాలని ఆకాంక్షించారు.
అదేవిధంగా.శ్రీరామ నవమి,సీతా రామ కళ్యాణం.వివాహము ఎలా జరగాలో నేర్పి చూపించిన అవతారము శ్రీ రామ అవతారము.
రామచంద్రమూర్తి అవతార పరిసమాప్తి జరిగి ఉండవచ్చు.రామనామ వైభవము మాత్రము అలా ఉండిపోయింది.వశిష్ఠుడు ఇచ్చిన రామనామము ఎంతగొప్పది అంటే ర అన్న అక్షరము అష్టాక్షరీ మహా మంత్రములోని ప్రధానమైన బీజాక్షరము.మ కారము పంచాక్షరీ మహా మంత్రములో ఉన్న ప్రధానమైన బీజాక్షరము.రామ అన్నప్పుడు అగ్ని బీజము అమృత బీజము అనుసంధానము ఎవరు రామ నామమును చదువుతుంటే ర అనడమువలన అగ్నిచేత పాపములు కాలిపోతాయి.మ అన్నప్పుడు నోరు మూసుకుని మళ్ళీ పాపములు లోపలకు వెళ్ళే అవకాశము ఉండదు. రాముని ఉద్దేశించి



అనకపోయినా శ్రీరామ అన్నా రామ అన్న నామమునకు అంత శక్తి ఉన్నది. ఎంత కాలము రామనామము చెప్పబడుతుందో రామాయణము ఎంత కాలము చదవబడుతుందో ఎంతకాలము రామచంద్రమూర్తిని మనము అనువర్తిస్తామో రాముడిని ఆదర్శముగా తీసుకుని బతుకుతామో అంతకాలము శ్రీరామ రాజ్యము విలసిల్లుతుంది. లోకము సుభిక్షముగా ఉంటుంది. రామచంద్రమూర్తి జీవితమును చెప్పుకుంటే చాలు. అందరికీ రామ భక్తి కలుగుగాక స్వామి మన చేత రామనామము పలికించుగాక రామును యొక్క బలము పెరుగుగాక. అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజానీకానికి, తెలుగు ప్రజలందరికి శ్రీ రామ నవమి పర్వదిన శుభాకాంక్షలు తెలియచేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మరబోయిన రాజు యాదవ్,మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,బీఆర్ఎస్ పార్టీ నాయకులు భిక్షపతి ముదిరాజు,శ్రవణ్ యాదవ్,మల్లేష్ గౌడ్, మల్లేష్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ నగర్ లో విటల్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు...

కూకట్ పల్లి, ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి) :
శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద డివిజన్ పరిధిలోని



హనుమాన్ నగర్ కాలనీ శ్రీఅభయాంజనేయ స్వామి దేవాలయంలో కాలనీ అధ్యక్షుడు విటల్ ముదిరాజ్ పర్యవేక్షణలో సీతారాముల కల్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు ఆలయ కమిటీ నిర్వాహకులు.
ఉదయం నుండి బారులు తీరిన ప్రజలు రాములవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయగా దేవాలయ ప్రాంగణం మొత్తం శ్రీరామ నామ స్వరాలతో మారుమోగిపోయింది.
అనంతరం సీతారామచంద్రమూర్తుల కళ్యాణం వేద పండితుల మంత్రోచరణలతో ఎంతో వైభవంగా నిర్వహించారు ఆలయ కమిటీ సభ్యులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం హనుమాన్ నగర్ లో శ్రీరాముల వారి కళ్యాణం కమిటీ సభ్యుల సహకారంతో అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తునామాని భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు.. సీతారామ చంద్రమూర్తుల వారి ఆశీస్సులు దేశ,రాష్ట్ర ప్రజలు మరియు హనుమాన్ నగర్ కాలనివాసులందరిపై ఉండాలని అందరూ ఆనందంగా ఆయురారోగ్యాలతో జీవించాలని ఆ రాములవారిని వేడుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.విఠల్, బాలు యాదవ్,రామ్ రెడ్డి,మల్లికార్జున్,నరసింహ చారి, పరమేష్ గౌడ్,టైల్స్ శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్టులు కొత్త లక్ష్మణ్ ప్రసాద్, శ్రీధర్ గౌడ్, చటమోని రాము యాదవ్, హరికృష్ణ, రాజు యాదవ్, మందుల శివకుమార్, బి.విఠల్, కుమార్ యాదవ్, సోపన్ రావు, ఎర్రన్న, వీరేష్ యాదవ్, శ్రీకాంత్ యాదవ్, అప్పారావు, వెంకట్ యాదవ్, సతీష్, బస్సు రాము, సిద్దారెడ్డి లోహిత్, జోగారావు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా భద్రాద్రి రామయ్య కల్యాణం

**శ్రీరామ నామస్మరణతో మార్మోగిన భద్రాచలం వీధులు**
**భద్రాచలంలో రాములోరి కళ్యాణంలో పాల్గొన్న మాజీ ఎంపీపీ నర్సింలు దంపతులు**

రాజాపూర్ ఏప్రిల్ 17( ప్రజాజ్యోతి ):
భద్రాచలంలోని రాములోరి ఆలయంలో శ్రీరామ నవమి వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. మిథిలా స్టేడియంలో వేద మంత్రోచ్ఛరణలు మధ్య శ్రీ సీతారాముల కల్యాణం వైభవంగా నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం తరపున సీఎస్ పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించగా.. స్వామివారి కల్యాణాన్ని




తిలకించేందుకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. భద్రాచలం ఆలయంలో రాములోరి కళ్యాణాన్ని తిలకించేందుకు రాజాపూర్ మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీపీ అన్మగల్ల నర్సింలు వెళ్లారు. భద్రాచలం ఆలయంలో సీతారాముల కళ్యాణాన్ని తిలకించడం తమకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ నర్సింలు పేర్కొన్నారు..

## చేవెళ్లలో రామరాజ్యం రావాలి - కొండా విశ్వేశ్వర్ రెడ్డి

శేరిలింగంపల్లి,ఏప్రిల్ 17 (ప్రజాజ్యోతి):
చేవెళ్ల ప్రాంతంలో రామరాజ్యం విలసిల్లాలని ఆకాంక్షించారు బిజెపి చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు . తీశ్రీరామనవమిని పురస్కరించుకొని ఆయన చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండలం లోని సీతారాంపూర్ రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన కొండా విశ్వేశ్వర్ రెడ్డి.ప్రజలందరికీ ధర్మబద్ధమైన జనరంజక పాలన



అందాలన్నారు. సీతారాంపూర్ రామాలయం చెందిన భూములు స్థానికులకు దక్కాలని కొండా విశ్వేశ్వర్ రెడ్డి చెప్పారు.గత ప్రభుత్వాలు కబ్జా కోరుల్లా పారిశ్రామికవేత్తలకు సీతారాంపూర్ భూములను అప్పగించిందని వాటన్నింటినీ తిరిగి తీసుకోవాలని డిమాండ్ చేశారు.శాశ్వతంగా భూములను అప్పగించకుండా లీజుకు ఇవ్వడం ద్వారా రైతులకు రామాలయానికి ఆదాయం దగ్గర చూడాలని ఆయన కోరారు. కొండా విశ్వేశ్వర్ రెడ్డి తో పాటు చేవెళ్ల బిజెపి నాయకులు కార్యకర్తలు సీతారాంపూర్ ఆలయం సందర్శించి శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్నారు.

## శ్రీరాముడు అన్ని వర్గాలకు ఆదర్శ ప్రాయుడు...

**ఆదర్శ పాలకుడు శ్రీరాముడు, అందరికీ శ్రీరాముడు మార్గదర్శి...**
**కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్...**

కూకట్ పల్లి, ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి) :
శ్రీరామ నవమి సందర్భంగా నిర్వహించిన సీతారాముల కల్యాణ మహోత్సవంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలోని రెండవ రోడ్డులో గల శ్రీ



ఆంజనేయస్వామి ఆలయంలో జరిగిన సీతారాముల కల్యాణ వైభవం కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్, కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి, మల్కాజ్ గిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కుమార్తె పట్నం మనిషా రెడ్డి లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ శ్రీరాముడు అన్ని వర్గాలకు ఆదర్శ ప్రాయుడని పరిపాలన అధ్యక్షతన శ్రీరాముని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవ కార్యక్రమంలో మల్కాజ్ గిరి ఎంపీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి కుమార్తె మనిషా రెడ్డి పాల్గొనడం అభినందనీయమన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ఎంపీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పుష్ప రెడ్డి, సత్యం శ్రీరంగం, సాదు ప్రతాపరెడ్డి, బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, శివ పటేల్ గౌడ్, శ్రీకాంత్ పటేల్ గౌడ్, రాము, ప్రసన్న కుమార్, అరవింద్ రెడ్డి, మేకల మైఖేల్ రేష్మ, మనీ, వాణి, తదితరులు పాల్గొన్నారు.

## లింక్డ్ఇన్ ద్వారా ఉత్తమ ఎంప్లాయర్ గా కాగ్నిజెంట్

హైదరాబాద్, ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి) : ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, కన్సల్టింగ్, వ్యాపార ప్రక్రియ సేవలను అందించే ప్రముఖ ప్రపంచ సంస్థ అయిన కాగ్నిజెంట్ ప్రతిష్టాత్మక లింక్డ్ ఇన్ ఉత్తమ కంపెనీల-2024 జాబితాలో 25 భారీ సంస్థల మధ్య 3వ స్థానాన్ని పొందిందని కాగ్నిజెంట్ సీఈఓ రవికుమార్ బుధవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ లింగ వైవిధ్యాన్ని సమర్థించేలా కాగ్నిజెంట్ శ్రామికశక్తిలో సుమారు 40 శాతం మహిళలు ఉన్నారని తెలిపారు. ఇది 36 శాతం ఐటి పరిశ్రమ యొక్క లింగ వైవిధ్యము సగటును అధిగమిస్తుందని అన్నారు. అంతే కాకుండా దేశంలో ఉన్న తమ రెండు అతిపెద్ద కేంద్రాలకు మహిళలే నేతృత్వం వహిస్తున్నారని తెలిపారు. దేశ వ్యాప్తంగా విస్తృతమైన నెట్వర్క్ కలిగి ఉన్న కాగ్నిజెంట్ శాఖలు బెంగళూరు, భువనేశ్వర్, చెన్నై, కోయంబత్తూర్, ఢిల్లీ–ఎన్ సిఆర్, హైదరాబాద్, ఇండోర్, కొచ్చి, కోల్కత్తా, మంగళూరు, ముంబై, పూణె ఉన్నాయని చెప్పారు.

## కాంగ్రెస్ పార్టీలో నాయకులు, కార్యకర్తలకు గౌరవం




కాంగ్రెస్ నేత నేవూరి వెంకట్ రెడ్డి

బీఆర్ఎస్ పార్టీలో అవమానాలు తప్ప ఏమీలేదు

**సిరిసిల్ల, ఏప్రిల్ 17, (ప్రజాజ్యోతి):** కేటీఆర్‌ను సిరిసిల్ల ఎమ్మెల్యేగా గెలిపించిన పాపానికి అవమానాలు తప్ప ఏమి మిగలలేదని, సెల్ఫీలు దిగి ఇండ్లలో ఫోటోలు పెట్టుకోవడం మాత్రమే మిగిలిందని కాంగ్రెస్ నేత, మాజీ సర్పంచ్ నేవూరి వెంకట్ రెడ్డి అన్నారు. సిరిసిల్లలో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అంకిత భావంతో పార్టీకి కేటీఆర్ కు పనిచేసినందుకు అనేక మందిని బిచ్చం బతుకు చేశాడని, నాయకులు కార్యకర్తల కళకళ తగిలి టిఆర్ఎస్ పార్టీ ఓడిపోయిందని స్పష్టం చేశారు. పదేళ్లు తన భార్య ఎల్లారెడ్డిపేట సర్పంచిగా టిఆర్ఎస్ పార్టీలో పనిచేసి చాలా నష్టపోయామని తెలిపారు. అనేక అవమానాలకు గురయ్యామని, సొంత డబ్బులు ఖర్చు చేసి గ్రామాభివృద్ధి చేశానని పేర్కొన్నారు. ప్రజల మనసు దోచుకోవడానికి సొంత డబ్బులు ఖర్చు చేశానని, గ్రామ అభివృద్ధికి జిల్లాలోనే అత్యధిక నిధులు ఖర్చు చేయడం జరిగిందని అన్నారు. ఎల్లారెడ్డిపేటలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం సొంత స్థలం ఎకరం ఇవ్వడం జరిగిందని, అయినప్పటికీ ప్రభుత్వం నుంచి డబ్బులు ఇవ్వలేదని పేర్కొన్నారు. కేటీఆర్ కు దగ్గర అయినప్పటికీ ఆయన నుంచి నేను ఎలాంటి లబ్ధి పొందలేదని వాపోయారు. పార్టీలో కార్యకర్తలు, నాయకులు ఎవరు కూడా సంతోషంగా లేరని అన్నారు. ఎల్లారెడ్డిపేట గ్రామ అభివృద్ధిలో భాగంగా డబ్బులు ఖర్చు చేశానని. 60 నుంచి 70 లక్షల డబ్బు గత బిఆర్ఎస్ ప్రభుత్వం నుంచి రావాల్సి ఉందన్నారు. గత ప్రభుత్వం సర్పంచులకు తీవ్ర అన్యాయం చేసిందని, సర్పంచులు అప్పుల పాలయ్యారని తెలిపారు. సిరిసిల్ల నేత కార్మికులకు 260 కోట్లు బతుకమ్మ చీరలకు సంబంధించిన డబ్బులు గత ప్రభుత్వం నుంచి రావాల్సి ఉందని, ఈ పాపం కేసిఆర్, కేటీఆర్ లకే తగులుతుందని మండియపడ్డారు. గత ప్రభుత్వంలో కేటీఆర్ బంధువులతో పాటు నియోజకవర్గంలో ఓ పదిమంది నాయకులు మాత్రం బాగుపడ్డారని, తమను మాత్రం గుర్తించలేదన్నారు. గత ప్రభుత్వంలో ప్రగతిభవన్లోకి వెళ్లడానికి అనుమతి కోసం ఐదేళ్లు పట్టిందని, సిరిసిల్ల నియోజకవర్గంలోని అనేకమంది నాయకులు నాలాగే ఎంతో అవమానపడ్డారని గుర్తు చేశారు. కేటీఆర్ గచ్చిబౌలిలో ఉన్న 50 ఎకరాల భూమిలో నుంచి ఒక ఎకరం భూమి అమ్మితే 50 కోట్లు వస్తాయని, ఎకరం భూమి అమ్మి వచ్చిన డబ్బులు కార్యకర్తలకు, నాయకులకు ఇచ్చి కాపాడాలని సూచించారు. గత ఎన్నికల్లో జడ్పిటిసిగా పోటీ చేసే అవకాశం వచ్చిన కేటీఆర్ వద్దని మంచి స్థానం కల్పిస్తానని మాయమాటలు చెప్పి, జెడ్పిటిసిగా కాకుండా చేశాడని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీలో నాయకులకు. కార్యకర్తలకు ఎంతో గౌరవం ఉందని, బిఆర్ఎస్ నాయకులు ఆలోచించాలని, పేదల పార్టీ కాంగ్రెస్లోకి రావాలని కోరారు. తన కుటుంబం అనేక బాధల్లో ఉన్నప్పటికీ ఏ రకంగా కూడా కేటీఆర్ సహాయం చేయలేదని తెలిపారు. విసిగి చెంది బీఆర్ఎస్ కు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరానని స్పష్టం చేశారు. అనేకమంది టిఆర్ఎస్ పార్టీలో ఉండి అప్పుల పాలై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్మిరిశెట్టి తిరుపతి, కౌన్సిలర్లు రెడ్డి నాయక్, కుడిక్యాల రవికుమార్, అర్బన్ బ్యాంకు డైరెక్టర్ నేరెళ్ల శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## చూడముచ్చటగా సీతారాముల కళ్యాణ మహోత్సవం



**మెట్‌పల్లి ప్రతినిధి ఏప్రిల్ 17 ( ప్రజా జ్యోతి) :** మెట్‌పల్లి మండలంలోని జగ్గసాగర్ రామాలయం లో ఉత్సవ మూర్తులను గ్రామంలోని హనుమాన్ ఆలయం నుండి ఎదుర్కోలు జరిపారు. ఇందులో భాగంగా ఇల్లందుల కృష్ణమాచారి పూస్తే మట్టెలు ఇవ్వగా వేద పండితుల మంత్రోచ్చారణ మధ్య శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. బుధవారం రామాలయంలో వేకువ జమున నుండి భక్తులు బారులు తీరి సీతారాములను దర్శించుకుని మొక్కులను చెల్లించుకొని సీతారాముల కల్యాణాన్ని తిలకించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఆత్మనగర్, కొండ్రికర్ల, రామాలచక్కపెట, గ్రామాల నుండి భక్తులు భారీగా తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు.

## అంజన్న సేవలో మెజిస్ట్రేట్స్



**మల్యాల, ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి)** మల్యాల మండలం ముత్యంపేట గ్రామం కొండగట్టు ఆంజనేయ స్వామి బుధవారం వేములవాడ మెజిస్ట్రేట్ జ్యోతి,సిరిసిల్ల మెజిస్ట్రేట్ ప్రవీణ్,కరీంనగర్ మెజిస్ట్రేట్ హేమలత మంచిర్యాల్ మెజిస్ట్రేట్ స్వాతి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు వేద పనులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ప్రసాదాన్ని అందజేసి ఆశీర్వదించారు.

## కమనీయం రమనీయంగా జానకి రాముని కళ్యాణ మహోత్సవం

– అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు

– భక్తులకు అన్నదాన కార్యక్రమాన్నినిర్వహించిన నిర్వాహకులు



**మెట్‌పల్లి ప్రతినిధి ఏప్రిల్ 17 ( ప్రజా జ్యోతి) :** శ్రీరామనవమి సందర్భంగా బుధవారం మెట్ పల్లి పట్టణంలోని శ్రీ కోదండ రామాలయంలో కమనీయంగా రమనీయంగా జానకి రాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగాజరిగింది. దీనిలో భాగంగా శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు దంపతులు, ఆలయ చైర్మన్ మహాజన్ నర్సింలు దంపతులు సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని ఇరుపక్షాల పెద్దలుగా అధ్యక్ష వహించి కల్యాణాన్ని ఘనంగా జరిపించారు. ప్రత్యేక కుంకుమార్చన జరిపారు అధిక సంఖ్యలో వచ్చిన భక్తులకు అవసరమైన ఏర్పాట్లను నిర్వాహకులు చేశారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కళ్యాణమండపంలో వివాహ ఉత్సవం జరగగా ఆలయంలోనీ అర్చకులు అర్చనలు, పూజలు, హోమములు తదితర కార్యక్రమాలనునిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పాల్గొని శ్రీ సీత రాముని ఆశీస్సులు పొందారు. అనంతరం భక్తులకు, ప్రజలకు ఆలయ నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రానావేణి సుజాత, ఆలయ చైర్మన్ మహాజన్ నర్సింలు, ఎస్ ఆర్ ఎస్ పి ఈ ఈ వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ చారి,పోచయ్య శివకుమార్ లతో పాటు పలువురు భక్తులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని సీతారాముల కల్యాణాన్ని విజయవంతం చేశారు.

## ఎంపీగా జీవన్ రెడ్డి గెలువాలని శ్రీ కోదండ రాముల ఆలయంలో రాజన్న, సత్యనారాయణ ప్రత్యేక పూజలు

**బీరుపూర్, ఏప్రిల్ 17 (ప్రజాజ్యోతి):** బీరుపూర్ మండలం కొల్వాయి గ్రామంలో శ్రీ కోదండ సీతారాముల ఆలయంలో శ్రీరామ నవమి జయంతి సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాంకాలి రాజన్న జగిత్యాలకు చెందిన పుల్లూరి సత్యనారాయణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా అత్యధిక మెజారిటీతో గెలువాలని జీవన్ రెడ్డి పేరు మీద ప్రత్యేక అర్చనలు చేపించి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం రాజన్న సత్యనారాయణ మొక్కులు చెల్లించుకోని పండ్లు స్వీట్స్ పంచిపెట్టారు.



## కన్నుల పండుగగా శ్రీ సీతారాముల కళ్యాణం

- పట్టు వస్త్రాలు సమర్పించిన జిల్లా కలెక్టర్..
- స్వామివారిని దర్శించుకున్న మంత్రి పొన్నం..
- సాదాసీదాగా కళ్యాణం తిలకించిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి..
- భారీగా పోలీసు బందోబస్తు..
- రైస్ మిల్లర్ల ఆధ్వర్యంలో మహా అన్నదానం..
- పలు స్వచ్ఛంద సంస్థల సామాజిక సేవ..
- జైశ్రీరామ్ నామస్మరణతో మార్మోగిన ప్రాంగణం..









**జమ్మికుంట, ఏప్రిల్17( ప్రజా జ్యోతి):** అపర అయోధ్య ఇల్లందకుంటలో శ్రీ సీతారాముల కల్యాణం బుధవారం వైభవంగా నిర్వహించారు. శ్రీరామ నవమి సందర్భంగా ఉదయాన్నే ఉత్సవ మూర్తులను సర్వాంగ సుందరంగా అలంకరించి పల్లకిలో ఊరేగించారు. సీతా సమేతంగా రాముల వారిని ప్రత్యేక పల్లకీలో ఆలయ ప్రధాన ద్వారం నుంచి పల్లకిపై మేళ తాళాలతో స్వామి వారికి ఎదుర్కోళ్లు నిర్వహించారు. కళ్యాణ మండపంలోకి తీసుకొచ్చారు..వేడుకల్లో మహిళల కోలాట నృత్యాలు,డప్పు వాయిద్యాలు ఆకట్టుకున్నాయి. అనంతరం ప్రభుత్వం తరఫున కలెక్టర్ పమేలా సత్పతి, ఆలయ కార్యనిర్వాహక అధికారి కందుల సుధాకర్ స్వామి వారికి సమర్పించిన ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలను మేళతాలాలతో కళ్యాణ మండప వేదిక వద్దకు తీసుకొనిరగా పూజారులు ఉత్సవ మూర్తులకు పట్టు వస్త్రాలు అలంకరించారు...ముత్యాలు, పగడాలు, పచ్చలహారంతో సీతారాములు మెరిసిపోయారు. ఆలయ ప్రధాన అర్చకులు శేషం రామాచార్యులు, ఆలయ అర్చకులు వంశీధరాచార్యులు, శేషం సీతారామాచార్యులు వేదమంత్రోశ్చారణ మధ్య కల్యాణం తంతు ప్రారంభించారు. మొదట స్వామివారికి యజ్ఞోపవీతం చేయించారు. అభిజిత్ లగ్న సుముహూర్తమున మధ్యాహ్నం 12:30 గంటలకు శ్రీ సీతారాములకు జీలకర్రబెల్లం కార్యక్రమాన్ని జరిపించారు. మంగళసూత్రం రాములోరి చేతి దగ్గర స్పర్శించి మాంగళ్యధారణ చేయించారు. ఏడాదికోసారి జరిగే అద్భుతఘట్టం రాములోరి కళ్యాణం చూసి భక్తులంతా పులకించిపోయారు. కొలిచిన వారి కొంగుబంగారంగా ప్రతీతి ఉన్న అపర భద్రాద్రి రామయ్య కళ్యాణంలో పాల్గొన్న భక్తులు రామనామాన్ని స్మరించారు. కళ్యాణ వేదిక ప్రాంగణమంతా భక్తుల జయజయ నినాదాలతో, మార్మోగిపోయింది...

● **ముత్యాల తలంబ్రాలు- పట్టు వస్త్రాలు సమర్పించిన జిల్లా కలెక్టర్:**

సాధారణంగా ఇల్లందకుంట శ్రీ సీతారాముల కళ్యాణం కి ప్రతి ఏటా ఆనవాయితీగా శ్రీరామ నవమికి ప్రభుత్వం తరఫున జిల్లా మంత్రి అయిన నియోజకవర్గ ఎమ్మెల్యే కానీ పట్టువస్త్రాలు,ముత్యాల తలంబ్రాలు సమర్పిస్తారు. అయితే ప్రస్తుతం తెలంగాణలో లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలవుతుండడం తో ఈ సారి ప్రభుత్వం తరఫున కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. అనంతరం సీతారాముల కళ్యాణ అంతు పూర్తయింతవరకు సాధారణ భక్తుల వలె కళ్యాణాన్ని తిలకిస్తూ మొక్కులు చెల్లించారు....

● **రాములవారిని దర్శించుకున్న మంత్రి పొన్నం దంపతులు:**

ఇల్లందకుంట శ్రీసీతారామచంద్రస్వామి కల్యాణానికి జిల్లాలోని అందరు అధికారులు హాజరై స్వామి వారికి మొక్కులు చెల్లించుకున్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ దంపతులు సీతారాముల కళ్యాణం ఘట్టం కంటే ముందే హాజరై గర్భగుడిలో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.. అనంతరం బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు పరిశీలించారు..భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులకు తెలిపారు.. వారి వెంట హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం కళ్యాణ వేదిక వద్ద సీతారాముల కళ్యాణం పూర్తి అయ్యేంత వరకు కళ్యాణం వీక్షించారు..

● **సాదాసీదాగా కళ్యాణం తిలకించిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, మాజీ ఎంపీ బోయినపల్లి**

అపర భద్రాద్రి, శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి హాజరైన రాజకీయ ప్రముఖులు ఎన్నికల కోడ్ నేపథ్యంలో సాదాసీదాగా వచ్చి కళ్యాణం తిలకించారు.. హుజురాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దంపతులు సీతారాముల కళ్యాణ మహోత్సవానికి పట్టు వస్త్రాలు తలంబ్రాలను కళ్యాణ వేదిక వద్దకు సాదాసీదాగా మోసుకొని వచ్చి ఆలయ అర్చకులకు అందించారు అనంతరం వారు కళ్యాణ మండపం ఎదురుగా సాదాసీదాగా నేలపై కూర్చొని కళ్యాణ ఘట్టం తిలకించారు..అనంతరం కళ్యాణ వేదిక వద్దకు వచ్చిన మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ దంపతులు స్వామివారిని దర్శించుకుని కళ్యాణ వేదిక ఎదురుగా వారు కూడా నేలపై కూర్చొని సీతారాముల కళ్యాణ ఘట్టం పూర్తయింతవరకు జైశ్రీరామ్ నామస్మరణతో కళ్యాణాన్ని తిలకించారు....

● **భారీగా పోలీసు బందోబస్తు..**

ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో కరీంనగర్ సీపీ అభిషేక్ మహంతి ఆదేశాల మేరకు హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జీ భారీగా పోలీసుల బందోబస్తు నిర్వహించారు. ఉదయం నుంచే బైపాస్ రూట్‌లలో వాహనాలను మళ్లించారు.. భక్తుల అధిక సంఖ్యలో రావడంతో పోలీసులు కొంత మందిని అడ్డుకోవడంతో ఇబ్బందులు పడ్డారు. ముందు అనుకున్న ప్రకారమే ప్రజా ప్రతినిధులు తో కొంత మందిని మాత్రమే లోపలికి పంపించి మిగతా వారిని ఆపివేశారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా కల్యాణం వేడుకలు సజావుగా జరగడంతో ఊపిరి పీల్చుకున్నారు...

● **రైస్ మిల్లర్ల ఆధ్వర్యంలో మహా అన్నదానం :**

శ్రీ సీతారామచంద్రస్వామి కల్యాణం అనంతరం అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. కల్యాణ వేడుకలకు హాజరైన భక్తులకు జమ్మికుంట రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యాక్రమం నిర్వహించారు..సుమారు 40వేల మంది కి సరిపడా భోజనాలు పలురకాల కూరగాయలతో చేపించారు..

● **పలు స్వచ్ఛంద సంస్థల సామాజిక సేవ:**

వేసవి కాలం కావడం, ఎండ ఎక్కువగా ఉండడంతో ఇల్లందకుంట పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ముందస్తుగానే వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. సత్యసాయి సేవా సంస్థ, కల్కిభగవన్ సేవ సమితి, శ్రీ అఖిలభారత అయ్యప్ప సేవా ట్రస్ట్, వివిధ స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు కళ్యాణ మండపంలో మంచి నీటిని, మజ్జిగను, పాలు బిస్కెట్లు బెల్లం పారకం ఉచితంగా పంపిణీ చేశారు.


ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్డీఓ రమేష్ బాబు,స్థానిక తహసిల్దార్ రాణి, ఆలయ ఈవో సుధాకర్, హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్, జమ్మికుంట రూరల్ సీఐ కిషోర్, ఇల్లందకుంట ఎస్సై రాజ్ కుమార్, వీణవంక ఎస్ఐ తిరుపతి, కరీంనగర్ జెడ్పీ చైర్ పర్సన్ కనుమల్ల విజయ - గణపతి,ఇల్లందకుంట ఎంపీపీ సరిగొమ్ముల పావని- వెంకటేష్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

## శ్రీరామ నవమికి ముస్తాబైన ఆలయాలు రాములోరి కళ్యాణానికి ఏర్పాట్లు పూర్తి



**జగిత్యాల అర్బన్, ఏప్రిల్ 16 (ప్రజాజ్యోతి):** శ్రీరామ నవమిని పురస్కరించుకుని బుధవారం సీతారాముల కళ్యాణం కోసం జగిత్యాల జిల్లాలోని ఆలయాలు రంగు రంగుల విద్యుత్ దీపాలు అమార్చడంతో పాటు ఆలయాలకు నూతనంగా రంగులు వేసి నిర్వాహకులు ముస్తాబు చేశారు. సీతారాముల కల్యాణాన్ని వైభవంగా జరిపించేందుకు జగిత్యాల జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయం విద్యుద్దీపాలతో చలువ పందిళ్లు వేయడమే కాకుండా మంచినీటి వసతి కల్పించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండ దేవస్థానం పక్షాన అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ దివాకర ఆధ్వర్యంలో కొండగట్టులో శ్రీరామ నవమి హనుమాన్ జయంతి వేడుకల ఏర్పాట్ల గురించి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా పంచాయతీ అధికారి దేవరాజు జిల్లా వైద్యాధికారి పుప్పాల శ్రీధర్ జిల్లా అటవిశాఖాధికారి వెంకటేశ్వర్ రావు జిల్లా పౌర సంబంధాల అధికారి భీమ్ కుమార్ ఈఓ జగిత్యాల డీఎస్పీ రఘుచందర్ తధితరులు పాల్గొన్నారు. జగిత్యాల సమీపంలోని ధరూర్ క్యాంపులో గల సీతారామచంద్ర స్వామి ఆలయంలో కల్యాణం సందర్భంగా భక్తులకు ఇబ్బందులు కలుగకుండా చలువ పందిళ్లు వేసి తాగునీటి వసతిని కల్పించారు. జగిత్యాల పట్టణంలోని మార్కండేయ స్వామి దేవాలయం జగిత్యాల విద్యానగర్ రామాలయం ధర్మపురి కోరుట్ల గొల్లపల్లి మెట్పల్లి బతికేపల్లి చందయ్యపల్లె వేల్గొండ దొంతాపూర్ వెల్గటూర్ కోడీమ్యాల తదితర మండలాల్లోని హనుమాన్ రామలయాల్లో రాములోరి కల్యాణానికి నిర్వహకులు అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. జగిత్యాల సమీపంలోని చిన్నగట్టుపై వెలిసిన ఆంజనేయ స్వామి ఆలయం నేటి శ్రీరామనవమికి ముస్తాబైంది. చిన్నగట్టు ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు చిట్ల అంజన్న నేతృత్వంలో జరిగే ఉత్సవానికి పెద్ద ఎత్తున భక్తులు హాజరవుతారని అందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని గట్టుపైన దాతల సహకారంతో హైమాస్ లైట్లు అమార్చమని తెలిపారు. అన్ని ఆలయాల్లో హాజరైన భక్తులకు నిర్వాహకులు అన్నదానం కార్యక్రమం చేపట్టనున్నారు.

## ఘనంగా సీతారాముల కల్యాణం



**కోరుట్ల ఏప్రిల్ 17 ప్రజా జ్యోతి:** పట్టణంలోని అధిపరాతన దేవాలయం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సీతారాముల కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. బుధవారం శ్రీరామనవమి పురస్కరించుకొని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అర్చకులు వీర్నంది నరసింహ చారి ఆధ్వర్యంలో సీతారాముల కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండే స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించి మధ్యాహ్నం కళ్యాణాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు ప్రముఖులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## పలు దేవాలయాల్లో శ్రీరాముని కళ్యాణం

ముదిగొండ ఏప్రిల్ 17(ప్రజా జ్యోతి)
మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న పలు దేవాలయాల్లో శ్రీరామనవమి పండగ పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయ పూజారి మునగలేటి రమేష్ శర్మ



బుధవారం శ్రీరాముని కళ్యాణం వైభవంగా నిర్వహించారు. భక్త ప్రజానీకం నూతన వస్త్రాలు ధరించి ఆలయాలను సందర్శించి సీతారామ కళ్యాణం కళ్యాణంలో పాల్గొని తిలకించారు. ఈసందర్భంగా స్వామివారును దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం దేవాలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన అన్నదానాన్ని ప్రజలందరకు వడ్డించారు.

## శ్రీరామ నవమి వేడుకల్లో మడత

ప్రతిచోట గుడి అభివృద్ధికి ఆర్థిక సహాయం

ఇల్లందు, ఏప్రిల్ 17, ప్రజాజ్యోతి:
సర్వ మతాల పండుగలకు వెళుతూ, తనకు తోచిన ఆర్థిక సాయం అందజేస్తూ అందరి బంధువుగా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్





ఆదర్శంగా నిలుస్తున్నారు. బుధవారం శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని మడత వెంకట్ గౌడ్ పట్టణంలోని పలు ఆలయాల్లో దేవుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఆలయం, మండపాల వద్ద రూ. 5 నుండి రూ. 10 వేలు గుడి అభివృద్ధికి ఉడతా భక్తిగా తన వంతుగా ఆర్థిక సాయం అందజేస్తున్నారు. ప్రస్తుత రోజుల్లో గుడికి వచ్చి చూసి పోయే నాయకులు ఉన్నారే తప్పా ఆలోచించి ఆర్థిక సాయం చేసేవారు కరువయ్యారని చెప్పొచ్చు. వినాయక చవితి, దసరా వేడుకలకు కేరాఫ్ అడ్రస్ గా ఇల్లందు పేరును రాష్ట్ర స్థాయిలో మారు మ్రోగించిన ఘనత కేవలం మడత వెంకట్ గౌడ్ కు మాత్రమే దక్కుతుందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. రంజాన్, క్రిస్మస్ పర్వదినాల్లో పేదలకు ఆర్థిక సాయం అందజేస్తున్నారు. ఇదే కాక తన వద్దకు సమస్యతో వచ్చిన నిరుపేదలకు అండగా ఉంటూ నేనున్నానని భరోసా, దైర్యం ఇస్తున్నారు. ధనం కంటే మానవత్వం గొప్పదని నిరూపిస్తున్నారు మడత వెంకట్ గౌడ్. ప్రజలలో మమేకమవుతూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకోవడం ఆయనకు నిత్యం దినచర్యగా మారింది. పదవి ఉన్నా లేకపోయినా ప్రజాసేవ చేస్తూ వారి మనసుల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారు. అదేవిధంగా శ్రీరామనవమి సందర్భంగా పలు ఆలయాల వద్ద అన్నదాన కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మడత అభిమానులు, బందుమిత్రులు పాల్గొన్నారు.

## శ్రీరామ మహా పట్టాభిషేకానికి గవర్నర్ రాక


భద్రాచలం, ఏప్రిల్ 17, ప్రజాజ్యోతి
నేడు జరగనున్న మహా పట్టాభిషేకం కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ విచ్చేయునందున విధులు కేటాయించిన అధికారులు ఉదయం 6 గంటలకే



కేటాయించిన విధులకు హాజరుకావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. గవర్నర్ పర్యటనపై బుధవారం ఐటీసీ విశ్రాంతి భవనంలో రెవెన్యూ, డిఆర్ డిఎ, జడ్పి, పంచాయతీ రాజ్ తదితర శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్రీరామ వేడుకలకు విధులు కేటాయించిన సెక్టార్ల అధికారులు సకాలంలో సెక్టార్లకు చేరుకొని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు పర్యవేక్షించారని, మహా పట్టాభిషేకం కార్యక్రమాలకు కూడా స్ఫూర్తితో ఉదయం 6 గంటలకు సెక్టార్లకు చేరుకొని ఏర్పాట్లు పర్యవేక్షించాలని ఆమె పేర్కొన్నారు. గవర్నర్ టైం టు టైం షెడ్యూల్ ఫాలో కావాలని ఆమె అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, డిఆర్డిఓ విద్యాచందన, జడ్పి సీఈవో ప్రసూన రాణి, డిపిఓ చంద్రమౌళి, ఆర్డిఓలు దామోదర్ రావు, మధు, ఎస్డీసి సుమ తదితరులు పాల్గొన్నారు.

## గద్దల రమేష్ కు ఈనెల 20న సన్మానం

పాల్వంచ, ఏప్రిల్ 17, ప్రజాజ్యోతి
మండల పరిధిలోని దంతేలబోర కు చెందిన మాజీ సర్పంచ్ గద్దల రమేష్ భద్రాద్రి జిల్లా మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఈనెల 20న పాల్వంచ మండల కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్ వజ్ర ఇన్ హొటల్ లో ఘన సన్మానానికి ఆ సంఘ నేతలు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ పిడమర్తి రవి నేతృత్వంలో రమేష్ కు



ఈ నెల20న శనివారం ఉదయం 11.00 గంటలకు వజ్ర హొటల్లో ఘన సన్మానం ఏర్పాటు చేసినట్లు సంఘ జేఏసీ రాష్ట్ర కమిటీ ఓ ప్రకటన విడుదల చేసింది భద్రాద్రి జిల్లా జేఏసీ నాయకులు, అభిమానులు, శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొని సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# అత్తమామల వేధింపులు తాళలేక ఇంటి ముందే కోడలు నిరసన

### మండుటెండలో నడి రోడ్డుపై రెండుగంటల పాటు కూర్చొన్న కోడలు

### భర్త చనిపోయి నెల రోజులు గడవకముందే అత్తింటి వేధింపులు

### అత్తమామలు బావ తోటి కోడలు నుంచి ప్రాణహాని ఉందంటూ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

### నడిరోడ్డుపై కన్న బిడ్డను చూసి కన్నీటి పర్యంతమైన తల్లిదండ్రులు

బోనకల్, ఏప్రిల్ 17, ప్రజాజ్యోతి:
తన భర్త చనిపోయి నెల రోజుల గడవక ముందే అత్తింటి వేధింపులు తాళలేక మండుటెండలో మంగళవారము వారి ఇంటి ముందే కూర్చొని తనకు న్యాయం చేయాలంటు సుమారు రెండు గంటల పాటు ఎండలో కూర్చున్న ఘటన పోలీస్ స్టేషన్ కు కూత వేటు దూరంలో చోటచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే మండల కేంద్రంలోని బోస్ బొమ్మ సెంటర్ లో కూల్ డ్రింక్స్ వ్యాపారం చేసుకుంటు బండి యాకోబు నివాసం ఉంటున్నాడు. యాకోబుకు ముగ్గురు కుమారులు సంతానం ఉన్నారు. అతని రెండవ కుమారుడు బండి సురేశ్ ఇటివలే రైలు ప్రమాదంలో అనుమానాస్పదంగా మృతీ కూడా చెందడం జరిగింది. ఇదిలా ఉండగా తన భర్త కర్మ జరిగిన తరువాత నుంచి అత్తింటి వేధింపులు తాళలేక పోతున్నానని బండి రచన కన్నీటి పర్యంతమైంది. ఖమ్మం పట్టణానికి చెందిన కిల్లా సుబ్రమణ్యం కుమార్తె బండి రచన ఖమ్మం జిల్లా కలెక్టరేట్ లోని హార్టికల్చర్ విభాగంలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తుంది. ఆమెకు యాకోబు రెండవ కుమారుడు సురేశ్ తో ఫిబ్రవరి 23న,2022 వ సంవత్సరంలో వివాహం జరిగింది. వారి వివాహం అనంతరం కొన్ని రోజుల వరకు అన్యోన్యంగా ఉంటూ వచ్చారు. కొన్ని నెలల తరువాత అత్తమామలు బండి యాకోబు,విజయకుమారి,బావ చిరంజీవి,తోటి కోడలు క్రిష్ణ ప్రియాంకల జోక్యంతో వారి కుటుంబంలో కలహాలు చెలరేగాయి. రచనది తమ మతం కాదంటూ అనేక విధాల వేధించే వారిని వాపోయింది. తన యొక్క అత్తమామలు, బావ,తోటి





కోడల నుంచి తనకు ప్రాణహాని ఉందంటూ స్థానిక పోలీస్ స్టేషన్లో వారిపై ఫిర్యాదు చేయడం జరిగింది. తన భర్త బ్రతికి ఉండగా అతనికి,వారి సోదరుడికి మధ్య ఆర్థికపరమైన లావాదేవీలు విషయంలో వివాదాలు జరిగేవని తెలిపింది. తన సూరిటీతో సుమారు వివిధ బ్యాంకుల్లో 35 లక్షల రూపాయల మేర లోన్లు తీసుకొని వ్యాపారానికి ఉపయోగించారని తెలిపింది. తన భర్త మరణ అనంతరం అత్తమామలు తనని డ్యూటీకి వేళ్ళు సమయంలో తన హ్యాండ్ బ్యాగు,బెడ్ రూమ్ లోకి వచ్చి నా కుమారుడి యొక్క లాప్ టాప్,ఛార్జర్ కనిపించడం లేదు నీవే దొంగిలించావు అంటూ తనని ప్రతీ రోజు వేధిస్తూ తనపై దొంగతనం నెపం మోపుతున్నారని తెలిపింది. తాను ఇంట్లో ఒంటరిగా నిద్రిస్తున్న సమయంలో తన తోటి కోడలు బండి కృష్ణ ప్రియాంక,అత్త విజయ్ కుమారి కలిసి తన మొహంపై దిండుతో నొక్కి చంపే ప్రయత్నం చేసినట్లు ఆమె తెలిపింది. తన భర్త చనిపోయిన దగ్గర నుంచి నా కుమారుడు నిన్ను చేసుకోవడం వల్లే చనిపోయాడంటూ అత్తమామలు ప్రతిరోజు మానసికంగా వేధించే వారిని తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది. తన కుటుంబ సభ్యులు ఎవరైనా ఇంటికి వచ్చిన వారి యొక్క బ్యాగులు చెక్ చేసేన తరువాతే వారిని లోనికి అనుమతించే వారని ఆమె తెలిపింది. తన భర్త కూడ తాను డ్యూటీ కి వెళ్లాలంటే తనతో పాటు అతను వచ్చేవాడని ఒకవేళ అతను రాని సమయంలో నేను డ్యూటీకి వెళ్లే సమయంలో అతనికి గూగుల్ లొకేషన్స్ తో ఫోటోలు పెట్టమనే వాడని కూడ తెలిపింది. సురేశ్ ఖమ్మం పట్టణంలోని ముస్తఫా నగర్ నందు ల్యూమినస్ బ్యాటరీ షాప్ నడిపిస్తూ ఉండేవాడని ఆమె తెలిపింది. అత్తింటి వేధింపులు తాళలేక తాను రోడ్డుపై వచ్చి కూర్చున్నట్లు ఆమె తెలిపింది. తననీ చంపితే తన ద్వారా తీసుకున్న 35 లక్షల రూపాయల లోన్ అమౌంట్ మాఫీ అవుతుందనే ఎత్తుగడ వేసి తనని చంపే ప్రయత్నం చేస్తున్నారని తెలిపింది. ఏమీ జరిగిందో ఏమో కానీ తన భర్త సురేశ్ ట్రైన్ ప్రమాదంలో దుర్మరణం చెందడం పట్ల తనకు అనుమానం ఉందని,అతను చివరిగా ఎవరితో ఫోన్ మాట్లాడాడో ఫోన్ కాల్ లిస్ట్,రికార్డ్ బయట పెట్టాలని,అలాగే తన అత్తమామలు,బావ చిరంజీవి,తోటి కోడలు క్రిష్ణ ప్రియాంక నుంచి తనకు ప్రాణ హాని ఉందంటూ స్థానిక పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసినట్లు రచన తెలిపింది. తన బిడ్డ నడి రోడ్డుపై మండుటెండలో ఉండటం చూసిన తండ్రి సుబ్రమణ్యం,ఆమె తల్లీ,సోదరిలు చూసి కన్నీటి పర్యంతమైయ్యారు.
సుఖంగా బ్రతుకుతుందని అత్తింటికి పంపిస్తే ఇక్కడ పడే నరకయాతన ఇన్ని రోజులు తన బిడ్డ ఏ నాడూ తమకి చెప్పలేదని వాపోతున్నారు. తమ బిడ్డకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామని తెలిపారు.

## అంగరంగ వైభవంగా శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం

ఎర్రుపాలెం, ఏప్రిల్ 17, ప్రజాజ్యోతి:
మండలంలోని మీనవోలు గ్రామంలో శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయంలో అంగరంగ వైభవంగా కనులు పండుగా శ్రీ



సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం జరిపించారు. ఉదయం ప్రాత:కాల సమయమున మంగళ వాయిద్యాలతో ఆలయంలో మావిడకు తోరణాలు కట్టారు. తదుపరి మంగళ వాయిద్యాలతో సీతారామచంద్రమూర్తికి పట్టు వస్త్రాలు, పెళ్లి పీటలు, గరిగముంత, బాసికాలు, మంగళ సూత్రాలు తీసుకొచ్చారు. శాస్త్రముగా విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం, మండపారాధనలు, శ్రీ రామచంద్రస్వామిని వరునిగా, సీతమ్మ తల్లిని వధువుగా పూజించి దేవస్థాన అర్చకులు కాశ వజ్జుల రాము చే శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం రమణీయంగా ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడేలా జరిపించారు. విచ్చేసిన భక్తులకు వేసవి తాపం దృశ్య మంచినీరు అందించినారు. విశేషముగా అందరికీ అన్న ప్రసాదము వితరణ చేసినారు. రామరసం అను



పిలవబడు పానకం పంపిణీ చేసారు. సాయంత్రం ఆరు గంటల నుండి గ్రామ సేవగా వాహనంపై సీతారామచంద్రస్వామి వారిని ఊరేగించినారు. ఈ కార్యక్రమానికి బజరంగ్ దళ్ సభ్యులు విశేష సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో శీలం అంజిరెడ్డి, ముక్కర సంజీవరెడ్డి, కుడుముల మధుసూదన్ రెడ్డి, బజరంగ్ దళ్ సభ్యులు పురం వెంకటరమణ, యన్నం ప్రకాష్ రెడ్డి, పసుపులేటి రామకృష్ణ, కాసిన ఉపేంద్ర, బొగ్గుల సుధాకర్ రెడ్డి, కుడుముల అశోక్ రెడ్డి, అంకాల్ రెడ్డి గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో తుమ్మల

ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 17 ప్రజా జ్యోతి.
శ్రీ.శ్రీ.శ్రీ రామచంద్ర స్వామి దేవస్థానం శ్రీ సిటీ లో శ్రీరామనవమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం లోక కళ్యాణం



కోసం ఎన్నో త్యాగాలకోర్చిన సీతారాములు పవిత్రబంధ మైన సీతారాముల ఆశీస్సులు అందరికీ ఉండాలని సుఖ సంతోషాలతో జీవనం కొనసాగించాలని ఆ దివ్య మూర్తులను ప్రార్ధించిన మన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు గౌరవ శ్రీ తుమ్మల నాగేశ్వరరావు. అనంతరం శ్రీ సిటీలోనే రామ మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు,చెరువు బజార్ లోనే శ్రీ అభయాంజనేయ స్వామి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు శుభాకాంక్షలు తెలియజేసి,ట్రంకు రోడ్డు లోని శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ సమేత గుంటు మల్లేశ్వర స్వామి గుడి దగ్గర సీతారామ కళ్యాణాన్ని తిలకించి భక్తులతో ఆశీర్వాదాలకు తీసుకొని, టీఎన్జీవో స్ ఫంక్షన్ హాల్ పక్కన రామాలయంలో పూజలు నిర్వహించి శ్రీ సిటీ రామాలయంలో కళ్యాణ అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి బస్ డిపో రోడ్ లోని మోర్ సూపర్ మార్కెట్ దగ్గర ఆంజనేయస్వామి గుడిలో సీతారామ



కళ్యాణ మహోత్సవంలో పాల్గొని,శ్రీనివాస నగర్ అయ్యప్ప గుడి స్వామి దగ్గర బేస్త బజార్లో సీతారామ కళ్యాణం లో పాల్గొని భక్తులకు శుభాభినందనలు తెలియజేశారు.. పాల్గొన్న ముఖ్య నాయకులు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ దుర్గ ప్రసాద్, బాలసాని లక్ష్మీనారాయణ, రాయల నాగేశ్వరావు సాదు రమేష్ రెడ్డి, బాలగంగాధర్ తిలక్, మిక్కిలినేని నరేందర్,గరికపాటి వెంకట్రావు,నున్న రత్నా రావు,బండి జగదీష్,కమతం రామకృష్ణ,పాలేపు వెంకట రమణ ,పాలకుర్తి నాగేశ్వరరావు, బాణాల లక్ష్మణ్,మందూరి సైదారావు, కార్పొరేటర్లు దుద్దుకూరి వెంకటేశ్వర్లు ,రాపర్తి శరత్,మందూరి ప్రసాద్ ,దొడ్డ నగేష్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మండలంలో వైభవంగా రాములోరి కళ్యాణం

### పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలు.

కారేపల్లి, ఏప్రిల్ 17, ప్రజా జ్యోతి
శ్రీ రామనవమిని పురస్కరించుకొని బుధవారం వైభవంగా సీతారాముల వారి కళ్యాణం కార్యక్రమాలు జరిగాయి. సింగరేణి మండల వ్యాప్తంగా వివిధ ఆలయాలను రంగురంగుల దీప కాంతులతో శోభాయమానంగా తీర్చిదిద్దారు. అనేక ఆలయాలతో పాటు పలు గ్రామాల్లోని ప్రధాన కూడళ్లలో సైతం భక్తులు రాముల వారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మండల కేంద్రమైన సింగరేణి గ్రామంలో రైల్వే స్టేషన్ రోడ్డులో ని శ్రీ విఘ్నేశ్వర విశ్వేశ్వర సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో నాగ సాయి శర్మ ఆధ్వర్యంలో చిన్ని శ్రీనివాసరావు లక్ష్మి కుమారి దంపతులు పీటల మీద కూర్చొని కళ్యాణ క్రతువు నిర్వహించారు. అదేవిధంగా కారేపల్లి బీసీ కాలనీలోని సాయిబాబా ఆలయంలో చౌడవరపు రమేష్ కవిత, మైలవరపు సాయి భరత్ లావణ్య, ఆమంచి బిక్షపతి సునంద, జంగా వెంకటేశ్వర్లు స్వరూపారాణి, సినిమా హాల్ సెంటర్లో అశోక్ బూబ్ జయశ్రీ, శ్రీనివాసరావు దంపతులు పీటల పైన కూర్చొని సీతారామచంద్ర స్వామి కళ్యాణాన్ని జరిపించారు. కాగా స్థానిక సినిమా హాల్ సెంటర్లో ఇల్లందుకు చెందిన వైష్ణవి మిల్క్ యజమాని మురళీధర్ భూతాడ అండ్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించగా, కారేపల్లి సిఐ బి తిరుపతిరెడ్డి, ఎస్సై రాజారాం ప్రారంభించారు. భిక్యా తండా రామాలయంలో వైభవంగా సీతారామచంద్రస్వామి కళ్యాణం వేడుకలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.



## అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలు

బోనకల్, ఏప్రిల్ 17, ప్రజా జ్యోతి:
మండల వ్యాప్తంగా సీతారాముల కల్యాణం సందర్భంగా మండల వ్యాప్తంగా గల రామాలయాలలో సీతారామ కళ్యాణం వైభవపేతంగా జరుపుకున్నారు. సీతారాముల కళ్యాణం తిలకించడానికి ఆయా గ్రామాల భక్తులు గ్రామ పెద్దలు వేకువజామునే స్థానాలు ఆచరించి భక్తిశ్రద్ధలతో



సీతారామ కళ్యాణంలో పాల్గొన్నారు. శ్రీ సీతరామచంద్ర ఆలయంలో సీతారామ కళ్యాణం జరిపించుటకు పీటల మీద కూర్చున్న దంపతులు స్వామివారి కళ్యాణాన్ని, వేదమంత్రాల నడుమ మంగళ వాయిద్యాలతో భక్తిశ్రద్ధలతో,వైభవంగా జరిపించారు, సీతారామ చంద్ర స్వామి తలంబ్రాలను కిలారు రామకోటేశ్వరరావు సమర్పించారు. కళ్యాణ%శీ% అనంతరం ఆ యొక్క అక్షింతలు అందరూ తమ తలపై చల్లుకొని తమ కోర్కెలు నిరావేరాలని భక్తితో వేడుకున్నారు. అనంతరం పులిహోర ప్రసాదాన్ని భక్తులందరికీ అందించారు, ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్లు, భక్తులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గేటు కారేపల్లి లో ఘనంగా సీతారాముల కళ్యాణం

కారేపల్లి, ఏప్రిల్ 17, ప్రజా జ్యోతి:
సింగరేణి మండల పరిధిలోని పలు గ్రామాలతో పాటు గేటు కారేపల్లి గ్రామంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు.









బుధవారము శ్రీరామనవమి సందర్భంగా మండల పరిధిలోని గేటు కారేపల్లి లో నవమి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కళ్యాణాన్ని నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవం తోటకూర పిచ్చయ్య సత్యవతి దంపతులు కళ్యాణపు తంతును నిర్వహించారు. ఈ కళ్యాణపు కార్యక్రమం పూజారి వలివేటి సురేష్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. కళ్యాణ అనంతరం భక్తులకు బెల్లం పానకంతో పాటు మహా అన్నదానం నిర్వహించారు. అనంతరం సాయంత్రం స్వామివారి ఉత్సవ విగ్రహాలను కోలాట బృందం తో గ్రామ పురవీధులలో ఊరేగింపు నుత్యాలతో, భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.

### అయోధ్యలో అద్భుత ఘట్టం

# ఆవిష్కరణ

మొదటిపేజీ తరువాయి..

పరిమాణంలో కొన్ని నిమిషాల పాటు ప్రసరించాయి. మూడో అంతస్తు నుంచి గర్భగుడిలోని బాలరాముడి విగ్రహం నుదుటిపై సూర్యకిరణాలు ప్రసరించేలా అయోధ్య ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పరిమిత సంఖ్యలో పైపులు, కుంభాకార, పుటాకార కటకాలతో ఒక వ్యవస్థను రూపొందించారు. ఆలయ శిఖర భాగంలో సూర్యకాంతి గ్రహించేందుకు ఒక పరికరాన్ని ఏర్పాటు చేశారు. అక్కడి నుంచి పైపులోపలికి కాంతి ప్రసరించి తిలకంగా కన్పించింది. బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రోఫిజిక్స్(ఐఐఏ) శాస్త్రవేత్తలు, పరిశోధకుల సాయంతో కేంద్ర భవన నిర్మాణ పరిశోధన సంస్థ(సీబీఆర్ఐ) శాస్త్రవేత్తలు ఆలయాన్ని ప్రత్యేకంగా నిర్మించారు. ప్రతి శ్రీరామ నవమి రోజున శ్రీరాముడి విగ్రహంపై ఈ తిలకం దిద్దేలా ఏర్పాట్లు చేశారు. అయితే, ఏటా సూర్యకిరణాలు అక్కడే ఎలా పడతాయి? వాతావరణంలో మార్పులు వస్తుంటాయి కదా? గ్రహాల పరిభ్రమణం, సమయం ఒకేలా ఉంటుందా? అన్న ప్రశ్నలు తెరపైకి వచ్చాయి. ఈ సమస్యను అధిగమించేందుకు గడియారంలో ముల్లులు తిరిగేందుకు ఉపయోగించే పరిజ్ఞానం తరహాలో గేర్ టీత్ మెకానిజం వినియోగించారు. సూర్యకాంతిని గ్రహించే పరికరం వద్దే మరో పరికరం ఉంచారు. ఇది కాంతిని గ్రహించే అద్దాన్ని 365 రోజులు స్వల్పంగా కదుపుతూ ఉంటుంది. మళ్లీ నవమి రోజు వారు



అనుకున్న చోటుకు తీసుకొస్తుంది. అంతకుముందే ఏటా శ్రీరామనవమి వచ్చే కాలాన్ని సెకన్లతో సహా లెక్కలు వేశారు. ఈ లెక్కల సాయంతో సూర్యకిరణాలు ప్రసరింపజేసే పరికరాలు, వ్యవస్థను రూపొందించారు. ఈ వ్యవస్థ 19 ఏళ్లు నిరాటంకంగా పనిచేస్తుంది. ఆ తర్వాత మరోసారి సమయాన్ని సరిచేయాలని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఇకపోతే శ్రీరామనవమి వేడుకలతో ఆధ్యాత్మిక శోభతో అయోధ్య పరవశించింది. రామ్ లల్లా సూర్య తిలకం కార్యక్రమానికి ముందు ఆలయ అర్చకులు బాల రాముడికి దివ్య అభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. రామనవమి సందర్భంగా తెల్లవారుజామునే ఆలయం తెలిచి భక్తులకు దర్శనానికి అనుమతి ఇచ్చారు. భక్తులు పోటెత్తడంతో అర్ధరాత్రి వరకు ఆలయం తెరిచే ఉంటుందని, మొత్తం 19 గంటల పాటు దర్శన ఏర్పాట్లు కల్పిస్తామని ఆలయ పూజారులు తెలిపారు. ఈ క్రమంలో తెల్లవారు జామున నిర్వహించిన అభిషేకం కార్యక్రమం వేద మంత్రోచ్ఛరణల నడుమ వైభవంగా జరిగింది. ఇందుకు సంబంధించిన చిత్రాలను ఆలయ అధికారులు ఎక్స్ లో పోస్ట్ చేశారు. మరోవైపు.. రామనవమి సందర్భంగా దేశ ప్రజలకు ప్రధాని నరేంద్ర మోదీ ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. ఐదు శతాబ్దాల నిరీక్షణ ఫలించి రామ మందిరంలో బాల రాముడిని పూజించే భాగ్యం లభించిందని ప్రధాని చెప్పారు. ఈ శుభ సందర్భంలో నా హృదయం భావోద్వేగం, కృతజ్ఞతతో నిండిపోయాయన్నారు. ఈ ఏడాది నేనూ, లక్షలాది మంది నా దేశ ప్రజలు అయోధ్యలో రామ్ మందిరాన్ని దర్శించుకున్నాం. ఈ జ్ఞాపకాలు ఇప్పటికీ నాలో శక్తిని నింపుతాయి అని ప్రధాని ట్వీట్ చేశారు.

## తొలిదశ సార్వత్రిక సమరానికి సిద్ధం

మొదటిపేజీ తరువాయి..

మొత్తం 39 స్థానాలు ఉండగా అక్కడ ఒకేరోజు పోలింగ్ జరగనుంది. రాజస్థాన్ 12, ఉత్తర్‌ప్రదేశ్ 8, మధ్యప్రదేశ్ 6, మహారాష్ట్ర, అస్సాం, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో అయిదు చొప్పున, బిహార్‌లో నాలుగు, పశ్చిమ బెంగాల్‌లో మూడు, అరుణాచల్ ప్రదేశ్, మణిపుర్, మేఘాలయాల్లో రెండు చొప్పున, ఛత్తీస్‌గఢ్, మిజోరం, నాగాలాండ్, సిక్కిం, త్రిపుర, అండమాన్ నికోబార్, జమ్మూ కశ్మీర్, లక్షద్వీప్, పుదుచ్చేరిలలో ఒక్కో లోక్‌సభ స్థానానికి ఏప్రిల్ 19న పోలింగ్ జరగనుంది. తొలిదశ పోలింగ్‌లో భాగంగా మొత్తం ఎనిమిది మంది మంత్రులు, ఇద్దరు మాజీ ముఖ్యమంత్రులు, ఓ మాజీ గవర్నర్ పోటీలో ఉన్నారు. నాగ్‌పుర్ స్థానం నుంచి బరిలో ఉన్న కేంద్ర రోడ్డు, రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీ.. హ్యాట్రిక్ కొట్టాలని చూస్తున్నారు. ఏడుసార్లు ఎంపీగా పనిచేసిన విలాస్ ముత్తెంవార్‌ను 2014 ఎన్నికల్లో ఓడించిన ఆయన.. 2019లో ప్రస్తుత మహారాష్ట్ర కాంగ్రెస్ చీఫ్ నానా పటోల్‌పై 2.16 లక్షల మెజార్టీతో గెలుపొందారు. అరుణాచల్ వెస్ట్ నుంచి కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు పోటీలో ఉన్నారు. 2004 నుంచి వరుసగా మూడుసార్లు గెలుపొందారు. ఆయన ప్రత్యర్థిగా మాజీ సీఎం, కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు నబం తుకీ బరిలో ఉన్నారు. అస్సాంలోని డిబ్రూగఢ్ స్థానం నుంచి కేంద్ర మంత్రి సర్బానంద సోనోవాల్ పోటీ చేస్తున్నారు. న్యాయశాఖ మంత్రి అర్జున్ మేఘవాల్, ఎల్.మురుగన్ వంటి ప్రముఖులు బరిలో ఉన్నారు. త్రిపురలో రెండు స్థానాలుండగా, వెస్ట్ త్రిపుర నుంచి మాజీ సీఎం బిప్లవ్ కుమార్ దేవ్ పోటీలో ఉన్నారు. తెలంగాణ మాజీ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్.. చెన్నై సౌత్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నారు.

## ఈశాన్య రాష్ట్రాలను నిర్లక్ష్యం చేసిన కాంగ్రెస్

మొదటిపేజీ తరువాయి..

తగ్గింది. ఇదే కాంగ్రెస్ ఉంటే నెలకు రూ.5వేల రూపాయల బిల్లు వచ్చేది. ఈశాన్య రాష్ట్రాలను అవినీతికి హబ్‌గా కాంగ్రెస్ మార్చింది. త్రిపుర భవిష్యత్తును కమ్యూనిస్టులు పూర్తిగా పాడు చేశారు'అని మోదీ మండిపడ్డారు. కాంగ్రెస్ అనుసరించే 'లూట్ ఈస్ట్ పాలసీ'లో లూట్.. దోపిడీ ఉందని సెటైర్లు వేశారు. తమది యాక్ట్ ఈస్ట్ పాలసీ అని, చెప్పింది చేస్తాం అని ప్రధాని మోదీ వివరించారు. గతంలో త్రిపురలో మొబైల్ టవర్స్ సరిగా పనిచేసేవి కాదని ప్రధాని మోదీ గుర్తుచేశారు. ఇప్పుడు రాష్ట్రంలో 5జీ నెట్ వర్క్ చక్కగా వస్తుందని వివరించారు. నాణ్యమైన నెట్ వర్క్ అందిస్తూ.. నెలకు మొబైల్ బిల్ అందుబాటులో అందజేస్తున్నామని తెలిపారు. ఎంత నెట్ వాడినప్పటికీ నెలకు రూ.400 నుంచి రూ.500 వరకు బిల్ వస్తుందని వివరించారు. ఇలాంటి ఉత్తమ నెట్ మీకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ.4 వేల నుంచి రూ.5 వేల వరకు ఛార్జీ చేసేదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఈశాన్య రాష్ట్రాలను అవినీతి మయం చేసిందని ప్రధాని మోదీ విరుచుకుపడ్డారు. ఈశాన్య రాష్ట్రాల ప్రయోజనాల కోసం కాంగ్రెస్ పార్టీ పాటు పడలేదని విమర్శించారు. తర్వాత కమ్యూనిస్టులు మరింత నాశనం చేశారని మండిపడ్డారు. దేశంలో 3 కోట్ల నూతన గృహాలు నిర్మించబోతున్నామని పేర్కొన్నారు. త్రిపురలో పేద ప్రజలకు అందులో భాగస్వామ్యం ఉంటుందని హామీ ఇచ్చారు.





## కమనీయం కడు రమనీయం సీతారాముల కళ్యాణం

మొదటిపేజీ తరువాయి..

భద్రాచలం వచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరుపున సీఎస్ శాంతికుమారి, ప్రిన్సిపుల్ సెక్రటరీ శైలజా రామయ్యర్లు స్వామివారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. చిన్న జీయర్ స్వామి, శృంగేరీ శారదాపీఠం, భక్తరామదాసు వారసులు, టీటీడీ తరుపున సీతారాములకు మర్యాదలు అందాయి. రెవిన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎండోమెంట్ మినిస్టర్ కొండా సురేఖలతో పాటు జస్టిస్ హరనాథ్, జస్టిస్ సుమంతి, ఐటీడీఏ పీవో ప్రతీక్జైన్ కూడా స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ముందుగా ఉదయం గర్భగుడిలో ధృవమూర్తులకు కల్యాణం జరిగింది. అనంతరం స్వామిని కోలాటాలు, రామభక్తుల రామనామస్మరణలు, వేదపండితుల మంత్రోచ్ఛరణల నడుమ మిథిలా స్టేడియానికి తీసుకొచ్చారు. ముందుగా మండపంను శుద్ధి చేశారు. తర్వాత రజిత సింహాసనంపై సీతారాములను ఉంచి కల్యాణ క్రతువును ప్రారంభించారు. రామదాసు చేయించిన ఆభరణాలను అలంకరించారు. భక్తకోటిని చూసి కల్యాణ సీతారాములు మురిసిపోయారు. అభిజిత్ లగ్నంలో జీలకర్ర బెల్లం వేడుక జరిగింది. భక్తుల జయ జయ ధ్వానాలు, రామనామ స్మరణల మధ్య తలంబ్రాల వేడుక అత్యంత వైభవంగా జరిగింది. ఈ వేడుకల అనంతరం తిరుగు ప్రయాణంలో భక్తులు బస్సుల్లో కల్యాణతలంబ్రాలు తీసుకున్నారు. దారిపొడవునా తలంబ్రాల కౌంటర్లు ఏర్పాటు చేసి భక్తులకు తలంబ్రాలను ఉచితంగా దేవస్థానం పంపిణీ చేసింది.

భక్తులకు తాగునీరు, మజ్జిగ ప్యాకెట్లతో పాటు వడదెబ్బ తగలకుండా ఓఆర్ ఎస్ ప్యాకెట్లను అందజేశారు. దేవస్థానంతో పాటు పలు స్వచ్ఛంధ సంస్థలు ఉచితంగా అన్నదానం చేసి భక్తుల మన్ననలు పొందాయి. కల్యాణాన్ని ఎండోమెంట్ కమిషనర్ హన్మంతరావు, కలెక్టర్ ప్రియాంక ఆల, ఎస్పీ రోహిత్రాజ్, పలువురు జడ్జిలు వీక్షించారు. కాగా గురువారం మిథిలాస్టేడియంలో జరిగే మహాపట్టాభిషేకం మహోత్సవంలో గవర్నర్ రాధాకృష్ణన్ స్వామికి పట్టువస్త్రాలు సమర్పించనున్నారు.



## రామాయణ గాధ కుటుంబ విలువలకి నేటి సమాజానికి స్ఫూర్తి దాయకం..

### –టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

కూకట్ పల్లి, ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి) : శ్రీరామనవమి సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం బాలాజినగర్ డివిజన్ సేవాలాల్ నగర్, కైతలపూర్ రాఘవేంద్ర నగర్ లోని శ్రీ



ప్రసన్నంజనేయ స్వామి దేవాలయాలలో, అల్లాపూర్ డివిజన్ రామారావు నగర్, న్యూ రామారావు నగర్ శ్రీ వినాయక, శివపార్వతి, ప్రసన్నంజనేయ, నవగ్రహ నాగదేవత దేవాలయాలలో, బాలానగర్ డివిజన్ ఫిరోజ్ గూడా, బాలానగర్ లోని దుర్గా దేవి ఆలయం, చెరబండరాజు కానీలలో ఆంజనేయ స్వామి దేవాలయాలలో జరిగిన శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవానికి నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, మల్కాజ్ గిరి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి, కుమార్తె మనీషా రెడ్డి లు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ సామజిక విలువను తూచా తప్పకుండ ఆచరించి, ధర్మాన్ని విలువలను కాపాడేందుకు తన జీవితాన్నే త్యాగం చేసిన మహోన్నత ప్రజా పాలకుడు సీతరామచంద్రుడు అని అన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ విలువలను ఆదర్శవంత కుటుంబ జీవనానికి రాములోరి జీవితం అద్దం పడుతుందని, హక్కుల కంటే బాధ్యత గొప్పదని రామతత్వం, కష్ట కాలంలో నడుస్తుంది సీతతత్వం, కుటుంబ బాధ్యత పంచుకుంటుంది లక్ష్మణతత్వం, ప్రతి అడుగులో మంచిని గ్రహించాలనే రామాయణ పరమార్థం అదే రామాయణం మనకు ఇచ్చే ఆదర్శ సందేశమని తెలిపారు. శ్రీరామ నవమి ప్రజలందరి జీవితాలలో ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలను నింపాలని, సకల జన లోక సంరక్షణమే శ్రీరామ నవమి పండుగ పరమార్థం అని అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళ ప్రధాన కార్యదర్శి పుష్ప రెడ్డి, బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, బాలానగర్ డివిజన్ అధ్యక్షులు మధు గౌడ్, అల్లాపూర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహ యాదవ్, బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, మహిళా అధ్యక్షురాలు భారతమ్మ, కృష్ణ వేణి, రజిత, జోజమ్మ, రేష్మ, మణి, జ్యోతి, ప్రతాప్ రెడ్డి, సతీష్ రెడ్డి, శ్రీకాంత్ పటేల్, శివకుమార్ గౌడ్, గజానంద్ శేఖర్, మధు మోహన్, మహేందర్, భరత్, గోవింద్ గౌడ్, ప్రసన్న కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రంగారావు, గిరిధర్, ఎడ్ల మోహన్ రెడ్డి, శంకర్ నాయక్ మరియు ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో మే 13న ఎన్నికలు

మొదటిపేజీ తరువాయి..

అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరిస్తారు. ఏప్రిల్ 25 వరకూ నామినేషన్లు దాఖలుకు గడువు ఇచ్చారు. ఈ 26న నామినేషన్ల పరిశీలన చేపడతారు. చివరికి ఈ నెల 29న నామినేషన్ల ఉప సంహరణతో ఈ పక్రియ పూర్తి అవుతుంది. నాలుగో దశలో ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణలలో మే 13న ఎన్నికలు జరగనున్నాయి. ఏపీలో అసెంబ్లీ ఎన్నికలతో పాటు లోక్ సభ స్థానాలకు, తెలంగాణలో లోక్‌సభ ఎన్నికలతో పాటు ఖాళీ అయిన సికింద్రాబాద్ కంటోన్మెంట్ స్థానానికి ఇదే దశలో పోలింగ్ నిర్వహించనున్నారు. జూన్ 4 న ఓట్లు లెక్కించి, విజేతల్ని ఇసి ప్రకటించనుంది. ఈ క్రమంలో గురువారం ఏపీ, తెలంగాణ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. అదేరోజు నామినేషన్ల పక్రియ ప్రారంభం కానుంది. నామినేషన్లు దాఖలుకు తుది గడువు – ఏప్రిల్ 25. ÷ామినేషన్ల పరిశీలన – ఏప్రిల్ 26, నామినేషన్ల ఉప సంహరణ – ఏప్రిల్ 29, ఏపీ, తెలంగాణలో ఎన్నికలు – మే 13న నిర్వహిస్తారు. తొలిదశలో ఏప్రిల్ 19న 21 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో ఎన్నికలు . మొత్తం 102 లోక్ సభ స్థానాలకు పోలింగ్ జరుగనుంది. 2వ దశ ఎన్నికలు– ఏప్రిల్ 26న నిర్వహించనున్నారు. అభ్యర్థుల నామినేషన్ల గడువు ఏప్రిల్ 4తో ముగిసింది. రెండవ దశలో 12 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి 89 స్థానాల్లో ఎన్నికలు జరుగుతాయి. ఫేజ్ 3 ఎన్నికలు– మే 7న పోలింగ్.. కాగా, అభ్యర్థుల నామినేషన్ల గడువు ఏప్రిల్ 19తో ముగియనుంది. మూడో దశలో భాగంగా 12 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి 94 లోక్ సభ స్థానాలకు పోలింగ్ జరుగనుంది. 4వ దశ ఎన్నికలు– మే 13న ఓటింగ్ జరగనుండగా.. అభ్యర్థుల నామినేషన్ల తుది గడువు ఏప్రిల్ 25తో ముగియనుంది. నాల్గవ దశలో 10 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో 96 లోక్ సభ స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి. 5వ దశ ఎన్నికలు– మే 20న పోలింగ్ నిర్వహించనుంది. మే 3 వరకు అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరిస్తారు. ఐదవ దశలో 8 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి 49 లోక్‌సభ స్థానాలకు పోలింగ్6వ దశ ఎన్నికలు– మే 25న ఎన్నికలు ఉండగా.. మే 6తో అభ్యర్థుల నామినేషన్ల గడువు ముగియనుంది.

ఆరవ దశలో 7 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి 57 లోక్ సభ స్థానాలకు ఎన్నికలు ఉంటాయి. 7వ దశ ఎన్నికలు– జూన్ 1న పోలింగ్ జరగాల్సి ఉండగా.. అభ్యర్థుల నామినేషన్ల గడువు మే 14తో ముగియనుంది. ఏడవ దశలో 8 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి 57 లోక్ సభ స్థానాలకు పోలింగ్ జరుగుతుంది. జూన్ నాలుగున కౌటింగ్ చేపట్టి ఫలితాలు ప్రకటిస్తారు.

## దుబాయ్‌ని కుదిపిన భారీ వర్షం

మూసి ఉన్నాయి. అలాగే పాఠశాలలన్నీ శుక్రవారం వరకు ఆన్‌లైన్ విధానంలో పని చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. శేఖ్ జాయద్ రోడ్డుతో సహా అనేక ట్యూనళ్ళ నుంచి నీళ్ళను యుద్ధ ప్రతిపాదికన తొలగించడంతో స్తంభించిన రోడ్డు రవాణా వ్యవస్థను తిరిగి పునరుద్ధరించారు. అనేక భవనాల్లోని సెల్లార్లు నీటితో నిండిపోవడంతో కార్లను బయటకు తీయలేని పరిస్థితి ఉందని కర్నూలు నగరానికి చెందిన సామాజిక కార్యకర్త శేఖ్ అబ్దుల్లా తెలిపారు. సోనాపూర్, జబల్ అలీ, అల్ ఖోజ్ ప్రాంతాలోని లేబర్ క్యాంపుల్లోకి వచ్చిన వరద నీటిను తోడేసినా దుర్గంధం పోవడానికి మరికొన్ని రోజులు పడుతుందని, అప్పటి వరకు ఇబ్బందులు తప్పవని అబ్దుల్లా చెప్పారు. కార్లు చెడిపోవడంతో తెలుగు ప్రవాసీయులకు పెద్ద నష్టం జరిగిందని మరో సామాజిక కార్యకర్త ప్రసన్న సోమిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. దుబాయ్ నుండి హైదరాబాద్ సహా ప్రపంచవ్యాప్తంగా వెళ్లాల్సిన అనేక విమానాలను బుధవారం కూడా వాయిదా వేశారు. ఈ మేరకు ఎమిరేట్స్ ఎయిర్‌లైన్స్ ప్రకటన విడుదల చేసింది. ÷÷–ల దుబాయ్, ఎయిర్ అరేబియా విమానాల రాకపోకలకు కూడా అంతరాయం కలిగింది. షార్జా, రాస్ అల్ ఖైమా ఎమిరేట్స్‌తో పాటూ పొరుగున ఉన్న ఒమాన్‌లో కూడా వర్షాల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.



## మల్కాజ్ గిరి పార్లమెంటు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు నల్లేరు పై నడకే పార్లమెంటు ఎన్నికల వార్ రూమ్ ప్రారంభోత్సవంలో మల్కాజ్గిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి

కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 17(ప్రజా జ్యోతి) త్వరలో జరగనున్న పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం, ఎన్నికల ప్రణాళిక, కార్యకర్తలను, నాయకులను సమన్వయం చేస్తూ పార్టీని గెలుపు పథంలో నడిపేందుకు వార్ రూమ్ ను మల్కాజ్ గిరి నియోజకవర్గం లోని పార్లమెంటు నియోజకవర్గ ఇంఛార్జ్ మైనంపల్లి హన్మంత రావు క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ప్రారంభోత్సవానికి లిజిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి పార్లమెంటు అభ్యర్థి శ్రీమతి పట్నం సునీత మహేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్,మేడ్చల్, కుత్బుల్లాపూర్, కూకట్ పల్లి, ఉప్పల్ నియోజకవర్గాల ఇంఛార్జ్ లు



తోటకూర వజ్రేష్ యాదవ్, కొలన్ హన్మంత రెడ్డి, బండి రమేష్,మందుమల పరమేశ్వర్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి, సమన్వయకర్త బంద్రు శోభారాణి,టిపిసిసి జనరల్ సెక్రటరీలు నర్సారెడ్డి భూపతిరెడ్డి, కందాడి జ్యోత్స్న శివారెడ్డి కలిసి పాల్గొని కార్యాలయాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో హారి వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికలలో మల్కాజ్ గిరి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ గెలుపు నల్లేరు పై నడకేనని, మోసపూరిత బి ఆర్ ఎస్,మతతత్వ బిజెపి పార్టీలకు రాష్ట్రంలో స్థానం లేదని, అన్ని వర్గాలకు సమన్యాయం చేసే కాంగ్రెస్ పార్టీకే ప్రజలు పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారని, పట్నం సునీతమ్మను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలు నిర్ణయించుకున్నారని, పార్లమెంటు పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు 24 గంటలూ పనిచేసే ఈ వార్ రూమ్ ను ఉపయోగించుకుని ఏ సమస్యలున్నా ఈ వార్ రూమ్ కు సమాచారం ఇచ్చి సమన్వయంతో పని చేసి గెలుపు సాధించాలని సూచించారు.

## వారంలో రెండు రోజులు శ్రమదానం చేద్దాం

### గాంధీ సంస్థల చైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి) : శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా ఉదయం 5:30 నుండి 7:30 వరకు రెండు గంటల పాటు గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ సంస్థల చైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి మార్నింగ్ వాక్ నిర్వహిస్తూ ఇంగుడు గుంత పునర్నిర్మాణం కోసం ఆయన శ్రమదానం చేసారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ దాదాపు రెండు గంటల పాటు ప్రతిరోజు మనం చేసే మార్నింగ్ వాక్ లో కనీసం వారంలో ఒక రెండు రోజులు వివిధ అంశాలపై వాక్ నిర్వహించినట్లయితే సమాజానికి ఎంతో మేలు జరుగుతుంది



అన్నారు. అందులో భాగంగా ఆయన కుంట్లూరులోని నారాయణ జూనియర్ రెసిడెన్షియల్ కళాశాల ఆవరణలో నిరుపయోగంగా ఉన్న ఇంకుడు గుంతను శ్రమదానం ద్వారా ఉపయోగంలోకి తెచ్చేందుకు వారి ప్రతినిధులతో కలిసి శ్రమదానం నిర్వహించారు. రెండు రోజుల్లో దానిని పూర్తిగా మనుగడలోకి తీసుకొస్తామని తెలిపారు. అదేవిధంగా వారంలో రెండు రోజులు జల సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ, తదితర అంశాలపై తమ యొక్క వాక్ ఉంటుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు విశ్రాంత ప్రధానోపాధ్యాయులు గోపాల్ రెడ్డి, గాంధీ సంస్థల వైస్ చైర్మన్ డాక్టర్ యానాల ప్రభాకర్ రెడ్డి, గాంధీ సంస్థల రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ టి.సురేందర్, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ సీఈఓ వై.చైతన్య రెడ్డి, పొన్నం సాయి నీరజ్, కే.సురేష్, శివారెడ్డి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## యూపిలో బిజెపి తుడిచిపెట్టుకుపోతుంది

లక్నో,ఏప్రిల్17: వచ్చే ఎన్నికల్లో ఘజియాబాద్ నుంచి ఘాజీపూర్ వరకు భాజపా తుడిచిపెట్టుకుపోతుందని సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ బుధవారం పేర్కొన్నారు. అఖిలేష్ తన ప్రచారంలో ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ... ఈ ఎన్నికల్లో ఇండియా కూటమి భాజపాను ఘజియాబాద్ నుంచి ఘాజీపూర్ వరకు తుడిచిపెడుతుంది. రైతులు భాజపా తీరుతో విసిగిపోయి ఉన్నారు. ఎన్నికల్లో ఇండియా కూటమి ప్రజలకు కొత్త ఆశను కలిగిస్తోంది. తమ మేనిఫెస్టోలో పేదరిక నిర్మూలనకు సంబంధించిన ఎన్నో అంశాలు ఉన్నాయని రాహుల్‌గాంధీ చెప్పినట్లుగా భారత కూటమిలోని భాగస్వామ్య పార్టీలు రైతులకు కనీస మద్దతు ధరలను ఇస్తామని హామీ ఇస్తున్నాయి. భారత ప్రభుత్వం రైతుల ఆదాయాన్ని పెంచిన రోజే దేశంలో పేదరికం అంతమవుతుందని అన్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967